ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్



# యుగశక్తి  గాయత్రి



ఓం వందే భగవతీం దేవీం శ్రీరామంచ జగద్గురుం
పాదపద్మే తయోః శ్రిత్వా ప్రణమామి ముహుర్ముహుః

ప్రఖర ప్రజ్ఞ మాతృ దేవోభవ ! పితృ దేవోభవ ! ఆచార్య దేవోభవ ! అతిథి దేవోభవ ! సజల శ్రద్ధ


సంకల్పం - సంరక్షణ
వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత
**శ్రీరామ శర్మ ఆచార్య**
శక్తి స్వరూపిణి
**మాతా భగవతీ దేవి శర్మ**

ప్రధాన సంపాదకులు
డా॥ ప్రణవ్‌పండ్యా
సంపాదకులు
బి.సి.హెచ్.వి. సుబ్బారావు
(అశ్విని)
ఉప సంపాదకులు
ముక్కామల రత్నాకర్
సంపాదక మండలి
సాధన నరసింహాచార్య
శ్రీమతి లక్ష్మీరాజగోపాల్
డి.వి.ఆర్. మూర్తి

సంపుటి 20 - సంచిక 10
మార్చి 2016



పత్రిక అందనివారు మరియు
పత్రికకు సూచనలు, సలహాలు
ఇవ్వదలచినవారు ఈ క్రింది
ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు
**040-23700722**
**99491 11175**
**94407 69798**


## ఇప్పుడు

వర్తమానమును స్వీకరించుట చేత 'ఇప్పుడు' అనేది గుర్తించబడుతుంది. ఆ వర్తమానపు క్షణము 'ఇప్పుడు'ను నిర్వచిస్తుంది. ఆ క్షణమాత్రపు కాలములోనే అద్భుత అవకాశములు ఒదిగివుంటాయి. అనంతానంత ఉపలబ్ధుల ఖజానా ఇందులోనే దాగివుంటుంది. ఐనాకూడా మనం ఈ అపూర్వక్షణమును ఎందుకు విస్మరిస్తామో తెలియదు. బంగారం వంటి ఇప్పుడు అనే యథార్థతను విడచిపెట్టి ఎన్నెన్నో భ్రాంతులలో జీవించటానికి వాటిలో లోతుగా కూరుకుపోతాము. గతకాలపు స్మృతుల భ్రాంతి, జరిగిపోయిన విషయముల భ్రాంతి మరియు రాబోయే రోజులను గురించిన ఆశలకు చెందిన భ్రాంతి, భావికాలపు భ్రాంతులలో విహరిస్తూంటాము. ఈ భ్రాంతులన్నీ మనలను చాలా పనులు చేయకుండా విముఖులను గావిస్తాయి. పురుషార్థము నుండి మనలను దూరం చేస్తాయి.

కర్మ చేయుట కొరకు, పురుషార్థ ఫలితమును అందుకోవటానికి-వర్తమానపు క్షణములో అనగా 'ఇప్పుడు'లో జీవించాలి. జీవితము ఎలా ఉన్నా దానిలోనే జీవిస్తూ-జీవనపోరాటం చెయ్యాలి. ఆ జీవితములో ఎదురయ్యే క్లిష్టపరిస్థితులను మరియు వాస్తవాలను స్వీకరించాలి. ఈ అద్భుతమైన జీవితము నుండి మనం పలాయనం చిత్తగిస్తే జీవితము అందించే ఉపలబ్ధులను నుండి మనంతట మనమే చేజార్చుకున్నవారమవుతాం. ఐతే మన మనస్సు ఈ సత్యమును అర్థం చేసుకోలేకపోవటమే కాదు; దానికి అంగీకరించదు కూడా! మనస్సు కేవలం ఆత్మవంచన అనే సుడిగాలిలో చిక్కుకుని; దానిలోనే మునుగుతూ-తేలుతూ ఉంటుంది. అంతే! గతకాలపు స్మృతులు మరియు భవిష్యత్తును గురించిన కల్పనలనే ఊయలలో ఊగుతూ ఉంటుంది.

అక్కడ దానికి కలల రాత్రి యైతే దక్కుతుంది కానీ మేలుకొలిపే సూర్యోదయం మాత్రం లభించదు. నిద్రిస్తున్నప్పుడే కలలు వస్తాయి అనేం లేదు. మెలకువగా ఉన్నప్పుడు కూడా మన మనస్సు ఈ కలల్లోనే తేలియాడుతూంటుంది. జరిగిపోయిన-జరుగబోయే (గతము-భవిష్యత్తు) అనే ఉయ్యాలలో ఉయ్యాల లూగుతూ ఉంటుంది. నిజానికి గతం-భవిష్యత్తు అనేవి మనస్సుకు మత్తు వంటివి. ఆ మత్తు జీవితం యొక్క యథార్థత నుండి-సార్థక్యం నుండి వెన్నుచూపే ప్రక్రియకు దోహదం చేస్తుంది. 'ఇప్పుడు' అనే సూర్యోదయములో కనులు విచ్చుకున్నప్పుడే మెలకువ వస్తుంది. వర్తమానక్షణములో జాగృతి చెందినప్పుడే మనస్సుకు పట్టిన మత్తు విడిపోతుంది. అప్పుడలా ఉంది......... ఇప్పుడు అది ఏ సమయములో జరుగుతుంది? ఇటువంటి భ్రాంతుల నుండి తమకు తాము స్వేచ్ఛను పొందినవారు మాత్రమే 'ఇప్పుడు' అనేదాని మహత్తును, మహిమను గుర్తించగలరు. 'ఇప్పుడు' అనే క్షణం కర్మ చేయుట కొరకు; నవజాగరణ కొరకు; భ్రాంతుల నుండి ముక్తి పొందుటకు; వ్యర్థమైన వాటన్నింటినీ విడిచిపెట్టటానికి ఉన్నది. 'ఇప్పుడు' అనేదానికొరకు ఎవరు తమను తాము సన్నద్ధం చేసుకుంటారో వారే జీవితమును అర్థం చేసుకోగలరు, సఫలతను పొందగలరు అని తెలుసుకో!!

*- అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*

**దేవతలు భావనలను ఇష్టపడతారు. చెడును వదలివెయ్యటాన్ని ఇష్టపడతారు**

# విషయసూచిక


1. **సంపాదకీయం:** ఇప్పుడు 3
2. **విషయసూచిక-సద్గురువాణి:** అభ్యాసంతో ఉన్నతి 4
3. **యుగనిర్మాణ చిత్రావళి-11:** లోభియైన తండ్రిని బహిష్కరించిన ప్రహ్లాద తనయుడు 5
4. **గాయత్రీ విద్య-57:** ఋతుంభరా ప్రజ్ఞ 7
5. **అశ్వమేధం-13:** అశ్వమేధ యజ్ఞము - సౌరశక్తి సందోహన ప్రక్రియ 10
6. **పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర - 45:** మహర్షి రమణుల వారి ఆశ్రమము-3 12
7. **సూక్ష్మీకరణ సాధన-4:** దేశపటములో ఊహించని మార్పులు 14
8. **కర్మకాండ ఎందుకు ఎలా?-10:** గాయత్రీ సాధనా విధానము-4 17
9. **పరమపూజ్య గురుదేవుల అమృత వచనాలు - 7:** హంసలా తయారుకండి 19
10. **వైజ్ఞానిక ఆధ్యాత్మికత-1:** కనిపించేదంతా సత్యమేనా? 21
11. **హోలి పండుగ ప్రత్యేకం:** హోలి పండుగను సందడిగా చేసుకోండి 23
12. **అతీంద్రియ విజ్ఞానం-9:** భవిష్యదర్శనమూ - స్వప్నములూ 25
13. **మహాశివరాత్రి పర్వదిన ప్రత్యేకం:** అఘోర (శాంత)రూప శివసాధన 30
14. **పూజ్య గురుదేవుల అమృతవాణి:** సృజన సైనికులకు దిశానిర్దేశము-2 38
15. **నా వారితో నా మాట:** యుగావతారుని లీలా సహచరులు-సాధువులు, సంస్కర్తలు, అమరులు 34
16. **ఆయుర్వేదవైద్యం-11 :** ఆయుర్వేదగుణ పత్రాలు-5 46
17. **స్ఫూర్తిదాయక గాయత్రీపరివార్ సభ్యులు-22** 39
18. **అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞముపై ఒక నివేదిక** 41
19. **అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞము-2018** 47
20. **వార్తలు :** రాష్ట్రంలో జరిగిన వివిధ కార్యక్రమాలు 50




## సద్గురు వాణి

### అభ్యాసంతో ఉన్నతి

అభ్యాసం ఉన్నతమైన జీవనం కొరకు పాటించవలసిన నియమము. ఎందుకంటే ఆత్మయొక్క ప్రాణశక్తి అధికంగా పని చేయవలసి వస్తుంది. నిత్యజీవితంలో ఉపయోగించే కత్తి తుప్పు పట్టకుండా ఎలా పదునుగా ఉంటుందో అదేవిధంగా అభ్యాసంతో చేసే ప్రతి పని పదునుగా ఉంటుంది. శారీరిక, మానసిక వికాసం గురించిన శాస్త్రీయ సిద్ధాంతములపరంగా ఆలోచిస్తే మానసిక వికాసం కొరకు, బుద్ధిని పెంపొందించుకోవడం మనిషి చేతులలోనే ఉన్నది, కావలసినదల్లా నిరంతర ప్రయత్నం.

*- అనువాదం: ముక్కామల రత్నాకర్*

---

## యుగశక్తి గాయత్రి

**విడి ప్రతి రూ॥ 15/-** **సం॥ చందా రూ॥ 150/-**
**3 సం॥ చందా రూ॥ 420/-** **10 సం॥ చందా రూ॥ 1300/-**

చందా రుసుమును ఎట్ పార్ చెక్ ద్వారా (at par cheque) లేక డి.డి.ద్వారా కాని పంపగలరు. యం.ఒ. ద్వారా కూడా పైకం పంపించవచ్చు. కానీ యం.ఒ. ద్వారా వచ్చినప్పుడు పూర్తి అడ్రస్సు ఉండుట లేదు. అందువలన యం.ఒ. ద్వారా పైకం పంపినప్పుడు క్రింద ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించి మీ వివరాలు అన్నీ ఇవ్వ ప్రార్థన. రూ.5,000 లేక అంతకన్నా ఎక్కువ పంపదలచుకున్నప్పుడు ఆన్‌లైన్ ద్వారా పంపవచ్చును. దీనికన్నా తక్కువ పంపే వారు, రూ. 50/- అదనంగా చేర్చి పంపాలి.

ఖాతాపేరు: **శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు**
బ్యాంకు పేరు: **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ఎర్రగడ్డ శాఖ, హైదరాబాద్**
ఖాతా నెం.: **32506416087**
IFSC Code: **SBIN-0013272**

ఆన్‌లైన్‌లో పంపినప్పుడు బ్యాంక్ చలానా జిరాక్సు కాపీని మీ చిరునామా తెలుపుతూ తప్పక మాకు పంపించాలి.

**"శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు"**
**గాయత్రీ చేతనా కేంద్రము,** హెచ్.పి. రోడ్, మూసాపేట
అశ్విని హౌస్ దగ్గర, హైదరాబాదు - 500 018.
ఫోన్: 040-23700722, సెల్: 9949111175

**యుగశక్తి గాయత్రి మాసపత్రిక 'e' పుస్తకం వార్షిక చందా రూ.100/- NEFT ద్వారా మా బ్యాంక్ ఖాతాలో జమచేసినచో మీకు 'e' పుస్తకాన్ని మీ E-mail ఐ.డి.కి. పంపించెదము.**

---

**పేదరికం, అవిద్య తోబుట్టువులు**

యుగనిర్మాణ చిత్రావళి-11

# లోభియైన తండ్రిని బహిష్కరించిన ప్రహ్లాద తనయుడు



లోభము మరియు పేరాశ, తృష్ణ మరియు సంపత్తులతో కూడిన గుణములకు హిరణ్యకశ్యపుడు బందీయై ఉన్నాడు. అతడు అన్ని దిక్కుల నుండి అన్నింటిలో బంగారాన్ని సంపత్తులను చూస్తున్నాడు న్యాయాన్యాయ విచక్షణను వీడి ధనాన్ని సాధ్యమైనంత మేర ప్రోది చేయుటయే అతని ప్రవృత్తి. అందువలన అతనికి హిరణ్య కశ్యపుడనెడి నామం సార్థకమైంది.

హిరణ్యకశ్యపుని అనీతి చర్యలను భరింపజాలక ప్రజలు రక్షించండి! రక్షించండి! అంటూ ఆర్తనాదాలు చేయసాగారు. హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదునికి తన సిద్ధాంతాన్ని బోధిస్తూ "కుమారా! నీతి-అవినీతి అనెడి వానిని విడచిపుచ్చి ధన సంపదల ప్రోది చేయాలి. తదుపరి ప్రపంచంలో అనుభవించగల్గెడి సుఖాలనన్నింటిని అనుభవించు" అన్నాడు. దీనిని విన్న ప్రహ్లాదుడు బురదలో నుండి పుట్టి బురద అంటని కమలంలా, బుద్ధి అనిశ్చితస్థితిలోనున్న, వివేకవంతునిలా ప్రకాశిస్తూ తండ్రితో ఇలా అన్నాడు. "తండ్రీ! జీవనలక్ష్యం ధనాన్ని సంపాదించుట కాదు! ఈశ్వరప్రాప్తి దీనిలక్ష్యం! లోకకళ్యాణం కొరకై ఈశ్వరుడు అందించిన వరదానాలను ఉపయోగింప చేసికోవాలి! నేను మాత్రం సత్కర్మలనాచరిస్తూ లోకకళ్యాణం కొరకు పాటుపడుతూ జీవిస్తాను. గౌరవప్రదంగా జీవించుటకు తగినంత ధనం లేనిచో, గౌరవప్రదంగా నిర్ధనుని జీవనం "గడుపుతాను"

తండ్రీతనయులిరువురిలో పంతం పెరిగింది. ఒక్కరు కూడా వారి ఆలోచనలను వారి నమ్మకాలను సడలించుకొన కున్నారు. మొదట, హిరణ్యకశ్యపుడు తన కుమారుడు అంధవిశ్వాసంలో కూరుకుపోయాడంటూ ఇలా అన్నాడు – "తండ్రి, దేవునితో సమానం. తండ్రి ఆజ్ఞలలో తప్పొప్పుల నెంచక పాలించుట తనయుని కర్తవ్యం." దీనికి సమాధానం చెప్పుతూ ప్రహ్లాదుడిట్లు పలికాడు. "తండ్రీ! పరమాత్ముడిచ్చిన బుద్ధితో ప్రతివాడు న్యాయోచితంగా, వివేకంగా ఆలోచించి, అనీతి చర్యలకు దూరంగా ఉండి దుష్పరిణామాల నుండి తమను తాము రక్షించుకోవాలి. నేను మీకు శారీరక సుఖాల్ని, సేవ మరియు గౌరవాన్ని ఇస్తాను. దీనిపై ప్రతి తండ్రికి తన కుమారునిపై అధికారమున్నది. కాని ఆత్మ మరియు ఈశ్వరుని ఆజ్ఞలను పాలించుట దీనికి మించిన గొప్ప ధర్మము. దీనిని మనము మరువరాదు. మీరు ఏమైనా చెప్పండి. అనీతి కర్మలనా చరించుట నావల్ల కాని పని".

ప్రహ్లాదుని జవాబు విన్న హిరణ్యకశ్యపుడు మండిపడ్డాడు. ప్రహ్లాదునికి తాను విధించబోయే శిక్షను చూపించి భయపెట్టాలని చూచాడు. కుమారుని, తన దారిలోనికి తెచ్చుకొనుటకై మాటిమాటికి నిందించుట, కొట్టుట, కాళ్ళు చేతులు బంధించి కట్టివేయుట మున్నగు భయానక శిక్షలు విధించాడు. అయినా ప్రహ్లాదుడు తన రుజుమార్గాన్ని ఇసుమంతైనా వీడుటకు సంసిద్ధుడు కాలేదు. పైపెచ్చు అవినీతి ముందు తన శిరస్సును వంచలేదు.

ప్రహ్లాదుని తల్లి, బంధువులు, మిత్రులు ఎందరో ప్రహ్లాదునికి నచ్చచెప్పి మార్చుటకు ప్రయత్నించారు. "నీవు ఒంటరిగా నీ తండ్రిని ఎదిరించి ఏమి సాధించగలవు? లాభమేమి? నీవు

**ఔన్నత్యం సాధించాలంటే ఖచ్చితంగా ఆకర్షణలను నియంత్రించుకోవాలి**

అనవసరంగా నీ శరీరానికి ఎందుకు కష్టాలు కల్గించుచున్నావు. తండ్రిగారి మాటను ఎందుకు శిరస్సున దాల్చుకున్నావు? మేమంతా నీలాగే ఈ కుటుంబంలోని సభ్యులమే! తండ్రిగారి కోర్కెతో మా కోర్కెల జోడించి నడచుకొనుచున్నాం! నీవు మాలా ఎందుకు చేయజాలకున్నావు?"

వీరందరికీ జవాబిస్తూ ప్రహ్లాదుడు ఇలా అన్నాడు. అన్యాయానికి మరియు అవినీతికి తలవొగ్గిన వాని ఆత్మ చనిపోయిన దానితో సమానం. అతడు జీవశ్చవంతో సమానం నాకు నా శరీరంపై అపేక్ష లేదు. నీతినిజాయితీలను, లోక కళ్యాణకార్యాలను ప్రేమిస్తాను!

నా చిట్ట చివరి శ్వాసవరకు భగవంతుని విశ్వసిస్తాను. ఆయన సహాయం లభించకున్నా నేను అనీతి పనులకు పాల్పడను, నా తలను అన్యాయం ముందు వంచుటకు సంసిద్ధంగా లేను"

చిత్రంలో తండ్రి ఆజ్ఞలను ప్రహ్లాదుడు తిరస్కరిస్తున్నట్లుగా చిత్రింపబడింది. కఠినాతికఠినమైన యాతనలకు గురిచేసినప్పటికి తన ఆదర్శాల నుండి తప్పుకొనలేదు. తత్ఫలితంగా ప్రహ్లాదుని గురించి మేము చెప్పేదేమనగా, అవినీతి మరియు అధర్మాలకు విరుద్ధంగా పోరాటం సలిపేవారి రక్షణకై భగవంతుడు తప్పక తరలివస్తాడు. మరియు అట్టివారు స్వయంగా నిష్ఠా పూర్వకంగా అన్యాయాలపై పోరాటం సల్పుచున్నచో వారికి తగిన తోడ్పాటును అందించుట తథ్యం.

*– హిందీమూలం: యుగనిర్మాణ చిత్రావళి*

*– అనువాదం: పార్థసారథి*

## మంచి మనస్సు నిష్కపట హృదయం - భగవంతుని నిలయం

*ఒక గ్రామం వెలుపల ఒక బాబాజీ కుటీరమున్నది – బాబాజీ తన పెద్దమనిషితనంతో, మరియు కలుపుగోలుతనం ద్వారా గ్రామంలోని ప్రజలకు అత్యంత ప్రేమపాత్రుడయ్యాడు. పొరుగు ఊరునుండి రోజూ ఒక భిల్లుజాతి స్త్రీ పాలు అమ్ముటకై బాబాజీ గ్రామానికి వస్తూ ఉండేది! ఆ స్త్రీ అందరికన్నా ముందుగా బాబాజికి పాలుపోసి అటుపిమ్మట మాత్రమే గ్రామంలో ఇతరులకు పోసేది! ఒకరోజు ఆమె ఆలస్యంగా రాగా బాబాజీ అలస్యానికి కారణమడిగాడు! దీనికి సమాధానమిస్తూ "ఈరోజు నదిని దాటుటకు పడవ ఆలస్యంగా దొరికింది" అంది. "కుమారీ! జనులు భగవన్నామంతో భావసాగరాన్ని దాటుతున్నారు, కాని నీవు ఒక చిన్ననదిని దాటలేకపోతున్నావు?" అన్నాడు బాబాజీ! భిల్లుజాతి స్త్రీపై బాబాజీ మాటల ప్రభావం తీవ్రంగా పడింది! దీనితో ఆమె మరునాడు ఉదయానే బాబాజీ కుటీర ద్వారంవద్ద నిలిచింది! ఆమెను చూచిన బాబాజీ "నేడు ఇంతత్వరగా ఎలారగలిగావు?" అని ప్రశ్నించాగా, జవాబిస్తూ ఆమె "మీరు భగవన్నామాన్ని ఆశ్రయించెడి సలహా ఇచ్చారు! నేడు ఆయన నామాన్ని తీసికొని నీటిపై నడుచుకుంటూ ఇచ్చటికి వచ్చాను! నేటినుండి ఇక జీవితాంతము నాకు నావతో అవసరము లేదు!" అంది.*

*ఒకరోజు బుద్ధ భగవానుని దర్శించుకొని మంత్రదీక్షనిమ్మని ఒక ధనికుడు కోరాడు! బుద్ధుడు జవాబిస్తూ "నేను వచ్చే పౌర్ణమి రోజున మీ నుండి భిక్షను స్వీకరిస్తాను మరియు ఉచితమైనచో ఆరోజు దీక్షను కూడా ఇస్తాను" అన్నారు. ధనికుడు ఆనందంలో మునిగిపోయి పౌర్ణమి రోజు కొరకై ఎదురు చూడసాగాడు. పూర్ణిమనాటికి అతడు అనేకమైనవానిని సిద్ధము చేసి ఉంచాడు! మాట ఇచ్చిన ప్రకారము బుద్ధుడు రాగానే ఆయనకు బంగారం మరియు వెండి తయారుచేసిన పళ్ళెరములలో బుద్ధునికి భిక్ష ఇచ్చుటకై తగిన ఏర్పాట్లు చేశాడు. కాని బుద్ధుడు చక్కని మట్టిపాత్రలో భిక్షను ఇవ్వాలని చెప్పాడు! ఇది విన్న ధనికునికి తన అభిమానము అడ్డురాగా, తనస్థాయికి తగినదిగా లేదని భావించి, మలినంగా ఉన్న మట్టి పాత్రను కడిగి దానిలో భిక్ష ఇచ్చుటకై సిద్ధం చేసిన పదార్థాలను ఉంచాడు. బుద్ధుడు భిక్షను తీసికొని వెళ్ళుచుండగా, దీక్షను ఇమ్మని ధనికుడు, బుద్ధుని ప్రార్థించాడు! దీనికి జవాబు చెప్తూ మలిన మట్టిపాత్రలో భోజనం పెట్టిన, ఏ రీతిగా చెడిపోతుందో అదే విధంగా అపవిత్రమైన మనస్సుగలవాడు మంత్రదీక్షను పొందుటకు అనర్హుడు, కావున తొలుత తనలోనున్న అహంకారాన్ని తొలగించుకొన్నచో తగిన పాత్రత దానంతటదే లభిస్తుంది.*

*– హిందీమూలం: అఖండజ్యోతి, అక్టోబరు 2015*

*తెనుగుసేత: ఎ. శారద*

**నిజానికి తెలివితేటలు సమాజానికి లాభానికన్నా నష్టమే తెచ్చిపెట్టాయి**



## గాయత్రీ విద్య-57

# ఋతుంభరా ప్రజ్ఞ

గాయత్రీని ఋతుంభరా ప్రజ్ఞ అని కూడా అంటారు. గాయత్రీ సాధన ద్వారా ఋతుంభరా ప్రజ్ఞ ప్రాప్తిస్తుంది. ఋతు (సత్వ) తత్వమును సాధకుని ప్రజ్ఞ (బుద్ధి)ని కలిపేటువంటి శక్తిని ఋతుంభరా ప్రజ్ఞ అని చెప్పబడింది. సామాన్యబుద్ధిని ఋతుతత్వముతో కలిపినప్పుడు అది మేధాబుద్ధిగా మారుతుంది. సద్బుద్ధి-సద్వివేకము దీని పర్యాయపదములే. బుద్ధిలో సంకల్ప వికల్పములు ఉంటాయి, ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చే సామర్థ్యం ఉంటుంది. కానీ మేధాబుద్ధిలో ఉచితానుచితములు నిర్ధారణ అయిన తరువాత ఉచితమును స్వీకరించి, అనుచితమును వదలి వేసే సామర్థ్యం ఉంటుంది.

ఈ వివేకాన్ని ప్రాప్తించుకునేందుకే సాధకునికి గాయత్రీ సాధనలో ప్రవృత్తి కలుగుతుంది. గాయత్రీ మంత్రం గొప్ప సారగర్భిత శబ్దముల కూర్పు. అనగా దీనిలోని ఒక్కొక్క శబ్దము అనేక శిక్షణలు, ప్రేరణలు ఇవ్వగలదు. గాయత్రీమంత్ర సాధనలో సాధకుడు  కేవలం శబ్దోచ్ఛారణతో కలిగే స్థూల లాభములతోపాటు శబ్దములతో, సన్నిహితముగా ఉన్న సూక్ష్మ ప్రేరణల లాభం కూడా పొందుతాడు.

గాయత్రీ మంత్రంలోని 'ధియః" శబ్దం సద్బుద్ధి బోధకము. ఈ మంత్రం ద్వారా పరమాత్మ నుండి కేవలం సద్బుద్ధి, సద్వివేకం యాచన చేస్తాము. గాయత్రీ మంత్ర సారాంశము – హే! పరమాత్మ మాకు సద్బుద్ధి ప్రదానం చేయండి, సన్మార్గంపై నడిపించండి. సద్బుద్ధి, సద్వివేకం ద్వారానే సన్మార్గంపై వెళ్ళగలుగుతారు. శ్రేష్ఠత్వాన్ని ప్రాప్తించుకుంటాడు. గాయత్రీ సాధకుడు ఈ సద్వివేక మేధాశక్తిని పొందాలని కోరుకోవాలి.

మేధా బుద్ధియే ప్రతి విషయమును లోతుగా ఆలోచించ గలుగుతుంది. తదనుసారం క్రియాకలాపాలను నిర్ధారించు కుంటుంది. పరమాత్మను అడగవలసినది ఏమైన ఉంటే అది సద్బుద్ధియే. ఎందువలన అంటే సమస్త భౌతిక ఆధ్యాత్మిక లాభముల మూలంలో ఇదే పనిచేస్తుంది. భౌతిక సమృద్ధి, ఆధ్యాత్మిక విభూతులు వివేకంతో కూడిన పనుల ద్వారానే పొందగలుగుతాము.

ఆత్మజ్ఞానులైన లోకసేవకులు ఈ మేధా బుద్ధిని ఉపాసన చేస్తారు. ఈ మేధాబుద్ధి, సద్బుద్ధి గాయత్రీ సాధన ద్వారా సహజంగా లభిస్తుంది. గాయత్రీ యొక్క అనుగ్రహము సాధకునికి ఋతుంభరా ప్రజ్ఞరూపంలో లభిస్తుంది.

ప్రజ్ఞాశక్తి ప్రభావంతో సాధకుని అంతఃకరణలో ఉచ్చస్తరీయ విశ్వాసం ఉప్పొంగుతుంది. దీనితో జీవునికి బ్రహ్మకు మధ్య ఇచ్చిపుచ్చుకోవడాలు మొదలవుతాయి. గాయత్రిని బ్రహ్మశక్తిగా చెప్పబడింది. ఇది బ్రహ్మండీయ చేతనత్వంలో ఒక భాగము దీనితో సాధకుని సామర్థ్యం బాగా పెరుగుతుంది. గాయత్రీ విద్య యొక్క లక్ష్యం ఆత్మపరమాత్మల మధ్య ఇచ్చిపుచ్చు కోవడానికి కావలసిన జ్ఞానాన్ని పొందడం, ఈ జ్ఞానాన్ని పొంది నప్పుడు గుణకర్మ స్వభావాలలో మార్పు వచ్చి ఋతుంభరా ప్రజ్ఞగా మారుతుంది.

పౌరాణిక కథలలో గాయత్రీ యొక్క వ్యాఖ్యను బ్రహ్మ నాలుగు ముఖములతో, నాలుగు వేదముల రూపములలో చెప్పబడిందని ఉన్నది. ఆకాశవాణి ద్వారా గాయత్రీ యొక్క ప్రాకట్యం బ్రహ్మదేవుని అంతఃకరణలో జరిగిందని భావిస్తారు. జీవితం యొక్క ప్రతి సమస్య యొక్క పరిష్కారం, ప్రగతి యొక్క అన్ని క్షేత్రములలో మార్గదర్శనము ఈ మహామంత్రంలో ఉన్నటువంటి సంకేతముల ఆధారముగా ప్రాప్తించుకోవచ్చు. ఇంతేగాక గాయత్రీ ఉపాసన సాధకుని అంతఃకరణలో అధికాధికంగా గాయత్రీ మహాశక్తి యొక్క ఋతుంభరా ప్రజ్ఞ యొక్క ప్రభావము కనిపించడం మొదలవు తుంది. ప్రజ్ఞరూపంలో ఉన్న గాయత్రీకి వందనం చేస్తూ ఇలా చేస్తారు. "హే గాయత్రి, నీవే బుద్ధిరూపంలో ప్రజ్ఞగా శక్తివంతులలో శక్తిగా ఉంటావు. నీవే క్రాంతి, కీర్తి, తుష్ఠి, ముక్తిదాయనివి. నీవే వేదాల యొక్క సారము, నీవే యజ్ఞకర్మలలో స్వాహా, స్వధ. నీవే దేవతలు పూజించే సంజీవనివి.

గాయత్రీ సద్జ్ఞానం యొక్క సంజీవని ఆమెను ఆశ్రయించడం వలన అంతఃకరణలో సద్జ్ఞానం, బ్రహ్మవిద్య అవతరిస్తుంది. అలాంటి వారినే బ్రాహ్మణులని అంటారు. అతని బ్రహ్మతేజస్సు బ్రహ్మదేవునితో సమానంగా ఉంటుంది.

**ఆలోచనల్లో ఉత్కృష్టత, అంతఃకరణంలో శ్రద్ధ నింపే పనిని మనం చేయాలి**

బ్రహ్మ విద్య లేక ఋతుంభరా ప్రజ్ఞ, బ్రాహ్మణుడు అన్యోన్యా శ్రితాలు. ఋతుంభరా ప్రజ్ఞవలన వ్యక్తి నిజమైన బ్రాహ్మణుడు అవుతాడు. బ్రాహ్మణుడే బ్రహ్మవిద్యను బ్రాహ్మీ చేతనత్వమును ప్రాప్తించు కుంటాడు.

## త్రిపదా గాయత్రీ - ఆధ్యాత్మిక త్రివేణి

గంగా, యమున, సరస్వతి నదులు కలిసి తీర్థరాజమైన త్రివేణి సంగమం తయారవుతుంది. దీనిలో స్నానం చెయ్యడం చాలా పుణ్యకార్యమని భావిస్తారు. ఈ త్రివేణి సంగమంలో స్నానమాచరించడం వలన కాకి కోకిలగా మారుతుందని, కొంగ హంసగా మారుతుందని చెప్తారు. ఈ ఉపమానం ద్వారా ఆకృతి ఎలా ఉన్నా, ఆధ్యాత్మిక కాయకల్పంతో ప్రవృత్తి మారుతుందనే సంకేతమున్నది.

ఆధ్యాత్మిక త్రివేణి త్రిపదా గాయత్రి. దీని యొక్క మూడు చరణములు కలసి త్రివేణి సంగమం అవుతుంది. దీనినే ఈశ్వరుని సర్వోచ్చ విశేషతలున్న సత్, చిత్, ఆనంద్‌గా చెప్ప బడింది. అది మానవజీవితంలో సత్యం-శివం-సుందరంగా రూపొందుతుంది. దీని విస్తృత తత్వజ్ఞానం కర్మయోగం-జ్ఞానయోగం-భక్తియోగం రూపంలో చెప్పబడింది. మానవునికి మూడు శరీరాలు ఉన్నాయి. అవి స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు ఈ మూడింటిని పవిత్రంగా చేసి, వికసింపచేసేందుకు ఎటువంటి దృష్టి, నీతి మర్యాదలు ఇవ్వబడ్డాయో వాటినే కర్మ, జ్ఞాన, భక్తి అని అంటారు. వ్యావహారిక రూపంలో ఈ మూడు ధార్మికత, ఆధ్యాత్మికత, ఆస్తికత రూపంలో దృష్టి గోచరమవుతాయి.

1. ధార్మికత అంటే కర్తవ్య పరాయణత. ధర్మం, కర్మ ఒకే తథ్యమునకు ఇవ్వబడిన రెండు పేర్లు, ధర్మనిష్ఠ కర్తవ్యపరాయణత, కర్మయోగి. ఈ మూడింటిలో ఏదైనా శబ్దమును ఉపయోగించు కోవచ్చు. సత్‌జ్ఞానం-తత్వజ్ఞానం; ఆత్మజ్ఞానం-బ్రహ్మజ్ఞానంలోని స్థాయిలో తేడా ఉంటుంది. వస్తుతః ఇవి ఒకే శ్రేణికి చెందినవి.

2. ఆధ్యాత్మికత అంటే తనను గురించిన జ్ఞానము తాను వెళ్ళవలసిన శ్రేయస్కర మార్గము. వివేకపూర్ణ రీతినీతుల నిర్ధారణ.

3. ఇక మూడవ క్షేత్రం-భక్తి యోగం. దీనినే ఆస్తికత అని అంటారు. దీనితో ఈశ్వరుని కర్మఫల వ్యవస్థపై విశ్వాసం కలుగుతుంది. దీనివలన సుఖంగా ఉండాలంటే సన్మార్గంపై వెళ్ళడం; అవినీతి, తప్పులు చేయడం వలన దుఃఖం కలుగుతుందనే సునిశ్చితపై విశ్వాసం కలుగుతుంది. భక్తి అంటే ప్రేమ. ఈశ్వరుని ప్రేమించడం అంటే ఆయన తయారు చేసిన పదార్థముల సదుపయోగం. అంటే ప్రాణులతో సద్ వ్యవహారం, ఉదారత, కరుణ, దయ, సేవ సహాయత వంటి సద్భావముల కొరకు 'భక్తి' శబ్దం ప్రయోగించబడింది. ఉచ్ఛస్తరీయ ప్రేమకు ఇదే స్వరూపం.

భగవంతుడు వామనావతారంలో బలిచక్రవర్తిని మూడు అడుగుల భూమిని అడిగాడు. ఆయన ఇచ్చాడు. వామనుడు తన పాదమును అనంతంగా పెంచేసి మూడు లోకముల రాజ్యమును కొలిచాడు. దీనిలో త్రిపద యొక్క వ్యాపకత్వంపై సంకేతమున్నది. ఈ ప్రపంచంలో ఏమున్నదో అదంతా ఈశ్వరునితో కలగలసి ఉన్నది. ఈ తథ్యమును హృదయాంగమము చేసేందుకు అప్పుడప్పుడు అర్జునుడు, యశోద, కౌసల్య మొదలైనవారికి తన విశ్వరూపమును చూపించాడు. ఈ సమస్త ప్రపంచం గాయత్రీ రూపమే. మూడు లోకములు ఆమె పరిధిలోనివి, ఆ దివ్యశక్తి సర్వత్రా వ్యాపించి ఉన్నట్లుగా చూడాలి. సంపూర్ణ జడ చేతనత్వ సృష్టితో సద్వ్యవహారము చేయాలి. ఈ తత్వదృష్టి గాయత్రీ యొక్క త్రిపద శబ్దముతో జోడింపబడి ఉన్నది. దీనిని పాటించి తత్వజ్ఞానిగా మారవచ్చు. ప్రతిక్షణం కణకణములో భగవంతుని దర్శనభాగ్యం పొందవచ్చు.

ఖగోళవిద్యలో బ్రహ్మాండమును మూడు భాగములుగా అంటే మధ్య, క్రింద, పైవిగా విభజించారు. వీటిని భూః భువః స్వఃగా పేర్కొన్నారు. ఈ విభజనలో బ్రహ్మాండమంతా వస్తుంది. దీనిని ప్రకృతి అని లేక పరమేశ్వరుని విస్తార క్షేత్రముగా చెప్పవచ్చు. ఈ మూడు శబ్దముల ద్వారా అంతర్గతంగా విరాట్ బ్రహ్మ యొక్క వ్యాఖ్య జరుగుతుంది.

జీవజగత్తులో కూడా ఈ మూడు క్షేత్రములే ఉన్నాయి. వీటిని జీవుడు, ప్రకృతి, బ్రహ్మ అని అంటారు. ఇవే మూడు విజ్ఞానములు. క్రియాశక్తి రూపముగా భౌతిక శరీరము, జ్ఞాన శక్తి రూపంలో సూక్ష్మశరీరం, భావనాశక్తికి ప్రతీక కారణ శరీరము. కారణశరీరాన్ని అంతఃకరణ అంటారు. దీనిలో ఆకాంక్షలు భావనలు ఉంటాయి. ఇదే జీవుని బ్రహ్మాండం. ఆధాత్మిక శాస్త్రములలో వీటినే మూడు లోకములుగా వర్ణించారు. గాయత్రీ మంత్రంతో సన్నిహితంగా ఉన్న మూడు వ్యాహృతులు (భూః, భువః, స్వః) జీవుని చేతనత్వ వర్ణనే. బ్రహ్మ వివేచనలో ఈ మూడు వ్యాహృతులు బ్రహ్మాండ వాచకములు.

**ఆచరణకు చెక్కు చెదరని దృఢత్వం, సంకల్పబలం కావాలి**

సృష్టి సంచాలనలో మూడు శక్తులు పనిచేస్తుంటాయి. 1)సృజన 2) అభివర్ధన 3) పరివర్తన. ఈ ఇరుసుపై ప్రకృతి చక్రం తిరుగుతుంటుంది. "జగత్తు జడము" అంటే పదార్థములో చేతనత్వశక్తి లేదు, అది నిర్ణయించుకోలేదు అని భావిస్తుంటారు. కానీ దానిలో కూడా ఏదో జరుగుతూనే ఉన్నది. అది ఉత్పన్న మవుతున్నది, పెరుగుతున్నది, చనిపోతున్నది. చెట్లు చేమల దగ్గర నుంచి ప్రాణుల శరీరం వరకు ఈ ప్రక్రియ జరుగుతూనే ఉన్నది. పాషాణం వంటి ధాతువులలో కూడా ఇటువంటి వ్యవస్థే పనిచేస్తుంటుంది. వేగం తక్కువగా ఉండటం వలన అది స్థిరంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

మనిషి యొక్క మూడు శరీరములలో ఉన్నటువంటి ప్రాణ విద్యుత్తు జీవనశక్తులను ఓజస్సు, తేజస్సు, వర్చస్సు అని పిలుస్తారు. అందమును, బలమును, సక్రియతను సామర్థ్యాన్ని ఓజస్సు అంటారు. దీనివల్లనే శరీరం ప్రతిభతో కూడి ఉంటుంది. ఆకర్షణ కలిగి ఉంటుంది. తేజస్సు మానసిక ప్రఖరతకు మారుపేరు. ఈ తేజస్సు ఎక్కువగా ఉన్నవారు కుశాగ్రబుద్ధిగా, వివేక వంతునిగా బుద్ధిమంతునిగా ఉంటారు. శరీరం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. మనస్సును, మనస్సు ప్రభావితం చేస్తుంది. కన్నులు అందమైన రూపాన్ని చూసి, చెవులు మధురమైన మాటలు విని ప్రభావితం అవుతాయి. ఒక శరీరం మరో శరీరం నుంచి ఏమి లాభం పొందుతుంది? ఇదే ఆకర్షణకు ఆధారం. కానీ బుద్ధిక్షేత్రంలో ఇతరుల బుద్ధిని, తెలివితేటలను సలహాలను చూసి ప్రభావితం అవతుంది. ఈ బౌద్ధిక ప్రఖరతను తేజస్సు సూచిస్తుంది. ఓజస్సు శరీరంలో, తేజస్సు బుద్ధిలో తమ విశిష్టతలను చూపిస్తాయి. సాహసం, శౌర్యం, పరాక్రమం, సంతులన, సంకల్పం ఈ శక్తియుక్తి సూచికలే.

శక్తివివేచనలో త్రిపదా గాయత్రి యొక్క మూడవ చరణం, వర్చస్సు. దీనినే ఆత్మబలమని, ఆత్మతేజమని చెప్తారు. ఈ కేంద్రములోను ఉత్కృష్టత, ఆదర్శవాదం, శ్రద్ధ, శ్రమశీలత వంటి ప్రత్యేకతలు ఉంటాయి. భౌతికసుఖములను త్యాగం చేసే తపస్వీ ప్రకృతి ఈ వర్చస్సు యొక్క వరమే. బ్రాహ్మణత్వం ఈ క్షేత్రంలోనే వికసిస్తుంది. ఋషిత్వం ఈ రత్నాకరుని వరమే. వర్చస్సు యొక్క పూర్తిపేరు బ్రహ్మవర్చస్సు. దీనిని బ్రహ్మతేజమని కూడా అంటారు. ఆత్మలోపల పరమాత్మయొక్క అంశ, ఎంతగా అవతరిస్తే ఆ అనుపాతంలో బ్రహ్మవర్చస్సు యొక్క వెలుగు లభిస్తుంది. ఈ వర్చస్సే దేవత్వం. మనిషిలో దేవత్వ ఉదయం ఈ వర్చస్సు యొక్క అనుదానమని చెప్పవచ్చు, ఓజస్సు, తేజస్సు, వర్చస్సు, చమత్కారములను, వరదానములను సాధకునిపై ప్రదానం చేస్తుంది. ఈ హుండీల ద్వారా ప్రపంచంలో కావలసిన పరిస్థితులను, వస్తువులను పొందవచ్చు.

*– పూజ్య గురుదేవుల వాఙ్మయం 9 (8.28) నుండి*
*అనువాదం: ముక్కామల రత్నాకర్*

## రామకృష్ణ పరమహంస

*ఆ రోజుల్లో అనేకమంది నకిలీబాబాలు గురువుల్లా డాబుచేసి శిష్యుల్ని సేకరించి వారికి రకరకాల కాల్పనిక స్వప్నాలను చూపించి వారిచేత నానాచాకిరి (చంచాగిరీని) చేయించుకొని, ఆనందాన్ని ఆడంబరాన్ని ప్రదర్శిస్తూ ఉండేవారు. గాఢాంధ కారంలో పున్నమి చంద్రునిలా రామకృష్ణ పరమహంస యొక్క ఆవిర్భావం సరిగా అటువంటి పరిస్థితుల్లోనే జరిగింది. లోకసేవే భక్తిగా పేర్కొంటూ ఆయన ఒక క్రొత్త ఆదర్శాన్ని నెలకొల్పారు. ఆయనకు వివేకానందుడనే శిష్యుడు కూడా లభించడంతో ఆధ్యాత్మిక తత్వజ్ఞానాన్ని ఉగ్గుపాలలో కలిపి ఈయన వివేకానందునికి కడుపునిండా త్రాగించారు. వివేకానందుడు వ్యక్తిగత సుఖసాధనాలను, రిద్ధి సిద్ధులను, మోక్షాన్ని కూడా ప్రక్కనపెట్టి మానవ కళ్యాణమే తన ధ్యేయంగా భావించి భారతీయ సంస్కృతి యొక్క యదార్ధ స్వరూపాన్ని సమాజానికి అవగతమయ్యేటట్లు చేశాడు. దేశ విదేశాలలో ప్రాణాలను సహితం లెక్కచేయక కీర్తికి, శ్రేయస్సుకు సదా దూరంగా ఉంటూ తన గురువు పేరు మీదనే రామకృష్ణమిషన్‌లను స్థాపించాడు. ఈయన నిర్లోభం, నిరాడంబరత్వం, ఇతని కీర్తిని మరింతగా పెంచి ప్రజలకు ఈయన పట్ల భక్తిశ్రద్ధలను పెంచాయేగాని ఏమాత్రం తగ్గించలేదు. సరియైన వ్యక్తిద్వారా, సరియైన మార్గాన్ని స్వీకరింపచేయటం వలన లభించే సత్ఫలితాలు మనమంతా ప్రత్యక్షంగా చూశాము. వివేకానందుడు కేవలం 38 సం॥ జీవించినా ఆయన చేసిన మహత్తరమైన నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన్ని అజరుణ్ణి, అమరుణ్ణి చేశాయి.* *– ప్రజ్ఞాపురాణ కథల నుండి*
*అనువాదం: శ్రీమతి నేమాని గౌరీసావిత్రి*

**ఆర్థిక నేరాల నివారింపబడాలంటే ప్రజల ఆలోచనలు మారాలి**

# అశ్వమేధ యజ్ఞము-సౌరశక్తి సందోహన ప్రక్రియ

మానవ జీవితంలో సూర్యుని పాత్ర తెలుసుకోవాలంటే, భౌతిక, విజ్ఞాన ఉపలబ్ధినేకాక, భారతీయ ఆధ్యాత్మికత ఆయా సందర్భంలో చెప్పింది కూడా తెలుసుకోవాలి. గెలిలియో ఈ సూక్ష్మసంబంధము గురించి చెపుతూ ఇలా అన్నాడు. "కనిపిస్తున్న సూర్యుడు పూర్ణుడు కాదు. నిజమైన సూర్యుడు ప్రతి పరమాణువులోనూ తన చేతనత్వ ప్రభావాన్ని చూపిస్తున్నాడు, అంతేకాక ప్రతి పరమాణువులో ఉన్న ఈ సూర్యశక్తి బీజము సూర్యుని అంత సామర్థ్యము కలది". ఈనాటి వైజ్ఞానికులు కూడా తమ ప్రయోగాల ద్వారా సూర్యుని వల్ల మన భౌతిక జీవితమేకాక, మానసిక, ఆధ్యాత్మిక క్షేత్రాలు పూర్తిగా ప్రభావితమవుతాయని తెలుసుకున్నారు. సూర్యునితో మానసిక సంబంధము ఏర్పరచుకునే విద్యయే గాయత్రీ మహావిద్యగా చెప్పబడుతోంది. మన శరీరాలలో పృథ్వీతత్వ రససేవనము వల్ల ఆక్సిజన్, నైట్రోజన్ కార్బన్, ఇనుము, గంధకము మొదలైన తత్వాలు ఏర్పడతాయి. ఇవే కాక వీటి కంటే సూక్ష్మమైన ప్రాణశక్తులు శరీరంలో స్పందనలు ఉద్భవించి తుమ్ముట, ఆవలించుట, కనురెప్పలు అల్లార్చుట, నిద్రపోవుట లాంటివి చేయగలము. ఈ క్రియలను జడ తత్వాలు చేయలేవు. ప్రాణతత్వం మాత్రమే చేయగలదు. కాని ప్రాణతత్వము చాలా సూక్ష్మమైనది కనుక గుర్తించలేము. గాయత్రీ మహావిజ్ఞానము ద్వారా ఈ శక్తులతో సంబంధము ఏర్పరచుకొని విస్తృతమైన శక్తులను పొందవచ్చును.

ఖగోళ శాస్త్రజ్ఞుల మతానుసారము సూర్యునిలో రెండు తత్వాలైన హైడ్రోజన్, హీలియం ఉన్నాయి. సూర్యుడు హైడ్రోజన్‌ను ఆహారముగా స్వీకరించి హీలియంగా మారుస్తాడు (FUSION). దీనివలననే శక్తి ఆవిర్భవించి వేడి, వెలుతురు ఏర్పడుతున్నాయి. ఈ చర్యే జరగకపోతే ఇప్పుడు కనిపిస్తున్న సూర్యుడు కూడా కనిపించడు. ఇప్పుడు కనిపిస్తున్నది సర్వాంతర్యామి, సర్వవ్యాపకుడైన సూర్యునిలో పైన చెప్పిన చర్య జరుగుతున్న భాగము మాత్రమే. టెలిస్కోపుతో సూర్యుని చూచినప్పుడు యజ్ఞకుండములోలాగా కనిపించే జ్వాలలే కాక ప్రచండమైనశక్తిధారలు బహిర్గతమగుట కనిపిస్తుంది.

ఇటువంటి ప్రక్రియే మన శరీరాలలో కూడా జరుగుతోంది. మన అంతఃకరణ నుంచి అభివ్యక్తమయ్యే ఆలోచనా తరంగాల శక్తి, పైన చెప్పిన స్పందన ప్రక్రియ. మనిషి విభిన్న స్థూలతత్వాల కలయికతో ఏర్పడిన ప్రాణి. అనగా సూర్యుని సూక్ష్మ, వాయుస్థితి శక్తుల యొక్క విచారశీల ప్రాణిగా గుర్తించవచ్చును.

సూర్యుని శక్తి అనంతము, విశాలము కనుక సృష్టికి నిరంతరము శక్తినిస్తుంటాడు. అందువల్ల "దేవత" అనే అదర సూచిక శబ్దముతో సంభోదిస్తాము. అందువల్ల సూర్యుని భావనా - ఆలోచన శక్తుల ఉద్గమ స్థానముగా గుర్తించి వాటి సందోహన ప్రక్రియ (పితకటం) చేపట్టగలిగితే శారీరిక, మానసిక, సామాజిక, బౌద్ధిక, ఆధ్యాత్మికమైన అనేక వరదానాలు పొందవచ్చు. గాయత్రీ మంత్రము ద్వారా ఈ విద్యయొక్క ఉద్ఘాటనయే పృథ్వీమీద చేయబడింది.

**"సూర్య-ఆత్మా జగతస్తస్థుషశ్చ"** - సూర్యుడు ఈ జగత్తు యొక్క ఆత్మ మరియు మన చేతనత్వము మన శరీర జగత్తు యొక్క ఆత్మ. ఈ రెండింటి తత్వాల మధ్య ఏకత్వము ఉండడము వల్ల 24 అక్షరాల స్పందనతో మన చేతనత్వాన్ని సూర్యశక్తితో ఏకీకరణ చేసి (Synchronisation) అనంతశక్తి పొందడమే గాయత్రీ మహామంత్ర ఉపాసన లక్ష్యము.

**గాయత్రీం భవమేద్ దేవీం సూర్య సార కృతాశ్రయాం।**
**ప్రాతర్ మధ్యాహ్నే ధ్యానం కృత్వా జపేత్సుధీః॥**

- శాకానంద తరంగిణి 3/4/1

అనగా-బుద్ధిగల సాధకుడు సూర్యుని రూపంలో ఉన్న గాయత్రీదేవిని త్రికాలసంధ్యలలో ధ్యానము చేసి జపించాలి.

సూర్యునికి, గాయత్రీల మధ్య భేదము లేదు. ఇదే ఋషులు ఈక్రింది విధముగా చెప్పారు.

**నమస్తే సూర్య సంశారో సూర్య గాయత్రీ కేఽమలే।**
**బ్రహ్మవిద్యే మహావిద్యే వేదమాతా నమోస్తుతే॥**

సూర్యుడు-గాయత్రీల మధ్య ఏకత్వాన్ని అగ్ని-వేడి మధ్య ఉన్న ఏకత్వంగా గుర్తించవచ్చు.

విజ్ఞానశాస్త్రానుసారము శక్తి ఎప్పుడూ ఉచ్ఛస్థాయి నుంచి క్రింద స్థాయికి రెండూ సమానమయ్యేంత వరకు (EQUILIBRIUM) ప్రవహిస్తుంది. గాయత్రీ సిద్ధులు కూడా ఈ తాదాత్మ్యత పరిపక్వత వల్ల లభిస్తాయి. సాధకుడు కూడా ఈ భౌతిక శరీరంలోనే ఉంటూ సూర్యునివలె సర్వ వ్యాపి, సర్వదర్శి, సర్వసమర్థుడుగా మారిపోతాడు. వాతావరణాన్ని, ఆరోగ్యాన్ని, ఇతర వ్యక్తుల మనస్సులోని ఆలోచనలను తెలుసుకునే సామర్థ్యాన్ని పొందుతాడు. అంతేగాక అనేక సూక్ష్మాతి సూక్ష్మమైన శక్తులను (MASTERY) పొందుతాడు. ఈ సామర్థ్యాల వ్యాపకత్వ వివరణ వర్ణించుట కష్టసాధ్యము. కరుణ,

**వస్తువులను మనుష్యులను కాక ఆదర్శాల ప్రేమించు**

సద్బుద్ధి, పరమార్థము గురించి ఆలోచించుట ద్వారా సద్గుణ, పెంపుదల తీవ్రత సత్కర్మలుగా పరిణతి చెందుతుంది. శాంతముగా, స్థిరముగా ఉన్న సరస్సులో ఒక చిన్న రాయి విసిరి తరంగాలను ఉత్పత్తి చేయవచ్చును ఈ సిద్ధాంతమునే భారతీయ ఋషులు ఉపయోగించుకుని అనేక వైజ్ఞానిక సాధనా పద్ధతులు వికసింపజేశారు. పరమ పూజ్యగురుదేవులు విశిష్ట విధానముతో విశిష్ట సమయములలో గాయత్రీ ఉపాసన, యజ్ఞములు చేయుట ద్వారా సూర్యుని ఆధ్యాత్మిక శక్తులను ధారణ చేసికొని తన కొరకే కాక సంపూర్ణ విశ్వానికి సుఖ-సమృద్ధులను శాంతిని పొందవచ్చు అని నిరూపించారు.

అక్టోబరు 1958లో జరిగిన సహస్ర కుండీయజ్ఞము ఇటువంటి ప్రయోగమే. ఆ తరువాత వాతావరణ విశేషజ్ఞులు ఇది నిజమే అని నిర్ధారించారు. జులై 1, 1957 నుంచి 31 డిసెంబరు, 1958 వరకు ఖగోళశాస్త్రజ్ఞులు "అంతర్ రాష్ట్రీయ శాంత సూర్య సంవత్సరము" (International Year of Quite Sun)గా ప్రకటించారు. ఈ కాలములో సూర్యుడు శాంతముగా ఉండుటటే శాస్త్రజ్ఞులు అనేక ప్రయోగాలు చేయటానికి వీలు కలిగింది. ఈ రోజులలోనే పూజ్యగురుదేవుల ఆదేశానుసారము సాధకులు గాయత్రీయొక్క విశేష సాధనలు చేసి, అక్టోబరు 1958లో నాలుగురోజుల యజ్ఞము, శరత్ పూర్ణిమరోజు పూర్ణాహుతిగా జరుపుకున్నారు. ప్రజ్ఞాపురశ్చరణలోని సూర్య ధ్యానము కల్పసాధనలు, మహాయజ్ఞముల దేశవ్యాప్తశృంఖల, ఇటువంటి అధ్యయన ప్రయోగ ఫలితములే.

ఈ ప్రయోగాలతో ప్రపంచములో తీవ్రమైన మార్పులు రావటం ఆరంభించాయి. పాశ్చాత్య దేశముల విలాస ప్రియత్వ స్థానములో. ఆధ్యాత్మ ఆశ్రయము పొందుటకు ఉవ్విళ్ళూరు తున్నది. భారతదేశము విశ్వపరివర్తన కేంద్రము దిశగా అడుగులు వేస్తున్నది. సూక్ష్మదర్శి వ్యక్తులు. సూక్ష్మజగత్తులోని ఈ ప్రచండ పరివర్తనా శక్తులను సహజంగా చూడగలుగుతారు. 1999 తరువాత నేడు అందరూ దీనిని ప్రత్యక్షముగా చూడగలుగుచున్నారు. దైనిక జీవితములో సూర్యుని యొక్క ఈ శాంతస్థితి ఉదయం, సాయంత్రము ఏర్పడుతుంది. సంవత్సర కాలములో నవరాత్రుల సమయం ఇటువంటిదే. సూర్యునిస్థాయి తెలియజేసే ఈ కాలాలలో విశిష్ట సాధనలు చేయుట చాలా ఉత్తమము.

దీర్ఘకాలీన కాలచక్ర ప్రకారము ఈ రోజులలో మహాక్రాంతి జరుగబోతోంది. అంతర్ రాష్ట్రీయ శాంత సూర్య సంవత్సర సమితి 1 జనవరి 64 నుంచి డిశంబరు 65 వరకు రెండవ శాంత సూర్య సంవత్సరము జరుపుకున్నారు. సూర్యునిలో కొన్ని విశేష స్పందనలు (FACULE) ఉత్పన్నమవుతున్నాయని గుర్తించారు. దీని తరువాతే సూర్యకళంకములు (SUN SPOTS) కనిపించి పృథ్వి యొక్క వాతావరణములో విశేషమైన మార్పులు తీసుకుని వచ్చాయి. ఈ సూర్యకళంకములు సంవత్సరాల క్రమాన్ని పాటిస్తాయి. కాని మహాకాలుని యోజన ప్రకారము శీఘ్రాతి శీఘ్రముగా విశ్వ భౌతిక, మానసిక వాతావరణములో మార్పు తీసుకురావటానికి చేసే ప్రయత్నాలలో పైన చెప్పిన క్రమము అస్తవ్యస్తమై అతివృష్టి అనావృష్టి, భూకంపములు, యుద్ధములు, మహామారులు (EPIDEMICS) ప్రతిఫలించాయి. సూర్యశక్తితో అనుసంధానమున్నవారు, వీటి నుంచి రక్షింపబడతారు.

భారతదేశము సుమారు 1500 సం॥లు బానిసగా బ్రతికింది. దాని దుష్ప్రభావాలు ఇప్పటికీ ఉన్నాయి. గాయత్రీ తత్త్వమర్మజ్ఞులు ఈ దుష్ప్రభావాలన్నీ 2000 సం॥ నాటికి కనుమరుగవుతాయని తెలిపారు. అదేవిధముగా 1461 సం॥ల చక్రము (CYCLE) ఈ శతాబ్దాంతములో పూర్తి కానున్నది. దీనివల్ల ఉత్పన్నమయ్యే సూర్యునిలోని ప్రచండశక్తులు ఆధ్యాత్మికమైన శక్తులను తప్ప మిగతా అన్ని రకాల మానసిక దృష్టికోణాలను నాశనము చేస్తుంది. గాయత్రీ ఉపాసకులు ఈ మార్పులన్నీటినీ స్థిరబుద్ధితో దాటగలుగుతారు.

ఈ రోజులలో జరుపబడుచున్న అశ్వమేధ యజ్ఞాల శృంఖల 1958లో జరిగిన సహస్రకుండీయ మహాయజ్ఞము యొక్క సంశోధిత పరివర్ధిత సంస్కరణముగా పూజ్యగురుదేవుల ప్రేరణతో జరుపబడుచున్నది.

గాయత్రీ, సూర్యుడు మరియు అశ్వమేధముల మధ్య విలక్షణమైన సంబంధము ఉన్నది. శతపథ బ్రాహ్మణము 13/4/2/6, అశ్వమేధ ప్రకరణములో ఇలా చెప్పబడి ఉన్నది.

**"సవితా వై ప్రసవితా సవితామఙ ఇమం యజ్ఞం ప్రసువాదితి"**

అశ్వమేధ యజ్ఞఫలితమువల్ల సాధకులు అతిత్వరలో గాయత్రీవిద్య సూక్ష్మ రహస్యములను తెలుసుకుని - సాధన జ్ఞానార్జన (స్వాధ్యాయము). సంయమము పాటించి విశ్వమార్గ దర్శకులుగా మారనున్నారు.

గాయత్రీతత్త్వం మర్మజ్ఞుల ప్రకారము, విశ్వరచన రెండిటి మీద అనగా ప్రాణము, పదార్థములపై ఆధారపడి ఉన్నది. గాయత్రీ మంత్రము యొక్క శబ్దభాగము ఉచ్చారణ ద్వారా గాయత్రీ అక్షరములు ఏ విధముగా వాయువులో లీనమవుతాయో, అదేవిధముగా పంచ భూతములతో నిర్మించబడిన మానవ శరీరము కూడా ఉత్పన్నమై, లయమవుతుంది. దాని దృశ్యభాగము భౌతికము, అదృశ్యభాగము మనోమయము. ఋషులు సూర్యుణ్ణి త్రివిద్య అన్నారు (స్థూలతత్త్వము, ప్రాణము, మనస్సు).

భూమిమీద స్వర్గావతరణ కొరకు ఈ రహస్యాలు తెలుసుకున్న సాధకులకు మా ఆహ్వానము.

- సశేషం

**వెనుకబడిన వారిని ప్రగతి పథంలోనికి తెచ్చుటకై శ్రమించు**

పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర-45

# మహర్షి రమణులవారి ఆశ్రమము-3



## మహర్షి ఆశీర్వాదాన్ని పొందుట

ఆ రోజు శ్రీరామ్‌ను, రమణమహర్షి తన నివాసానికి పిలిపించుకున్నారు. సర్వసాధారణంగా, భక్తులను మహర్షి సామూహికంగా కలుస్తుంటారు. అట్లే భక్తుల వ్యక్తిగత సమస్యలను కూడా అదే సమావేశాల్లోనే చర్చిస్తుంటారు. ఆరోజు శ్రీరామ్‌ను రమణుడు తన నివాసానికి పిలిచాడని తెలిసికొని, శ్రీరామ్ ఆశ్చర్యపడినాడు. ఈ వార్త ఆశ్రమంలో గత అనేక సంవత్సరాలనుండి ఉంటున్న గణపతిశాస్త్రికి తెలిసింది" నీవు మహర్షి నుండి ప్రత్యేక ఆశీస్సులందుకొనబోవుచున్నావు" అన్నాడు. శ్రీరామ్ రమణ మహర్షి నివాసగదిలోనికి ప్రవేశించగనే, ఆయన చేతులెత్తి శ్రీరామ్‌ను ఆశీర్వదించాడు. శ్రీరామ్‌ను సుఖాసీనుని గావించి తాను కూర్చున్నారు. "నీవు ప్రత్యేక భౌతికపరమైన లక్ష్యాలతో ఇచ్చటికి రాలేదు. నీకు మార్గదర్శనం చేసెడి ఆ దేవత నిన్ను ఇచ్చటికి చేర్చింది. ఇది నిజమేనా?" అన్నారు రమణుడు.

అవునన్నట్లుగా శ్రీరామ్ తన తలను పంకించాడు. తదుపరి మహర్షి ఇలా అన్నారు." ఇప్పుడు గుర్తించు నీ మార్గదర్శకుల దేవతను? దేవత నీ అంతరాత్మే! అదే నీకు దిశానిర్దేశాన్ని చేస్తుంది మరియు నీ శిష్యుడు కూడా!" ఒక్కక్షణమాగి మహర్షి తిరిగి చెప్పసాగాడు "నీ సాధనను కొంతకాలం పాటు నీవు నిలిపివేశావు! ఆ సమయాన్ని స్వాతంత్ర్యఉద్యమంలో వినియోగించావు. ఈ రెండిటి మధ్య అనుసంధానంలేనట్లున్నది అవునా? కాని దేశానికి స్వాతంత్ర్యము రావాలనెడి నీ ఆకాంక్ష మరియు దీనికై నీ కృషి కూడా సాధనే!" అన్నారు.

"దేశ స్వాతంత్ర్యానికై పనిచేయుట ద్వారా మనల్ని మనం తెలిసికొనుట సాధ్యమా?" అని శ్రీరామ్ ప్రశ్నించగా "ఇదే పనిని మాత్రమే చేస్తూ తనను తాను తెలిసికొన్న వారు ఉన్నారు. గాంధీజీ కేవలం ఈ పనిని చేసి తన ఆధ్యాత్మిక లక్ష్యాన్ని చేరుకున్నాడు! ఆయన పనిచేసెడి విధానము పూర్తిగా భిన్నమైనది. ఆయన పూజా విధానం కూడా విభిన్నమైనది. ఇది చేయకున్నా ఆయన సిద్ధిని పొంది ఉండేవాడు. లక్ష్యముపై తక్షణ దృష్టి శ్రద్ధ, ఏకాగ్రత కలిగి ఉన్నచో సాధకుని దృక్పథము విస్తరిస్తుంది. అట్టి వ్యక్తి లక్ష్యసాధనలో సంపూర్ణంగా లీనమై పోతాడు. ఇట్టి లక్ష్యాన్ని నిస్వార్థమైన పనితోనే చేరుకొనగలరు" అన్నారు మహర్షి.

"స్వాతంత్ర్యానికై పాటుపడెడివారికి ఆధ్యాత్మిక సాధనలతో పనిలేదా?" అని శ్రీరామ్ ప్రశ్నించాడు. ఈ ప్రశ్నద్వారా స్వార్థరహితంగా సమాజ కళ్యాణం కొరకు పాటుపడెడి ఉద్యమ కారుల కృషికూడా ఆధ్యాత్మిక సాధనలతో సమానమైనది. అదే ఫలితాలనందిస్తుంది అనెడి దానిని నిర్ధారించుకొనుట శ్రీరామ్ ఉద్దేశ్యము. శ్రీరామ్ ఉద్దేశ్యంతో ఏకీభవించక మహర్షి ఇలా అన్నారు. "నీ ఆలోచన అన్ని వేళలా నిజం కాదు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటూ పరమాత్మకు అంకితమైన వారు మాత్రమే ఆధ్యాత్మికంగా ఎదిగెదరు. అట్టివ్యక్తులు ఎల్లవేళలా పరమాత్మవైపు తమ మనస్సును మళ్ళించి ఉంచాలి" అని జవాబిచ్చారు! ఈ సందర్భంగా మహర్షి అభిప్రాయం ప్రకారం "ఏ పనిచేస్తున్నా ఆ పనిచేసే వ్యక్తి తనుచేసెడి పని ఫలితాన్ని దైవనిర్ణయానికి వదలివేయాలి. సాధకుడు ఎల్లవేళలా తన కర్తవ్యాన్ని స్వార్థరహితంగా, పవిత్రతభావంతో, హృదయ పూర్వకంగా చేస్తూ ఉండాలి" అంటూ మహర్షి మౌనం వహించారు.

## కొండపైన ప్రేరణను పొందుట

అరుణాచల కొండపాదాలచెంత ఆశ్రమాన్ని నిర్మించక ముందు, రమణమహర్షి అధిక సమయాన్ని ఆ కొండ చుట్టూరా తిరుగుతూ గడిపేవారు. ఒకసారి మహర్షి కొండ చుట్టూరా తిరుగుతూ ఒక గుహను సమీపించాడు. దానిలో ఒక విషసర్పము ఉంటున్నది. ఆ గుహకు ఎదురుగా కూర్చొని తన ధ్యానాన్ని ప్రారంభించారు. ధ్యానస్థితిలో సమయాన్ని మరచాడు. ఈలోపుగుహలో ఉన్న పాము వెలికి వచ్చి రమణుని

ప్రలోభాల జయించెడి నైతిక బలమున్నవాడే బ్రాహ్మణుడు

నడుమును చుట్టింది. శ్రీరమణులవారికి సమీపంలోనే ఒక వృద్ధురాలు ఎండు కట్టెలను అచ్చట ప్రోగు చేస్తున్నది. దీనిని చూచిన ఆమె భయపడి పెద్దగా కేకలు వేయసాగింది.

అయినప్పటికి మహర్షి ధ్యానానికి భంగము కలుగలేదు. ఆమె తన వద్దనున్న మొనతేలిన ఆయుధంతో ఆ పామును గ్రుచ్చుతూ పాము, పాము అని అరవసాగింది. దీనితో ఆ పాము, మహర్షి నుండి దిగి తన కలుగులోనికి వెళ్ళిపోయింది. పాము చుట్టుకొన్న శరీరభాగాలపై గుర్తు ఏర్పడింది. ఆ స్త్రీ తన గొడ్డలితో ఆ మహర్షిశరీరంపైన ఏర్పడిన గుర్తులపై నెమ్మదిగా గీరింది. దీనితో మహర్షి ధ్యానం నుంచి మేల్కొన్నారు. ఆమెను చూడసాగారు. ఆమె కోపంతో ఇలా అంది "నీవు చనిపోతావు – నీవు ఎచ్చట స్థిరంగా ఉండవు. ఇంతటి వేసవి ఎండలలో నీవు ఒకచోట స్థిరంగా ఉండవచ్చు గదా!". మహర్షి ఇలా అన్నారు "ఆమె అంటరాని కులంలోని స్త్రీలా కన్పిస్తున్నది. కాని ఆమె సామాన్య స్త్రీకాదు, ఆమె దివ్య చేతనత్వంతో నిండి ఉంది. ఆమె ఒక గొప్ప సాధనాపరురాలుగా కనిపించింది. ఆమె తిరువణ్ణామలైలో ఒకప్పుడు సాధన చేసినట్లుంది." ఈ సంఘటన అనంతరము మహర్షి తిరుగాడుట ఆపి కొండపాదాల చెంత ఒక పాకను నిర్మింప జేసికొని దానిలో నివసించసాగారు.

సర్పము చుట్టుకొనుటలోని భావమేమి? స్త్రీ-పాము, పాము అని కేకలు వేయగనే పాము వెళ్ళిపోవుటకు గల కారణమేమి? పాము స్వభావరీత్యా మహర్షిని కాని లేక స్త్రీని కాని కాటు వేయవలసింది, వేయలేదు. ఈ సంఘటనలకు సంబంధించిన వానిని వివులీకరిస్తూ మహర్షి ఇలా అన్నారు. పాముకుండలినీ శక్తికి ప్రతీక. ఆ స్త్రీ దైవీశక్తికి ప్రతిరూపం. "ఒకచోట ఉండు"అని చెప్పుటలోని అర్థము. మహర్షీ! జ్ఞానాన్ని పంచు" అని చెప్పుట.

### ఆధ్యాత్మిక ప్రతిబింబాల సాటిలేని కదలికలు

రమణ మహర్షి ఆశ్రమంలో, శ్రీరామ్ మరో నాలుగు రోజులు గడిపారు. సందర్శనవేళలందు, సంపర్కసమయాలలో సాధనం విధివిధానాలపై మరియు మతాల గురించి చర్చలు సాగుతుండేది. మహర్షి ప్రధాన సందేశము, అద్వైత వేదాంతముతో సరిపోలి ఉండేది. ఆయన చెప్పినదంతా ఆయన అనుభవసారమే. ఆయన సందేశాలు అన్ని ప్రాచీన శాస్త్ర గ్రంథాలకు చెందినవి కావు. ఆశ్రమానికి సంబంధించిన అన్ని విషయాలపైన ఆయన శ్రద్ధ వహించేవారు.

వంటశాలలోని ఆహారాన్ని మొదట తాను రుచిచూచి తదుపరి వడ్డనకు అనుమతినిచ్చేవాడు. ఈ అలవాటును ఒక పర్యాయం ఒక సందర్శకుడు విమర్శించుట శ్రీరామ్ ఎదుట జరిగింది. దీనిని వింటున్న మహర్షి చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు. ఇదంతా శ్రీరామ్ ఎదుట జరిగింది. దీని వెనుకనున్నది శ్రీరామ్‌కు, మహర్షికి మాత్రమే తెలుసు.

శ్రీరామ్ తిరుగు ప్రయాణం కట్టిన రోజున, మహర్షి ఆశ్రమంలో ఒక కోతిని కొట్టిన సేవకుని నిందించుట జరిగింది. మహర్షి స్వయంగా కోతులకు పప్పులు తినిపించేవారు. "కోతులను కొట్టవలసిన పనిలేదు. పిల్లలను కోతులు భయపెడుతూ ఉంటే, తిరిగి వానిని భయపెట్టాలే కాని, కొట్టరాదు. దీనిని మనస్సులో పెట్టుకోండి" అన్నారు. దీనితో ఆ సేవకుడు కళ్ళ నీళ్ళ పర్యంతమై తన తప్పునకు ప్రాయచిత్తంగా ఆపూట భోజనం చేయనన్నాడు మహర్షితో.

మహర్షి ఈ సంఘటనను తేలికగా తీసికొని సేవకునితో ఇలా అన్నాడు. "పస్తుండవలసిన పనిలేదు! చేసిన తప్పుకు ప్రాయచిత్తంగా తాను కొట్టిన కోతి చెంతకు వెళ్ళి తిరిగి కర్రతో తనను కొట్టమని అడుగు" ఇది చెప్పి మహర్షి నవ్వసాగారు. అందరూ నవ్వారు, శ్రీరామ్ కూడా నవ్వారు. ఈ సంఘటన ద్వారా శ్రీరామ్‌కు, దయ, పశ్చాత్తాపము, న్యాయము, పాలన, వివేకము మున్నగునవి తెలిసివచ్చాయి అని తన డైరీలో పొందుపరచుకున్నాడు శ్రీరామ్.

పాండిచ్చేరిలోని శ్రీ అరబిందో ఆశ్రమము అచ్చటికి దగ్గర లోనే ఉంది. వైజ్ఞానికులు, ఆధ్యాత్మిక వేత్తలు, రాజకీయ వేత్తలు మున్నగువారు భారత్ నుండి విదేశాలనుండి అచ్చటికి వస్తున్నారు. వెళ్ళేముందు పాండిచ్చేరిని సందర్శించి వెళ్ళమని శ్రీరామ్‌కు, గణపతి శాస్త్రి సూచించాడు. తదుపరి సందర్శించె దనని శ్రీరామ్ బదులిచ్చాడు. కారణం శ్రీరామ్ అంతర్వాణి – ఈ ప్రయాణంలో రమణ మహర్షి ఆశ్రమాన్ని మాత్రమే సందర్శించ మని చెప్పినది. *(సశేషం)*

*– అనువాదం: ఎ. వేణుగోపాలరెడ్డి*

**అదృష్టం ఎల్లప్పుడూ ధైర్యవంతుల తలుపు తడుతుంది**

సూక్ష్మీకరణ సాధన - 4

# దేశపటములో ఊహించని మార్పులు

ఈనాడు ప్రపంచము మూడవ ప్రపంచయుద్ధము కొఱకు తయారౌతుంటే దానికి కారణము, కొన్ని వర్గముల శాసన ప్రవృత్తి. ఇది ఎప్పటినుండి మొదలయ్యింది అని చర్చించుట నిరర్థకమే అవుతుంది. కానీ జరుగుతున్నది ఏమిటి అంటే సమర్థ సమూహములు భూమిని తమ ఆధీనములో ఉంచుకొని అక్కడున్న దుర్బల వ్యక్తులపై పెత్తనం చేయ ఆరంభించారు. క్లుప్తంగా ఇదే శాసనతంత్రము. పురాతన కాలమునుండి ఈనాటివరకు కొద్దిపాటి తేడాలతో ఇలాగే చరిత్ర నడుస్తున్నది.

జపాన్ మీద వేసిన రెండు బాంబులవలన అది ఆత్మ సమర్పణ చేసుకున్నందువలన శాసకులలో ఉత్సాహము ప్రబలి పైన చెప్పిన శాసనవిధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పద్ధతే విషవృక్షము. ఈ పద్ధతి ఆదరణలో వున్నంతవరకు తాత్కాలిక సాధనాలతో అనురూపంగా యుద్ధాలు జరుగుతూనే ఉంటాయి. ఈనాడు ఇంతగా చింతిస్తున్నామంటే, అణ్వాయుధాల వల్ల చాలా విస్తృతమైన వినాశనము జరిగే అవకాశం ఉన్నది. ఒకవేళ దీనిని తప్పించగలిగినా ఇతర సాధనాలతో యుద్ధాలు జరుగుతూనే ఉంటాయి. దీనికి మూల కారణము సమర్థ వర్గములు దుర్బలవర్గములపై పెత్తనం చలాయించుట. దీని ఆధారంగానే ఈనాడు దేశముల విభజన రేఖలు ఏర్పడ్డాయి. ఇలా జరిగి ఉండకపోతే దేశముల విభజన, భౌగోళిక వీలు ఆధారంగా జరిగి ఉండేది. అంతేగాక వెనుకబడ్డ సముదాయానికి ప్రగతి సాధించిన సముదాయాలు చేయూత నిచ్చి వారిని ముందుకు తీసికెళ్ళే బాధ్యతను నిర్వహిస్తు ఉండి ఉండేవారు. సమర్థులెపుడూ తక్కువగానే ఉంటారు. అసమర్థులు అధికంగా వుంటారు, అందువల్ల ఎక్కుమంది మార్గదర్శనము, వారిని పరిష్కరించే బాధ్యత, ప్రగతిశీలురైన అల్పసంఖ్యాకుల వర్గమే చేయవలసి ఉంటుంది. కానీ ఇప్పటి పరిస్థితులు అలా లేవు? కొద్దిమంది ప్రతిభావంతులు తమ బుద్ధిబలము, సాధన బలము, జ్ఞానబలము, శాసనబలముల వల్ల ఇష్టము వచ్చినంత స్థలాన్ని ఆక్రమించి దానిని తనది అంటున్నారు. ఇది ఆటవిక రాజ్యము అని అనిపించుకుంటుంది. బలవంతుడిదే రాజ్యమన్న యుక్తి చరితార్థమౌతుంది. ఈనాడున్న దేశముల విభజన వాటిపైన కొన్ని సమూహాల ఆధిపత్యమే. ఇది ఈనాటి అనేక సంఘర్షణలకు మూలకారణము.

అణ్వాయుధాల ప్రయోగము చేయకపోయినా సమర్థుల ద్వారా దుర్బలులపై వేధింపులు జరుగుతూ వున్నంతవరకు యుద్ధాలు అనివార్యము. ఎవరికి ఎంత బలముంటుందో వారు అంతగా తమకంటే క్రిందివారిని బెదిరించడము, తమ గుప్పెట్లో ఉంచుకోవడము జరుగుతుంది. ఈ స్థితిలో అనేక మందిలో మహత్వాకాంక్షలు ప్రోదిచెంది, వీలుచూచుకుని బహిర్గతమవుతుంటాయి. సంస్థలు చీలిపోతుంటాయి.

సామంతయుగంలో ఇదే జరిగింది. ఎవ్వరివద్ద ఎంత మంది ఎక్కువ బందిపోట్లు ఉండేవారో, వారు అంతగా ఇతర రాజ్యములను దోచుకునేవారు. ఈనాడు విధానాలు మారాయి. వెనుకటివలె యుద్ధాలు బహిరంగంగా జరుగుటలేదు. యుద్ధాంతాలకు సిద్ధాంతవాదమనే ముసుగులు కప్పుతున్నారు. కానీ తథ్యములన్నీ ఒకటే. ఒక సమర్థవర్గము యేదోవిధంగా ఇతరులను తమ ఆధీనంలో ఉంచుకునే ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నది.

దేశపు టెల్లలు కొన్నివేల సంవత్సరములనుండి అలవాటుకి గురి అగుటచే అది స్వాభావిక మనిపిస్తున్నది. ఎవరు, ఎక్కడ అధికారము సంపాదించుకున్నారో అది వారి న్యాయోచిత అధికారముగా గుర్తింపునిస్తోంది. కానీ నిజానికి ఔచిత్యము మరియు న్యాయాన్ని దృష్టి యందుంచుకుంటే పరిస్థితి ఇంకోలా దర్శనమిస్తుంది. పృథ్వీమీద ఉత్పన్నమయ్యేవన్నీ భూమిపుత్రు లందరకు సమానంగా ఎక్కడ లభిస్తున్నాయి? గరిష్టులు తమ సుఖాలను, స్వేచ్ఛను తగ్గించుకొని కనిష్టులకు ఎక్కువ సుఖాలను అందివ్వటానికి ఎక్కడ ప్రయత్నశీలురవుతున్నారు? దీనివలన వర్గవిభజన జరిగి విభిన్నక్షేత్రాల మధ్య అధికారము కొరకు పోట్లాట జరుగుతున్నాయి. భూమి అంతా అందరికి చెంది ఉంటే అందరూ సమానంగా లాభాన్ని పొందగల్గేవారు. దేశం పేరుతో, విభజనరేఖలు ఉండేవి కావు. ఒకవేళ వున్నా దానికి కారణము వర్గవాదముగాక, భౌగోళిక, రవాణా సౌకర్యాల కోసము ఉండేది.

ఖనిజతైలం (Mineral Oil) మధ్య ప్రాక్, అరబ్ దేశాలలో

**ఆత్మకు భగవానునికి మధ్యగల సమాగమ బిందువు వద్ద దేవమానవుని జననం**

దొరుకుచున్నది. అందువలన దానిపై ఆధిపత్యము వారికి మాత్రమే ఉన్నది. కానీ భూమి అందరిదీ అగుటచే ఆ సంపదపై స్వామిత్వము అందరికీ చెందాలి. ఆఫ్రికా, అమెరికాలలో ఉపయోగించబడని ఖాళీ ప్రదేశములు చాలా ఎక్కువగా ఉన్నాయి. చైనా, భారతదేశం వంటి జనసంఖ్య ఎక్కువగా గల దేశాలలో తగినంత భూమి లేకపోవుటచే అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ విశ్వమంతా ఒక కుటుంబమైనప్పుడు భూమియావత్తు అందరికీ చెందాలి. భూమినుండి జనించిన ఉత్పత్తి అంతటిలోను సమాన లాభాలు అందరూ పొందాలి. ఒక క్షేత్రానికి చెందినవారు తమ ఆధిపత్యాన్ని అచటగల ఉత్పాదనలమీద చూపించి దానిని తమ గుప్పెట్లో పెట్టుకొనుటకు ప్రయత్నిస్తూండటం వలన అనీతికి బీజారోపణ గావించబడు తోంది. అనీతి యొక్క చాలా పెద్ద లోపము ఏమంటే పెద్దవారు, చిన్నవాళ్ళను మ్రింగేస్తారు. ఈ మానసిక పరిస్థితి ఉన్నంతవరకు చిన్న పెద్ద యుద్ధాలు జరుగుతూనే ఉంటాయి.

ఇంతకుముందు వెనుకటి పుటలలో తెలిపినట్లు దైవీశక్తులు వ్యక్తులను వెనుకకు మరలు, వెనుకకు మరలు అని ఏదోవిధమైన రాజీని కుదర్చటానికి ప్రయత్నిస్తాయి. కానీ ఇపుడు ముందుకొస్తే జాగ్రత్త! అనే ఉద్ఘోషణ ఇరువైపులా ఉచ్ఛైస్వరంలో వినిపిస్తోంది. ఇలాంటి పరిస్థితులలో తమ అస్తిత్వాన్ని పూర్తిగా కోల్పోకుండా ఉండాలనుకునేవారు ఇంగితజ్ఞానాన్ని ఉపయోగించి ధైర్యంగా వెనుకకు మరలవచ్చును. ప్రస్తుత యుద్ధమును నివారించవచ్చు. యుద్ధము సునిశ్చితంగా జరుగదు అనే నా భవిష్యద్వాణి నిజమై తీరుతుంది. గురిపెట్టియున్న ఖండాంతర మిస్సైల్స్ (I.C.B.M)లు ఉపయోగించబడవు. కానీ దీనివల్ల ఏమవుతుంది? యుద్ధమంటే మందుగుండును మాత్రమే ఉపయోగించుట కాదు గదా! నిజమైన యుద్ధము ఆర్థికమైనది. ఈ లోటు నేటి దేశవిభజన రేఖలు ఉన్నంతవరకు పూడ్చబడదు. రేపు కాకపోయినా ఎల్లుండైనా క్రొత్త స్వరూపాలు దాల్చి రకరకాల యుద్ధాలు జరుగుతూనే ఉంటాయి, ఒకవిధంగా నాశనము జరుగకపోతే వేరొకవిధంగా నాశనము జరిగి తీరుతుంది. మరి యుద్ధాల మధ్య విరామం వల్ల ఏమి సమాధానం పొందగల్గుతాము.

ఈనాడు సమస్యలన్నింటికీ జవాబులు విడివిడిగా అప్పుడప్పుడు భాగాలుగా కాకుండా ఒకేసారి లభిస్తుంది. అణుయుద్ధము ఆగిపోవటమేగాక వర్గాలు, రాజనీతిజ్ఞులు, తమతమ సామర్థ్యానుసారము ఆక్రమించుకొన్న దేశవిభజన రేఖలన్నీ చెదిరిపోతాయి.

ఈనాడు ప్రపంచపటములో ఏ దేశం ఎక్కడ కనిపిస్తున్నదో అవేమీ అచ్చట కనపడవు. ఒక 'విశ్వరాష్ట్రము' నిర్ధారించబడి దానికి కావలసిన శాసన, పారిశ్రామిక, రవాణాసౌకర్యాలకు అవసరమయ్యే విభజన జరుగుతుంది.

వినుటకు, ఆలోచించుటకు ఇది అసంభవంగా తోస్తుంది. అమెరికా తన అధీనంలో వున్న భూమిని ఎందుకు వదులు కుంటుంది? రష్యా తన మిత్రమండలిలో వున్న ఇంతమంది సభ్యులను ఎందుకు జారవిడుచుకుంటుంది? చైనా ఆధీనంలో ఉన్న క్షేత్రాన్ని మరల వర్గీకరించటానికి ఎందుకు ఒప్పుకుంటుంది? చమురు ఉత్పాదన గావించే దేశాలు ఇతరులకు వాటిలో ఎందుకు భాగము నిస్తాయి? ఎవరూ స్వేచ్ఛగా ఇందుకోసం ఒప్పుకోకపోవచ్చు. ముఖ్యంగా సమృద్ధిగానున్న సమర్థదేశాలు, ధనహీనదేశాల గోడును ఎందుకు పట్టించుకుంటాయి? వారికి విశ్వపునర్విభజన చేసి వ్యవస్థీకరించడానికి ఒత్తిడిని గొనితెచ్చే సామర్థ్యమేది? ఈనాటి పరిస్థితులలో పైనచెప్పిన పరివర్తన జరగడం అసంభవము అనిపిస్తుంది. కానీ మనిషి తన కాలంలో ఆలోచించినది భవిష్యత్తులో జరిగితీరాలని లేదు. దేశ భౌగోళిక, ఆర్థిక బౌద్ధిక స్థితులలో క్రిందటి సంవత్సరాలలో వచ్చిన మార్పును చూచి ఆశ్చర్యచకితులవ్వాల్సివస్తుంది. మొదటి ప్రపంచయుద్ధము తర్వాత, రెండవ ప్రపంచ యుద్ధము, దాని తర్వాత రాబోయే మూడవ ప్రపంచయుద్ధము మధ్యన వచ్చిన మార్పులు ఆర్థిక, రాజనీతిక దృష్టిలో చూస్తే అద్భుతమైనవి. ఈ మారడం ఆనాటి వ్యక్తులకు చెప్పివుంటే నమ్మి ఉండేవారు కారు. హిట్లరు యొక్క ఉత్థాన-పతనాల మధ్యరోజులలో యూరోపులో వచ్చిన మార్పులు ఎవరూ ఊహించలేనట్టివి.

యుద్ధాల నిరాకరణ ఈసారి ఖచ్చితంగా జరిగితీరుతుంది. అణ్వాయుధాలు, రసాయనిక మారణాయుధాలు ఉపయోగించ కుండా ఉండటమనే పరిస్థితులకు దైవీశక్తులు దిగిరావల్సిన అవసరము లేదు. మనిషి యొక్క స్వంత తెలివితేటలు చాలును. భగవంతుని జోక్యము వలన యుద్ధము ఆగిపోతే సరిపోదు. ఈనాడున్న దేశాల ఎల్లలు మాయమవ్వాలి. దానికి ఆధారభూత కారణాలు కూడ మటుమాయమవ్వాలి. రాబోయే కాలంలో భూమి రూపురేఖలు అలాగే ఉన్నప్పటికీ దానిలో కనిపిస్తున్న అనేక చిన్న - పెద్ద దేశాలు ఉండవు, కనిపించవు. 'ఒకే

**పక్షి ఒక్కొక్క గడ్డి పరకను ప్రోగుచేసి చక్కని గూడును నిర్మిస్తుంది**

విశ్వం-ఒకే రాష్ట్రం' అనే కల్పన ఎప్పటినుండో ఉన్నది. ఈసారి అది కచ్చితంగా కార్యాన్వితమైతీరుతుంది.

ఈనాడు సాధనాలపరంగా, జ్ఞానపరంగా, అనుభవ అభ్యాసదృష్టిపరంగా వెనుకబడ్డవారు అధికసంఖ్యలో వున్నారు. సంపత్తి, బుద్ధిగలవారి సంఖ్య చాలా తక్కువ. పెద్దలు ఆలోచించడం మొదలుపెట్టాలి. సామర్థ్యపరంగా తక్కువ, సంఖ్యాపరంగా ఎక్కువ వున్నవారి బాధ్యతలు కుటుంబంలో తీసుకున్నట్లు తీసుకోవాలి. వారి బలహీనతలను, వివశత్వమును ఉపయోగించుకొనుట అనే అలవాటుపడిన రీతిని పరిత్యజించాలి.

దైవీకార్యాలను చమత్కారాలంటారు. ఘోర అంధకారంలో ఎక్కడినుండో వేడిగోళాన్ని ఆవిర్భవింపచేస్తారు. నిరంతరము చూస్తూ ఉండటం వలన అది ఒక గొప్ప విషయంగా అనిపించదు. చూస్తూ ఉండగానే ఆకాశం మేఘావృతమై, వర్షించి పృథ్విని ముంచెత్తుతుంది. అంతా ఆశ్చర్యకరమైన, సర్వనాశనానికి దారితీసే యుద్ధపరిస్థితులను మళ్ళించగలిగితే దేశాల వర్తమాన ఎల్లలు ఎంత అస్వాభావికమో, అహితకరమో తెలుస్తుంది. పరిస్థితులలో మార్పు ఏ ముహూర్తానికి పెద్దమాంసపు ముద్ద వస్తుందో అనే ఆలోచనలో కాక, మనిషి ఈ భూమిమీద ఆనందంగా ఎక్కువకాలం మనగలగటం ఎలా, అనే ప్రయత్నాలు జరగాలి. నిరంతరము సమస్యల వలయంలో ఉండటం బదులు అందరూ ఒకసారి శాంతచిత్తులై దీర్ఘకాలిక నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఒకటి గుర్తుంచుకోవాలి. ఈసారి ఒక్కొక్క సమస్యకు వేరువేరు పరిష్కారాలు ఆలోచించకుండా అన్ని సమస్యలకు ఒకేసారి పరిష్కార మార్గాలు ఆలోచించాలి.

వ్యక్తి ఖండితంగా ఉండదు. ఒక జాతి, లింగ, వర్ణ గోడల మధ్య ఇరికించలేము. ఈవిధానంలో భూమి ఒక సముదాయం వలన ఆక్రమించబడి ఉండటం వలన అది వారిది అవదు. పాత నిర్ధారణలమీద ఆధారపడి ఉండం. చిర-పురాతనమును చిర-నూతనంగా మార్చవలెను. పృథ్వి ఏర్పడి మానవ వుత్పత్తి జరిగినపుడు దేశములు-జాతి అనే విభజన లేనేలేదు. మనిషి తన వీలు, అవసరాన్ని బట్టి ఎక్కడికైనా వెళ్ళి రాగలిగేవాడు. జీవనోపయోగ పరిస్థితులు ఉన్నచోట స్థిరపడేవాడు. మనిషి అలవాటును 'కూడదీసుకోవడం' వేర్పాటు కాదు. అందువల్ల కుటుంబము, పేట, గ్రామాలు ఏర్పాటు చేసుకొనుట మొదలెట్టాడు. కానీ ఇప్పుడు ఏమి మార్పు వచ్చిందని కలసి మెలసి పంచుకొని తినలేకపోతున్నారు? ఎక్కువ కూడబెట్టినవాడు ఇతరుల ఈర్ష్యకు లోనవుతున్నాడు. అతను ఎక్కువ నష్టపోతాడు. ఎవరు కలవారో, ధనవంతులో వారు పుణ్యాత్ములు, ఈశ్వరుని కృపకు పాత్రులు అనే నానుడి, భావన ఇంక వర్తించదు.

నిజంగా ఇది కష్టసాధ్యమే. యుద్ధం ఆపడంకూడా కష్టమే. యుద్ధం ఆపడం అసంభవమనిపిస్తే ఆ శృంఖలలోనే ప్రపంచము యొక్క క్రొత్త మ్యాప్ నూతన విధానాన్ని కూడా కలుపుకోవాలి. ఇప్పుడైనా వ్యవస్థ జీర్ణ-శీర్ణమైపోయింది. ఎంత బాగు చేయాలన్నా అతికించాలన్నా సాధ్యం కాదు. మొత్తము విధానం లోనే పరిపూర్ణ మార్పు చేయాలి.

శాసనాధ్యక్షులను యుద్ధాలగురించి ఆలోచించకుండా ఉండటానికి నేను బాధ్యులను చేస్తాను. ముందుకేసిన అడుగులను వెనుకకు త్రిప్పమంటాను. కత్తులను తిరిగి ఒరలో పెట్టిస్తాను. అంతేగాక మనీషుల ద్వారా ఈనాటి విశ్వ సంహారణము అనుపయుక్త మని ఘోషణ చేయిస్తాను. చిర పురాతన వ్యవస్థయొక్క చివరిక్షణాలు ఇవి. దానిని భూస్థాపితము చేసి ఈనాటి పరిస్థితులకు అనురూపమైన నూతన నిర్మాణము చేపట్టాలి అని చెప్పిస్తాను. ఒకే ప్రపంచము, ఒకే రాష్ట్రము అనే మాన్యత ఇపుడు ఒక సిద్ధాంతము మాత్రమే గాక, వాస్తవరూపం దాల్చుతుంది. దానికి తగిన రూపకల్పన జరిగి, సంపూర్ణ విశ్వమానవ ఏకత్వము ఏర్పడుతుంది. దీని కొరకు విశ్వ ఆలోచనావిధానంలో ఎంత తీవ్రమైన మార్పులు వస్తాయంటే దానిని తలక్రిందులుగా నున్నదాన్ని త్రిప్పి సరిచేయుట అనవచ్చు.

(నెపోలియన్ బోనాపార్టీ అప్పుడు ఒకవిద్యార్థి. అతను ఉండటానికి ఒక మంగలి ఇంట్లో గది అద్దెకు తీసుకున్నాడు. అతనికి ఒక అందమైన కూతురు వుండేది. ఆమె 'నెపోలియన్'ని తన ఆకర్షణలో పడవేసుకోవాలని అనేక ప్రయత్నాలు చేస్తు ఉండేది. నెపోలియన్ ఉపేక్షించి తన మానాన తను చదువుకునే వాడు. రోజులు గడిచాయి. నెపోలియన్ సేనలో చేరాడు. బాల్యంలో సంయమన జీవితం వలన శారీరక శక్తి, బుద్ధి, కౌశలాలకి కొదవలేదు. అందువల్ల 25 సంవత్సరముల అల్ప ప్రాయంలోనే సేనాపతి అయ్యాడు. ఒకసారి అతను తను చదువుకున్న విద్యాలయానికి వెళ్ళాడు. ఆ యువతిని కూడ కలసి, గుర్తున్నానా? అని అడిగాడు. 'ఆ వట్టి పుస్తకాల పురుగువి' అన్నది. అప్పుడు నెపోలియన్ అన్నాడు, ' నిజమే నీ ఆకర్షణకు లోనైవుంటే ఈనాడు సేనాపతిగా నీ ముందు ఉండేవాడిని కాదు.'

**అతి ఉచ్ఛస్థితిలో పనిచేయుటకు ఏకాంత, శాంత, సత్వగుణ ప్రధానమైన వాతావరణం కావాలి**

## కర్మకాండ ఎందుకు? ఎలా?-10

# గాయత్రీ సాధనా విధానము-4

*(గత సంచిక తరువాయి భాగము...)*

**తపస్సు యొక్క నాలుగు స్తంభములు:** తపస్సునకు అంతర్గతముగా నాలుగువిధములైన సంయమములను అవలంభించవలసి ఉంటుంది. అవి-అర్థసంయమనము, సమయ సంయమనము, ఆలోచనాసంయమనము మరియు ఇంద్రియ సంయమనము. ఇవి తపస్సు యొక్క నాలుగు స్తంభములు.

**అర్థసంయమనము:** అనగా ఏమిటి? ధనార్జన చేయుట ఎలాగో అందరికి తెలుసు. కానీ ఖర్చుచెయ్యటమే రాదు. ఒక బిచ్చగాడు కూడా తగుమాత్రముగా ధనోపార్జన గావిస్తాడు. అనేకమంది మరణకాలమందు పెద్ద మొత్తములో ధనమును కూడబెట్టి దాచిపెట్టి వెళ్ళిపోతారు. ఒకరు శ్రమించి సంపాదిస్తారు, మరొకరు సునాయాసముగా ఆర్జిస్తారు. కానీ ఆ ధనమును సదుపయోగము చెయ్యటమనేదాన్ని తప్పకుండా ప్రతివొక్కరూ నేర్చుకోవల్సినదే! దుష్కర్మల నుండి కాపాడుకునేందుకు ఆవశ్యకమైనది అర్థసంయమనము! లోభము మరియు లాలస (తీవ్ర-ఇచ్ఛ) అనేవి ఎవ్వరికి ఎప్పుడూ నెరవేరవు. దుర్వ్యసనములకు ఏ హద్దూ ఉండదు. అవి రకరకములుగా మనస్సును ఆశపెడుతూ, ఊరిస్తూ ఉంటాయి. వాటినుండి తప్పించుకున్నప్పుడే సుఖమయ జీవనమును గడుపగలుగుతాము. అంతేకాక వాటినుండి రక్షించుకునే ఉపాయమే అర్థసంయమనము! నీతి-నిజాయితీలతో ఇబ్బడి ముబ్బడిగా ధనార్జన చెయ్యండి (ఇంకా ఇంకా ఆర్జించండి), కానీ ఆ ధనమును సమాజ-ధనముగా భావించండి. ఎంత ధనము మీ వద్దకు చేరుతుందో అంతే స్థాయిలో సమాజం కూడా ఎంతగానో వృద్ధి చెందుతుంది. అందుకే పెద్దలు 'వంద చేతులతో సంపాదించు-వెయ్యి చేతులతో పంచు' అని అంటారు. ఐతే ఎక్కడ వితరణ చెయ్యాలి? సమాజహితము కొరకు వెచ్చించాలి తప్ప దుర్వ్యసనములలో మనో వాంఛితముల పూర్తి కొరకు వెచ్చించరాదు. మత్తుమందులు, జూదము, ఫ్యాషన్, పరస్త్రీ మున్నగువాని నుండి దూరముగా ఉంటూ; 'సాదా జీవనము-ఉన్నత ఆలోచనలు' అనే సిద్ధాంతమును పాటిస్తూ ముందుకు సాగండి!!

**సమయసంయమనము రెండవది:** ప్రతివ్యక్తి కాల-విభజన చేసుకుని పనులను నిర్వర్తించవలెను. తపస్సునకు ఇది మూల సిద్ధాంతము. ఆచార్యవినోబాభావేగారు సమయము విలువను గుర్తించి క్షణక్షణమును సద్వినియోగము చేసుకున్నందువల్లనే ఆయన ప్రపంచములోని 14 భాషలను నేర్చుకోగలిగారు. ఆయన ఒక్క నిమిషమును కూడా వృథా చెయ్యలేదు. మహాపురుషులుగా రాణించినవారంతా తమ జీవితమును కాలము ద్వారా నియంత్రించినారు. రావణుడు కాలమును తన జుట్టుతో బంధించివేశాడని అంటారు. అలా చేయగలిగాడు కనుకనే అతను బంగారులంకను నిర్మించగలిగాడు. భగవంతుడు అందరికి కచ్చితముగా 24 గంటల సమయమును ఇచ్చాడు. ఒక్కొక్క క్షణమును సరైన రీతిలో ఉపయోగించుకోండి! సోమరితనము, అహంకారము (భ్రమ), గొప్పలు కొట్టడము వంటి పనికిమాలినవాటిలో సమయమును వృథా చెయ్యకుండా వున్నట్లయితే ఎంత సమయము ఆదా అవుతుందో నీవు చూడగలుగుతావు. ఆ కాలమును ఇతర రచనాత్మక కార్యములలో వెచ్చించినట్లయితే నీకు ఉన్నతీ చేకూరుతుంది; సమాజమునకు మేలూ ఒనగూడుతుంది. శ్రేష్ఠజీవనము కొరకు సమయ-సదుపయోగము కూడా తపస్సే! నా స్వీయ-జీవితములో చేతికందిన ఉపలబ్ధులన్నీ కూడా సమయ-సంయమనము యొక్క ప్రతిఫలములే!

**ఆలోచనలసంయమనము - మూడవది:** ఆలోచనల శక్తి అన్నింటి కంటే పెద్ద శక్తి. 'ఎవరు ఎలా ఆలోచిస్తారో మరియు ఆచరిస్తారో వారు అలానే తయారవుతారు' అన్నది వేద సందేశము. మహాత్ముడుగా మారాలని ఆలోచించే వ్యక్తి ఒకనాడు తప్పక మహాత్ముడై తీరుతాడు. దృఢసంకల్పమున్నచో అనుకున్నదానికొరకు ప్రయత్నమూ సాగుతుంది మరియు భవిష్యత్కాలములో అది ఫలించి తీరుతుంది. నికృష్టమైన భావనలున్నచోట ప్రయత్నము కూడా ఆ దిశలోనే సాగుతుంది మరియు దాని ఫలితము కూడా నికృష్టముగానే ఉంటుంది.

**చింతామణి స్పర్శతో ఇనుము బంగారమవుతుంది**

ఈనాడు జరుగుతున్నది కూడా ఇదే. ప్రజల భావనలు (ఆలోచనలు) నికృష్టమైపోతూ ఉన్నాయి. ఆసురీప్రవృత్తులు దురాలోచనల మాయాజాలపు ఉచ్చులో చిక్కుకుపోతున్నాయి మరియు వ్యక్తి తెలిసో తెలియకో దానిలో పీకలలోతు కూరుకు పోతూ ఉన్నాడు. ఈ జంజాటపు చిక్కు నుండి బయటపడటానికి ఆలోచనాసంయమము ఎంతగానో అవసరము! సదాలోచనలు కలిగి ఉండాలి. సదాలోచనల కొరకు నిరంతరము స్వాధ్యాయ మును అభ్యసించుట తప్పనిసరి! దీనివలన ఆలోచనలలో మార్పు సంభవిస్తుంది. మనస్సును కూడా ఖాళీగా ఉండనివ్వ కండి. ఖాళీ బుఱ్ఱ దెయ్యాల కోట అని సామెత. ఖాళీ సమయము దొరికినప్పుడల్లా మనస్సును ఆత్మచింతనలో నిమగ్నము చెయ్యండి. చెడు ఆలోచనలను రానివ్వకండి. వాటిని బలవంతముగా బయటికి తరిమికొట్టండి. మీ ఆలోచనల దిశాధారను ఊర్ధ్వగామిని చేసేందుకు సదా ప్రయత్నము చేస్తూ ఉండండి.

**తపస్సు యొక్క నాల్గవస్తంభము ఇంద్రియసంయమనము:** మన పంచేంద్రియములు ఈశ్వరుని యొక్క అమూల్య వరదానము! అవి మనకు అన్ని చేతులా సహాయము నందిస్తూ వుంటాయి. అవి గాఢమిత్రుల వంటివి. అదే సమయములో అవి చంచల మైనవి కూడా. అసంయమనము ఆవరించినచో మనకు ఘోర శత్రువులుగా, పక్కలో పాము వలె ప్రవర్తిస్తూవుంటాయి. రుచి-దృష్టి అనగా నాలుక-కళ్ళు అనే ఇంద్రియములైతే మిగిలిన వాటన్నింటికన్నా మరింత చంచలమైనవి. మన ఆరోగ్యము మరియు స్వభావము (ఆచరణ) భ్రష్టుపట్టేందుకు ఇవి మూల కారణముగా నిలుస్తాయి. మన ఇంద్రియములను సంయ మించుట చేతనే మన లోపల ప్రసుప్తముగా పడియున్న దివ్య శక్తులు జాగృతమౌతాయి. అప్పుడే మనము నరుని నుండి నారాయణునిగా; మనిషి నుండి మహామానవునిగా మారి అగ్రసరులమవ్వగలము. ఈ ఇంద్రియములను సంయమింప జేసేందుకు ఉపవాసవ్రతము, మౌనము ఇత్యాది పలు విధానములను మేము వివరించి ఉన్నాము.

ఈ నాలుగు తపస్సులు నాలుగు స్తంభములు. వీటిమీదనే ఆత్మవికాస భవనము నిలబడుతుంది. ఒకవేళ ఈ స్తంభములు బలహీనపడినచో అప్పుడు భవనము నేలమట్టమవ్వవలసినదే! ఈరకమైన తపస్సులు చేయుట కొరకు సమతాభావము ఎక్కడుంది? ఒకవేళ ఎంతో నేర్పుతో కనుక ఈ నాలుగు తపస్సులను ఆచరించినచో ఇంతకుముందు నిరర్థకమైన కార్యములలో వృథాగా నష్టమైపోయే సమయము ఇప్పుడు అందుకు విరుద్ధముగా ఆ సమయము మిగులుతుంది.

ఈ ప్రజ్ఞాయోగసాధన వర్తమాన సమయము యొక్క గొప్ప ఆవశ్యకత! ఈనాటి పరిస్థితులకు అనుగుణ్యమైన శాశ్వత సాధన ఇది. సర్వసులభమైనది మరియు సర్వోపయోగమైనది. దానితో ఆత్మకళ్యాణము మరియు లోకమంగళము అనే రెండు లక్ష్యములు నెరవేరగలవు. ఇది యుగసంధి సమయము. యుగసంధులు మళ్ళీమళ్ళీ రావు. శతాబ్ది యొక్క పరివర్తనమే గాక సహస్రాబ్ది యొక్క పరివర్తన జరుగుతూ ఉన్నది. యుగము మారబోతున్నది. రఘుకులనందనుడు అసురత్వమును అంత మొందించి రామరాజ్యమును స్థాపించినాడు. శ్రీరామ రాజ్యమును స్థాపించవల్సిన సమయము మళ్ళీ ఆసన్నమైనది. అదే రీతిలో శ్రీకృష్ణభగవానుడు మహాభారత సూత్రసంచాలన చేసి యుగ పరివర్తన కావించాడు. బుద్ధభగవానుడు సమాజములో ఆమూలాగ్రముగా పరివర్తనామార్గమును ప్రశస్తము చేశాడు. అటువంటి యుగసంధికాలములో జన్మించిన మనము అదృష్ట వంతులము! నవయుగమునకు స్వాగతమిచ్చే చక్కని అవకాశము మనకు లభిస్తున్నది. సమయము యొక్క గొప్ప తనమును గుర్తించినవారు ఆ అవకాశమును చేజార్చుకోరు!!

ప్రబల ఇచ్ఛాశక్తే ప్రపంచములోని సఫలతలన్నింటికీ మూలమంత్రము. దీని బలమాధారముగానే విద్య, సంపత్తి మరియు సాధనముల ఉపార్జన చేయటం జరుగుతుంది. ఆధ్యాత్మిక తపస్సులు మరియు సాధనలు దీనిమీదనే ఆధారపడి నిలుస్తాయి. ఖాళీచేత్తో ప్రపంచములోకి వచ్చిన మనిషి వైభవ-సంపన్నుడు మరియు ఐశ్వర్యవంతుడు అయ్యి ప్రపంచమును ఆశ్చర్యమునకు లోనుగావించే దివ్యమైన ఆధారమిదే! జీవితములో ఉన్నతి మరియు సఫలతను ఆకాంక్షించే ముందు తమ ఇచ్ఛాశక్తిని ప్రబలము, ప్రఖరము కావించుకునే మనుష్యులు ఎన్నడూ అపజయము పాలుకారు, నిరాశచెందరు. వారు సర్వేసర్వత్రా, ఎల్లవేళ్ళలా విజయమును కైవశము చేసుకుంటారు.

*(సశేషం)*

*- అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*

**చందన వృక్షం వద్దనున్న గడ్డి సుగంధపూరితమవుతుంది**

పరమపూజ్య గురుదేవుల అమృత వచనాలు - 7

# హంసలా తయారుకండి

మీరు ఇచ్చట గాయత్రీమాత ఉపాసన విధివిధానాల గురించి శిక్షణను పొందుచున్నారు. గాయత్రీ ఉపాసనలో కూడా నిమగ్నం కావచ్చు! గాయత్రీమాత ఏ వాహనంపై సవారి చేస్తున్నది మీరు బహుశ మర్చిపోయి ఉండవచ్చు! గాయత్రీమాతను తమ హృదయాంతరంగం గావించుకొని తన్మయత్వంతో నర్తిస్తూ ఉంటారు! గాయత్రీమాత రూపాన్ని మీరు నిత్యం ధ్యానిస్తూ ఉంటారా? గాయత్రీమాత చిత్తరువును దర్శిస్తున్నచో ఆమె వాహనాన్ని మీరు హంసరూపంలో దర్శింప గలరు! గాయత్రీమాత హంసపై సవారి చేస్తుంది! దీనిని మీరు అర్థం చేసికొనజాలకపోవచ్చు! ఏలనన శరీర ధారుల అంతా ఈ ప్రపంచంలో పశువులపైన, జంతువులపైన స్వారీ చేయగలరు, కాని పక్షులపై స్వారీ చేయజాలరు. గుర్రంపై గాడిదపైన ఏనుగుపైన, ఒంటెపైన దున్నపోతుపైన కూర్చొనగలరు! మీ కన్నా తక్కువ బరువున్న పక్షిపై ఏ రీతిగా కూర్చొని సవారి చేయగలరు?

ఇది ఒక అలంకారిక వర్ణన! హంస అని ఎవరిని పిలుస్తారంటే, ఎవరు ఉచితానుచిత విచక్షణాజ్ఞానాన్ని కలిగి ఉండెదరో, అట్టివానిని హంసతో పోల్చెదరు! కావున ప్రజలు నిష్పక్ష పాతంగా అచ్చటి విషయాలను లేక స్థితిని దర్శించ గల్గాలి. అప్పుడు వాస్తవము లేక సత్యమేమిటో అవగతమవు తుంది. ప్రజలు తప్పు చేస్తే మీరేమి చేయగలరు? నేటి సమాజంలో తప్పులు చేయుట సర్వసాధారణమైంది! మీరు నీటి వరవడిలో ప్రవాహానికి అనుగుణ్యంగా నడుస్తారా? ఇదేనా సమర్థవంతుడు చేసేది? అట్లే గాలిలో తేలియాడుతూ గాలి వాటంగా వెళ్ళే ఆకుల్లా మీరు సమాజగాలిలో వెళ్ళుట సమర్థవంతులపనికాదు? దీనికి భిన్నంగా మీరు బలశాలురుగా, ప్రతిభాశాలురుగా తయారుకావాలి! మీ మార్గాన్ని మీరే స్వయంగా నిర్ణయం చేసికొని మీ లక్ష్యాలను మీరే నిర్దేశించుకోండి! మీ మార్గంలో మీరు నడిచేవేళ మీకు కావలసిన ధైర్యసాహసాలను సహాయ సహకారాలను మీరే ఒనగూర్చుకోవాలి. మీకు చెందిన వ్యవహారానలన్నింటా మీరే నిర్ణయం తీసికోవాలి!

నిజాయితీ మరియు భగవంతుడు రెండూ ఎట్టివనిన, వీనిసహాయంతో ఉన్నతి నుండి మరింత ఉన్నతికి ఎదగగలం. సర్వ సాధారణంగా సమాజంలో తప్పులు జరుగుతూ ఉంటాయి! జనులు సర్వసాధారణంగా తమను తాము శరీరంగా భావించుకొని, దానిని సంతోషంగా ఉంచుటకై చెడు పనులు చేస్తూ ఉంటారు.

ఇట్టి మూర్ఖులకు వారు చేసెడి అకృత్యాలు నేడు లాభసాటిగానే కనిపిస్తూఉంటాయి. కాని మున్ముందు జరుగబోయెడి నష్టము వీరికి ఎలా కన్పిస్తుంది? సమాజంలో ఉన్న చెడుప్రవృత్తులలో విశేషత ఏమి? నేటిలాభము రేపటి నష్టము! మీరు కూడా ఇట్టి పనులు చేయనిచో మీరు ఈ మార్గం నుండి తప్పుకోండి! అలా తప్పుకొని మీరు ధైర్యంగా, ఒంటరిగానైనా నిలబడి నూతన ధైర్య సాహసాలతో ఆలోచించుట ప్రారంభించి ఉచితానుచితాలను విశ్లేషించండి. ఈ రీతిగా మీరు నడచుకొన్నచో మిమ్ముల జ్ఞానవంతులని చెప్పెదను. జ్ఞానవానులకు మీరు మార్గదర్శకులుగా నిలచెదరు.

భగవాన్ బుద్ధుని పేరు విన్నారా? ఆయనలోగల విశేషత ఏమి? ఆయనకు ఎట్టి వరదానాలు లభించాయి? ఎట్టి విశేష సంపదలు లభించాయి! బోధివృక్షం క్రింద కూర్చొని తపస్సు చేయుటవలన ఆయనకు ఒక విశిష్ట వస్తువు లభించింది దాని పేరే వివేకము. దూరం నుండి మాటలను అర్థం చేసికొనగల్గెడి శక్తి లభించింది. ఆయన చెప్పారు యావత్ ప్రపంచం నుండి మనము ప్రభావం చెందవలసి పనిలేదు. మనం ఇతరుల నుండి ప్రభావితం కావలసినన పనిలేదు! ఇతరులను మనం ప్రభావితం చేయాలి! ఇతరుల వివేకాన్ని మనం గౌరవించాలి! జీవన సంపదల ఉపయోగించుకొనే మార్గంలో అధికశాతం ప్రజలు తప్పుమార్గంలో ఉన్నారు.

బుద్ధ భగవానుడు సమాజంలోని జనుల జీవనవిధానం నుండి తనను తాను వేరుగా చేసికొని ఒంటరిగానిలచి, జనులపై నిలిపిన తన దృష్టిని మార్చుకొన్నాడు. కన్నులు మూసుకొని అంతర్ముఖుడై తనను తాను లోతుగా నిశితంగా పరిశీలించ సాగాడు. తన కర్తవ్యాన్ని గుర్తించాడు. తన భవిష్యత్తును దర్శించాడు. తన బాధ్యతల గుర్తించాడు. తనకు తాను దిశా నిర్దేశం గావించుకొన్నాడు. పై వాని ఆధారంగా ఒక సామాన్య రాకుమారుడైన సిద్ధార్థుడు తగిన సామర్థ్యాన్ని సంతరించుకొని భగవాన్ బుద్ధునిలా రూపాంతరం చెందాడు.

**స్వాతి వాన చినుకు ముత్యపు చిప్పలో పడినచో ముత్యమవుతుంది**

ఆ కాలంలో ఏమి జరుగుచున్నది అని ఆయన కొంచెం కూడా ఆలోచించలేదు. ఆయన ఇది చెప్పుటలో గల వివేకం ఏమిటి? ఆయన తన ఆలోచనలనే అప్పటి జనులతో చెప్పారు. యజ్ఞాలలో హింస జరుగుచున్నదా? లేదా? మేము హింసకు ఒడిగట్టము. యజ్ఞ విధివిధానాల గురించి వేదాలలో వ్రాయబడి ఉంది. భగవాన్ బుద్ధునికి వేదాల గురించి అవగాహన లేదు. అందువలన ఆయన ఏమి చెప్పారంటే, హింస చేయుట గురించి "వేదాలలో వ్రాసి ఉన్నచో వేదాలను మీరు గౌరవించే పనిలేదు". అప్పుడు ప్రజలన్నారు. "వేదాలను భగవంతుడు తయారు చేశాడు." అప్పుడు బుద్ధుడు బదులిస్తూ "నిజంగా భగవంతుడు అటువంటి వేదాలను తయారు చేసినచో వానిలో వైదిక సిద్ధాంతాలను పాటించలేదని తెలుసుకోండి! ఇదే నిజమైనచో అట్టి భగవంతుని గౌరవించుటను తిరస్కరించండి." అన్నారు దీని అర్థము భగవంతుడు వివేకం లేని వివేకహీనుడు కాదు. బుద్ధుడు అనే పదానికి అర్థము "వివేకము" వాస్తవికతకు ప్రతీక. వాస్తవాన్ని బుద్ధుడు అంగీకరించాడు మరియు ఏదైతే వాస్తవమో, సత్యమో, మేము దానినే గౌర విస్తామని విస్పష్టంగా ప్రకటించారు. దీనినే ఆత్మజ్ఞానమన్నారు. దీనినే బ్రహ్మ విద్య అని పిలచారు. దీనినే ప్రజ్ఞ అని, మరియు ఋతుంభరా అని కూడా పిలచారు.

దీనినే మీకు నివేదించుచున్నాను. గాయత్రీమాత యొక్క మహత్తు మీకు బోధపడినచో, ఆమె వాహనంగా మిమ్ముల మసలుకొనుట ప్రారంభించండి! ఆమె వాహనం రెండింటికి ప్రసిద్ధి. ఒకటి పాలను నీటిని ఒక దానినుండి మరియొకదానిని వేరు చేయగలదు. అట్లే పాలలోని నీటిని కూడా వేరుచేస్తుంది. ఈ ప్రపంచంలో ఏవైతే కలిసి ఉన్నాయో అవి గజిబిజిగా ఉన్నాయి. అవంతా బెల్లం-పేడాలా కలసి ఉన్నాయి. ఎక్కడైనా సత్యము మెరుపు కన్పిస్తూ ఉంటే అచ్చట అసత్యము మరియు అపనమ్మకము చాలా బలీయంగా చోటుచేసికొని ఉంటాయి. మీరు దీనికి భిన్నంగా మరోరీతిలో ఎలా చేయగలరు. మీ యొక్క విచక్షణ లేక వివేకశీలత ఆధారంగా సాధ్యమైనంతగా రెండింటిని విడదీయండి! రాజహంస గురించి ఇలా చెప్పారు- "ఈ రాజహంస ముత్యాన్ని మాత్రమే తింటుంది. లేనిచో మరణించుటకైనా సిద్ధపడుతుంది. అంతేకాని తన లక్షణాన్ని నిష్ఠను విడచి పెట్టదు! ఇదే రీతిలో మహాత్ములు మరణించుటకు సిద్ధపడతారే కాని తమ నిష్ఠను, సిద్ధాంతాలకు జీవితంలో రాజీపడరు."

నీవు నిజాయితీపరుని కన్నా తక్కువేమికాదు! వివేకంతో ఈ ప్రపంచంలో జీవించజాలనప్పుడు అట్టి ప్రపంచంలో జీవించుట వలన లాభమేమి? మీరు జీవించవద్దు! జీవించవద్దు అంటే నా ఉద్దేశ్యము పేదవానిలా జీవించండి అని. అవసరమైన వేళ సత్యనిష్ఠుడవై నిరుపేదగా జీవించండి. మీ సిద్ధాంతాల సాధనకై, అమలుకై కష్టంతో కూడిన జీవితాన్ని జీవించండి. దీని ద్వారా ఉన్నతులుగా, ఎదగగలరు. నిరుపేదగా జీవించుట తప్పులేదు, రాజహంసలా కష్టాలతో అనేకులు కాపురం చేస్తున్నారు! దీనివలన వారి సంతానం నష్టపోలేదు. ఎవ్వరిపైన కష్టాలు వచ్చిపడలేదు! రోగపీడితులై మరణించలేదు! కారాగారాలకు వెళ్ళలేదు. ఇట్టి కష్టాలలో కూడా తమ నిత్య జీవితాలను కొనసాగిస్తూ లక్ష్యసాధనల దిశగా సాగే వారినే సాహసవంతులు అనెదరు. మీరు మీ సత్యనిష్ఠ యొక్క బలంతో, మీ నిజాయితీ బలంతో మరియు దానగుణశీలబలంతో, మీ కష్టాలను మీరు అధిగమించాలి. సత్యం యొక్క ముసుగు కప్పుకొని అత్యధికులు తమ మోసపూరిత వ్యవహారాలను ఈ సమాజంలో నిర్వహించుకొనుచున్నారు. నేటి సమాజస్థితి ఇది! మీరు దీనికి భిన్నంగా వ్యవహరించండి. రాజహంసలా మిమ్ముల మీరు తీర్చిదిద్దుకొనుటకై ప్రయత్నించండి.

*- అనువాదం: ఎ. వేణుగోపాలరెడ్డి*
*హిందీమూలం: పండిత శ్రీరామశర్మ ఆచార్య*

## పండుగలు

**మార్చి 2016**

| | |
|---|---|
| 04-03-2016 | స్వామి దయానంద సరస్వతి జయంతి |
| 07-03-2016 | మహాశివరాత్రి |
| 10-03-2016 | శ్రీరామకృష్ణ పరమహంస జయంతి |
| 23-03-2016 | హోలి పూర్ణిమ |

**ఏప్రిల్ 2016**

| | |
|---|---|
| 03-04-2016 | స్వామి అయ్యప్ప జయంతి |
| 08-04-2016 | ఉగాది |
| 11-04-2016 | శ్రీపంచమి, మత్స్య జయంతి |
| 14-04-2016 | అంబేద్కర్ జయంతి |
| 15-04-2016 | శ్రీరామనవమి |
| 19-04-2016 | మహావీర్ జయంతి |
| 22-04-2016 | హనుమాన్ జయంతి |

**ఒక వ్యక్తి మేధాశక్తి అతని స్వభావంలో దృక్పథంలో, ప్రవర్తనలో ప్రతిబింబిస్తుంది**

వైజ్ఞానిక ఆధ్యాత్మిక

# కనిపించేదంతా సత్యమేనా?

మనం చూసేదంతా, అనుభవంలోనికి వచ్చేదంతా సత్యమేనా? అవుననే సమాధానం వస్తుంది. కానీ అది ఎంత వరకు సత్యం? ఎదురుగా ఉన్నదానిని, కనిపిస్తున్నదానిని అసత్యం అనడానికి కారణం ఉండాలి. మనం మన మీద మన ఇంద్రియాల మీద, మన అనుభూతుల మీద విశ్వాసం కలిగి ఉంటాము. అందువలన కనిపిస్తున్న పరిస్థితులే సత్యం అని అనుకుంటాము. అయినప్పటికీ కొంచం లోతుగా ఆలోచిస్తే ఇంద్రియములపై ఆధారపడిన అనుభవాలు, నిర్ణయాలు అపూర్వ మైనవిగా, లోపభూయిష్టమైనవిగా దాదాపు అసత్యములుగా తెలుసుకుంటాము.

అందువలన మనుషులు ఇంద్రియముల ద్వారా అనుభవం లోనికి వచ్చేవాటిని సత్యములుగా భావించరు. తత్వదృష్టిని అలవరచుకోవాలని చెప్తారు. కనిపించేదంతా సత్యమని నమ్మితే చాలాసార్లు దుఃఖములు కలుగుతాయి. ఈ సందర్భంలో మృగ మరీచిక ఉదాహరణ చాల పూరాతనమైనది, ఎడారులలో నీరు లేకపోయినా రాత్రుల వెన్నెలలో నీటిలో నిండిన చెరువులు కనిపిస్తుంటాయి. దప్పికతో ఉన్న జంతువులు, తమ దాహాన్ని తీర్చుకునేందుకు వెళ్ళి తమ భ్రమతో పశ్చాత్తాప పడి నిరాశతో తిరిగి వెళ్తాయి. ఇంద్ర ధనస్సు కనిపిస్తుంటుంది. కానీ పట్టుకో బోతే ఏమి దొరకదు. నీటిబిందులపై సూర్య కిరణముల మెరుపే కంటిపై ఒక ప్రత్యేకమైన రీతిలో పడుతుంది. అందువలన అలా కనిపిస్తుంది కానీ అక్కడ కనిపించే ఇంద్రధనుస్సుకు భౌతిక అస్తిత్వం ఏమిలేదు.

సినిమాయే తీసుకోండి. సినిమా తెరపై నడుస్తూ మాట్లాడుతూ, ఏడుస్తూ నవ్వుతూ కనిపించే బొమ్మలు కనిపిస్తాయి. అసంభవమైన మ్యాజిక్ వంటి చిత్రం మనకు గోచరిస్తుంది. సినిమా తెరపై కనిపించేదంతా సత్యమేనా? సెకండుకు 24 చిత్రాలు (ఫ్రేమ్స్) చొప్పున్న తిరుగుతున్న వేరువేరు చిత్రాలు. కానీ అది మన కన్నులు పట్టుకోగలిగే పరిధిలో లేనందువలన దృష్టి భ్రమ ఏర్పడుతుంది. స్థిరమైన చిత్రాలు తిరుగుతున్నాయని తెలియవు. వేరువేరు చోట్ల ఉన్న లౌడ్ స్పీకర్లలో మాటలు వినిపిస్తుంటాయి. చిత్రాలు తెరపై కనిపిస్తుంటాయి. కానీ మన కళ్ళు చెవులు మోసపోయి తెరమీద కనిపించే వారినుండి మాటలు వస్తున్నాయని, పాటలు పాడుతున్నారని భావిస్తాయి.

స్యూర్యోదయ సూర్యాస్తమయ కాలములో ఆకాశంలో రంగురంగుల వాతావరణం కనిపిస్తుంది ఇది యదార్థమేనా? వస్తుతః అక్కడ ఏ రంగులు ఉండవు, ప్రకాశకిరణములలో కలుగుతున్న మార్పు కన్నులపై చూపించే ప్రభావం అది ఆకాశం నీలంగా కనిపిస్తుంది. కానీ ఆకాశానికి ఏ రంగు లేదని, ఆకాశంలో ఉన్న ధూళికణముల వలన ఆకాశం నీలం రంగుగా కనిపిస్తుందని శాస్త్రజ్ఞులు చెప్తారు. ఆకాశం ఉన్నందున మన కన్నులు చెప్తుంటాయి. మస్తిష్కాన్ని భ్రమలో పడవేస్తాయి.

నీటిలోపల అగణిత జీవరాశులు (బ్యాక్టీరియా) ఉంటాయి. కానీ వాటిని కంటితో చూడటం సంభవం కాదు. మైక్రోస్కోప్ సహాయంతో వాటిని చూడవచ్చు. ఆకాశంలో మనకు కంటికి కనిపించే నక్షత్రాల కన్నా కంటికి కనిపించని అనేక నక్షత్రాలు ఉన్నాయి. వాటిని టెలిస్కోప్ ద్వారా చూడవచ్చు, చెప్పదలచు కున్నది ఏమిటంటే కంటికి కనిపించని సత్యాలు కూడా ఉంటాయని.

పరమాణువులను చూడటం కంటితోనే కాదు యంత్రముల ద్వారా కూడా చూడటం సాధ్యం కాదు. పదార్థములను బాగా అధ్యయనం చేసి వాటిలోని ఇతర చిన్నచిన్న కణముల స్వరూపం నిర్ధారించారు. ఈ అణుస్వరూప నిర్ధారణలో అనేక ఉపకరణలు ఉపయోగపడ్డాయి. కానీ అంతకన్నా ఎక్కువ గణితంపై ఆధారపడి అణుస్వరూపాన్ని ఊహించారు, నిర్ధారించారు.

యదార్థత తెలుసుకోవడానికి ఉన్నటువంటి ఆధారాలను విస్తృతం చేసుకోవాలి. ఇంద్రియాలతో లభించిన జ్ఞానమే అంతా అని అనుకుంటే అది తప్పు అవుతుంది.

మనకు తెలిసినవి, మనం నమ్మినవి, సత్యములుగా భావించివాటిని పూర్ణ సత్యము అనే గీటురాయి మీద చూసి నప్పుడు ఇవన్నీ భ్రమగా కనిపిస్తాయి. మరి అలాంటప్పుడు అసలైన సత్యమును ప్రాప్తించునేదెలా? ఈ చిక్కుప్రశ్నకు జవాబు అంత తేలిక కాదు.

**ప్రజా మానసమును దృశ్యముగను, అదృశ్యముగను ప్రభావితం చేయగలరు మహాపురుషులు**

వస్తువుల బరువు ఆధారంగా వ్యాపారాలు చేస్తుంటారు. తూనిక అనేది లేకుండా వ్యాపారం జరగదు. కానీ బరువు అనే దాన్ని గురించి మనం అనుకునేది సత్యమా? నిజం చెప్పాలంటే బరువు అనే దానికి అస్తిత్వం లేదు. పృథ్వీ యొక్క ఆకర్షణ శక్తి యొక్క ప్రభావం ఏ వస్తువు మీద ఎంత పడుతుందో, దానిని ఆపడానికి ఎంత శక్తి ఉపయోగించాలో అది ఆ వస్తువు యొక్క బరువు అవుతుంది. పృథ్వీ మీద ఒక వస్తువు బరువు 20 కిలోగ్రాములు ఉంటే దానిని పృథ్వీ పైన $3^{1}/_{2}$ మైళ్ళు (1 మైలు = 1.61 కి. మీ) ఆకాశంలోకి తీసుకెళ్ళి తూచినప్పుడు 10 కిలోగ్రాముల బరువు ఉంటుంది. ఇలా ఆకాశంలోకి పైకి వెళ్తున్న కొద్ది బరువు తగ్గుతుంది, తేలిక అవుతుంది. పృథ్వీచంద్రుని మధ్య ఒక చోట ఉన్నది. అక్కడికి వెళ్తే వస్తువు యొక్క బరువు ఏమి ఉండదు. అక్కడ ఒక పెద్ద విశాలమైన పర్వతాన్ని తీసుకెళ్ళి పెట్టినా ఏమి బరువు ఉండదు. ఇతర గ్రహముల గురుత్వాకర్షణ శక్తి వేరు వేరు ఉండటం వలన అక్కడ చూసిన బరువులు వేరువేరుగా ఉంటాయి. అందువలన బరువు అనేది ఒక సాపేక్షము (relative)

మనం గమనించవలసిన ఇంకొక అంశం "వేగము". బరువువలె ఇది కూడా మహత్త్వం కల అంశం. ఒక ప్రదేశం నుంచి ఇంకొక ప్రదేశానికి వివిధ పద్ధతుల ద్వారా వెళ్ళే సమయం బట్టి వేగం నిర్ధారించబడుతుంది. కానీ మనం అనుకునే వేగం గురించి సత్యం అనే గీటురాయి మీద చూద్దాం. మనం ఒక కుర్చీలో కూర్చుని ఏదో వ్రాసుకుంటున్నాం. కుర్చీ స్థిరంగా ఉన్నది కదలడం లేదు. కానీ మనం కుర్చీతో సహా గంటకు వెయ్యి మైళ్ళవేగంతో ఎగిరిపోతున్నాము. కానీ అది మన ఎరుకలోనికి రావడం లేదు. అది పృథ్వీ యొక్క వేగము పృథ్వీమీద మనం ఉన్నందువలన మనం కూడా అదే వేగంతో వెళ్తున్నాము. కానీ పృథ్వీ యొక్క వేగము మన ఇంద్రియముల పరిధిలోనికి రాదు. అందువలన మనం స్థిరంగా ఉన్నట్లు భావిస్తుంటాము. పృథ్వీ తన చుట్టూ తాను తిరుగుతుంటుంది. అందువలన ప్రస్తుతమున్న స్థలానికి 24 గంటల తరువాత మాత్రమే వస్తుంది. అంతేకాదు, పృథ్వీ సూర్యుని చుట్టూ గంటకు 660000 మైళ్ళ వేగంతో పరిభ్రమిస్తున్నది. ఈ అంశం కూడా మన ఇంద్రియాల పరిధిలోనికి రాదు. ఇక మన సూర్యుడు తన గ్రహ పరివారంతో ఒక మహా సూర్యుని పరిక్రమ చేస్తున్నది. ఆ మహాసూర్యుడు ఎవరి పరిక్రమ చేస్తున్నాడో ఊహకు అందని విషయము.

సమయం లోకవ్యవహారాలలో చాల ముఖ్యమైనది. గంటలు నిమిషాల లెక్కతో ఆఫీసులు తెరుస్తుంటారు, మూస్తుంటారు. ఇలాగే సమయం ఆధారంగా రైళ్ళ రాకపోకలు నడుస్తుంటాయి. మన దినచర్య అంతా సమయం మీద ఆధారపడి ఉంటుంది. సూర్యోదయ, సూర్యాస్త సమయం మనం అనుకున్నట్లుగా ఉండవు. మనం సూర్యోదయాన్ని చూస్తున్నప్పుడు దానికి సుమారు $8^{1}/_{2}$ నిమిషాల ముందే సూర్యోదయం జరుగుతుంది. సూర్యుని కిరణములు పృథ్వీవరకు వచ్చేందుకు ఇంత సమయం పడుతుంది. ఇలాగే సూర్యాస్త సమయం $8^{1}/_{2}$ నిమిషాల ముందే జరుగుతుంది.

ఆకాశంలో ఎన్నో నక్షత్రాలు నశించిపోయినా అవి ఇంకా మెరుస్తూనే కనిపిస్తాయి. ఇలా ఎందుకు జరుగుతుందంటే వాటి కాంతి పృథ్వీ వరకు రావడానికి వేల సంవత్సరాలు పడుతుంది.

మనకు కొన్ని సందర్భాలలో ఆనందంగా ఉన్నప్పుడు యుగములు క్షణములలాగ, పరిస్థితులు కష్టతరంగా ఉన్నప్పుడు క్షణములు యుగముల వలె అనిపిస్తుంటుంది. మరి సమయం ఏమిటి? దీని అస్తిత్వం ఏమిటి?

ఇంద్రియములు అందిస్తున్నటువంటి జ్ఞానముపై విశ్వాస ముంచి, కనిపించేదే సత్యమని కనిపించనిది అసత్యమనుకుంటే శాశ్వత సత్యమును తెలుసుకోవడం అసంభవమవుతుంది. సత్యాన్వేషణ చేయడం సాధకునికి అనివార్యం.

*- పూజ్యగురుదేవుల వాఙ్మయం 24 (1.1 నుండి)*
*అనువాదం: ముక్కామల రత్నాకర్*


**యుగశక్తి గాయత్రి**
**మాసపత్రిక చదవండి !**
**చదివించండి !!**


**అంధకారాన్ని ప్రకాశం నశింపజేసినట్లు - అవివేకాన్ని వివేకం నశింపజేస్తుంది**

హోలి ప్రత్యేకం

# హోలిపండుగను సందడిగా చేసుకోండి

హోలీ రంగుల పండుగ! హోలీనాడు ప్రజలందరు ఎన్నెన్నో రకముల రంగులను జల్లుకుంటూ హోలీ ఆడతారు. తద్వారా తమ మదిలోని ఉల్లాసమును వ్యక్తపరుస్తారు. సంతోషములను పంచుకుంటారు. మనస్సులోని మాలిన్యమును తరిమికొడతారు. ఆనాడు ఎక్కడా కూడా కులమతాలు, ధనిక-పేద అను భేద భావము కానరాదు. అందరూ ఒక్కటిగానే కన్పట్టుతారు. ఇందువల్లనే ఇది సమరసత యొక్క పండుగ కూడా! తమ మనస్సులోని ఉల్లాసమును ప్రకటీకరించే పండుగ హోలీ! హోలీరోజున ప్రజలంతా ఆడతారు-పాడతారు. రుచికరమైన మిఠాయిలతో కూడిన విందుభోజనమును ఆరగించి ఆనందంతో పండుగను జరుపుకుంటారు. ఈరోజు పిల్లలకు మరింత ప్రత్యేకమైనది. ఎందుకంటే హోలీనాడు రంగులు జల్లుకునేందుకు పిల్లలకు పిచికారీపరికరమును పెద్దలు బహుమతిగా ఇస్తారు. చిన్నారులు స్వేచ్ఛగా హోలీ ఆడుకుంటారు.

హోలీకీ ముందురోజు సంధ్యాకాలములో హోలికా దహనము నిర్వహిస్తారు. హిందూపంచాగమును అనుసరించి సంవత్సరాంతములో వచ్చే ఫాల్గుణమాస పూర్ణిమనాడు హోలికాదహనము చేస్తారు. ఆమరుసటిరోజు హోలీ ఆడబడుతుంది. ఎందుచేతనంటే ఆ సంవత్సరం ముగుస్తున్న సందర్భముగా హోలికాదహనముతో పాటు ప్రజలు తమ మనోవికారములను శమింపజేసుకుని, సద్భావనలను మదిలో నింపుకుని నూతన సంవత్సరమును స్వాగతించేందుకు సన్నద్ధ మవ్వటానికిగానూ చేసుకునే పండుగ హోలీ! హోలికా దహనమును 'నవాన్నేష్టి యజ్ఞపర్వ్' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఆనాడు పొలములో పండిన క్రొత్త ధాన్యముతో వండిన వరిఅన్నమును తీసుకొచ్చి హోలికాదహనము చేయబడే అగ్నిలో హవనము చేసి, మిగిలినదాన్ని ప్రసాదముగా తీసుకునే ఒక పరంపర కూడా ఉన్నది. ఈ అన్నమును 'హోలా' అని అంటారు. ఇందుచేతనే ఈ పండుగను 'హోలికోత్సవ్' అన్న పేరుతో పిలవటం జరిగింది.

మన భారతభూమిలో హోలీపండుగ ప్రాచీనకాలము నుండి జరుపబడుతువస్తున్నది. ఈ కారణముగానే సమయాను సారముగా దీనితో అనేక పౌరాణికవర్ణనలు ముడిపడుతూ వచ్చాయి. అన్నింటికన్నా ప్రముఖమైన వృత్తాంతము 'భక్త ప్రహ్లాదుడు-అతని తండ్రియైన హిరణ్యకశిపుడు మరియు మేనత్త హోలికకు' సంబంధించినది. హిరణ్యకశిపుడు రాక్షసరాజు. అతను అహంకారోన్మత్తుడై తానే భగవంతుడినని భావించటమే కాదు; విష్ణుభగవానుని పట్ల మనస్సులో వైరభావమును, ప్రతిస్పర్ధను కల్గియుండేవాడు. 'రాజ్యములోని యావత్ ప్రజానీకము నన్నే పూజించాలి. ఎవ్వరూ కూడా భగవంతుడిని పూజించరాదు. ఆయన పేరును ఉచ్చరించరాదు' అని తన రాజ్యములో చాటింపు వేయించాడు. అయితే అతని కుమారుడైన ప్రహ్లాదుడు జన్మతః పరమ విష్ణుభక్తుడు! ఎల్లవేళలా విష్ణువును ధ్యానిస్తూ-స్మరిస్తూ ఉండేవాడు.

ప్రహ్లాదుని యొక్క ఈ ప్రవర్తన హిరణ్యకశిపునికి రుచించ లేదు. అతను కొడుకని కూడా చూడకుండా ప్రహ్లాదుడిని రక రకములైన యాతనలకు గురిచేశాడు. చివరకు చంపటానికి కూడా పలు ప్రయత్నములు చేశాడు. కానీ తనకు ఏ ఆపదా కలుగలేదు అన్న రీతిలో భక్తప్రహ్లాదుడు వాటన్నింటినుండి నిరపాయముగా బయటపడేవాడు. హిరణ్యకశిపుని సోదరియైన హోలికకు అగ్నిలో ఉన్నప్పటికినీ ఆహుతి కానటువంటి వరదానము భగవంతుని నుండి లభించినది. హోలిక నిత్యం అగ్ని స్నానము చేసేది. కానీ ఏ అపాయమూ కలిగేడిది కాదు. ఇందుచేత హిరణ్యకశిపుడు తన సోదరి హోలికను 'నువ్వు ప్రహ్లాదుడిని నీ ఒడిలో కూర్చుండబెట్టుకుని అగ్నిస్నాన మాచరించు' అని ఆదేశించాడు. ఆమె అలానే చేసింది. అప్పుడు అద్భుతముగా ప్రహ్లాదుడు రక్షించబడ్డాడు, హోలిక అగ్నికి ఆహుతైపోయింది. భగవన్నామమే ప్రహ్లాదుడిని ఈ ఆపద నుండి కాచి కాపాడినది. 'అగ్ని నిన్ను దహించదు' అన్న వరదానము పొందిన హోలిక మంటలలో చిక్కుకుని బూడిదైపోయింది. ఈ ప్రసిద్ధ పౌరాణికగాథ ఆధారముగా ఆనాటినుండి భరతభూమిలో హోలికాదహనము జరుపుకో బడుతున్నది. మన మనస్సులోని వైరభావ రూప వికారములకు ప్రతీకయే హోలిక! ప్రహ్లాదుడు 'భక్తి-ప్రేమ స్వరూపములతో నిండిన సద్భావనలకు' సంకేతము! హోలికాదహనములో మన మనస్సులోని వైరభావ రూప వికారములు దహించబడాలి. అంతరంగములోని సద్భావనలు కాంతులీనుతూ బయటకు ఉప్పొంగాలి. ఈ భావసంవేదనలతోనే ప్రతియేటా హోలికా దహనము జరుపుకోవాలి.

హోలికాదహనము మర్నాడు రంగులతో హోలీ ఆడే ఒక సంప్రదాయమున్నది. పలురకముల గులాములు, బుక్కా మొదలగువాటితో హోలీ ఆడతారు. జనులందరు ఒకరికొకరు

**అవివేకమే జీవుని (ఆత్మను) బంధిస్తుంది**

తలకు, బుగ్గలకు రంగులను అద్ది వారిని ఆలింగనము చేసుకుంటారు. సంతోషములను పంచుకుంటారు. అంత రంగమున వెల్లివిరిసిన సద్భావనలను ఉల్లాసరూపముగా బయటకు ప్రదర్శించటమే ఇలా రంగులతో హోలీ ఆడుకోవటములోని అసలైన ఉద్దేశ్యము! ఐతే కాలక్రమములో ఈ రివాజులో చాలా వికృతులు చోటుచేసుకున్నాయి. బజారులో అమ్మే రంగులలో పలురకములైన కృత్రిమరంగులు స్థానం సంపాదించుకున్నాయి. వాటిలో శరీరమునకు కీడును కలుగ జేసే హానికరమైన రసాయనములు ఉంటాయి. ఒకవేళ పొరపాటున గానీ ఆ రంగులు కళ్ళల్లో పడితే కనుక కళ్ళు ఎఱ్ఱబడి, మంటపుడతాయి. బజారులో అమ్మే కొన్ని రంగులు అలదినచో అవి కడుగుకున్న వెంటనే పోవు సరికదా వాటిని వదిలించాలంటే నీళ్ళు-సబ్బు అధిక మోతాదులో వినియోగించ వల్సి ఉంటుంది.

కృత్రిమరంగుల ప్రభావముతో తలమీదుండే చర్మము కూడా ప్రభావితమౌతుంది. అంతేకాకుండా జుట్టు కూడా బాగా రాలిపోతుంది. ఇందువలన హోలీ ఆడటంతో పాటు 'ప్రాకృతిక రంగులతోనే హోలీ ఆడాలి' అనే ప్రేరణను ప్రజలలో కలిగించాలి. ఆకుపచ్చరంగు కోసం -గోరింటాకు; పసుపురంగు కోసం-పసుపు మరియు శనగపిండి; ఎఱుపు-నారింజరంగుల కోసం-కాచు మరియు పసుపుల మిశ్రమమును, అలాగే ఎఱ్ఱ చందనం పొడిని; నీలంరంగు కోసం-నీలివర్ణములో ఉండే మొక్కల యొక్క ఫలముల పొడిని సేకరించి వాటిని ఉపయోగించాలి. మోదుగపూలను వినియోగించటమే అత్యుత్తమము. ఎందుచేతనంటే మోదుగపూలలో స్వాభావికము గానే అన్ని ప్రముఖమైన రంగుల మిశ్రమము ప్రాకృతికము గానే ఉంటుంది. ప్రకృతిమాత ఎన్నెన్నో రంగులతో అందంగా అలంకరించబడి ఉంటుంది. కనుక పైన చెప్పిన రీతిలో పలు రకములైన రంగులను తయారుచేయవచ్చు. పరిమళములను వెదజల్లే అట్టి ప్రాకృతికరంగులతో హోలీ ఆడి పండుగ యొక్క సంబర ఆనందములో తేలిపోవచ్చు.

ప్రజలు హోలీపండుగనాడు ఒకరితో మరొకరు సున్నితమైన రీతిలో హాస్యమాడుతూ, ఆటపట్టిస్తూ పండుగను సరదాగా జరుపుకునే ఒక చక్కని పరంపర పూర్వకాలములో ఉండెడిది. సామాజిక సద్భావనల పెంపు-ఒకరిపట్ల మరొకరికి గల బేధభావములను మరచి కొంగ్రొత్త ఆనందపు రుచులతో హోలీని ఆడుతూ తమ బంధమును మరింత గాఢముగా ముడి వేసుకుంటూ జీవితములో ముందుకు సాగిపోవటమనే చక్కని ఉద్దేశ్యము ఈ పండుగలో దాగియున్నది. కానీ నేడు పరిస్థితి మారిపోయింది. జనులందరూ ఒకరినొకరు విమర్శించు కుంటూ, ఎత్తిపొడుపు మాటలతో ఇతరుల హృదయభావనలు దెబ్బతినే రీతిలో ఎద్దేవాచేస్తూ మాట్లాడుతున్నారు. ఆంతరిక ఉల్లాసము ప్రకటీకరింపబడుట అన్నదే హోలీపండుగ యొక్క పరమార్థము! దీన్ని దృష్టిలోపెట్టుకుని తలాతోకా లేని మాటలు-చేష్టల ద్వారా పండుగ వికృతస్వరూపము దాల్చకుండా చూసుకోవాల్సిన కర్తవ్యము మనముందున్నది.

హోలీ ఆట కోలాహలములో పడి ఇతరుల బట్టలను చించటము, వారిని బురదలోకి నెట్టడము లేదా బురద పూయటం వంటి చేష్టలు ఎంతమాత్రమూ ఆమోదయోగ్యమైనవి కావు. ఇట్టి పనులను ఎవ్వరూ ఇష్టపడరు. కానీ ప్రజలు ఈ వికృతచేష్టలు చేస్తూ 'ఏమీ అనుకోకండి హోలీ కదా!' అని చెపుతూ వీటిని ప్రోత్సహిస్తూంటారు. ఇవన్నీ హోలీ పండుగకు మరకల వంటివి. అవి ఎన్నటికీ తొలగిపోవు. పైపెచ్చు హోలీని వెలవెలపోయేటట్లు చేస్తాయి. ఈ కారణము గానే చాలామంది హోలీపండుగనాడు తమ ఇంటినుండి కాలు బయటకు పెట్టరు. సామూహిక సహభాగస్వామ్య మనే కర్తవ్యమును నిర్వర్తించరు.

హోలీరోజున రంగులతో ఆడే హోలీని కళావిహీనముగా చేయకుండా ఉండటము అన్నది మనందరి పైనున్న కర్తవ్యము. మన సమాజమంతా రంగుల హరివిల్లులా శోభిల్లే రీతిలో హోలీ ఆడాలి. ఇలా ఆడటం చేత మన చింతలన్నీ సమసి పోవాలి. మనందరి మనోభారము తొలగిపోవాలి. ఎలాగైతే ఆటలాడటము వల్ల మనస్సు తేలికపడుతుందో అలాగే హోలీ ఆడటం వల్ల మనస్సు ప్రఫుల్లతతో నిండిపోవాలి. జీవితములో ఉల్లాసము-ఉత్సాహము వెల్లివిరియాలి. హోలీపండుగ మన మనస్సులో ఉల్లాసము యొక్క చెరగని ముద్రను వేయాలి. ఈరోజున సరదాగా సున్నితమైన హాస్యపుజల్లులు తప్పకుండా వర్షించాలి తప్ప ఎత్తిపొడుపు మాటలతో ఎవ్వరి మనస్సునూ నొప్పించరాదు. ఎవ్వరి మనస్సునూ బాధపెట్టకుండా ఉండటమే కాకుండా; వారి మనస్సులోని వేదనను దూరం చేసే ప్రయత్నం చెయ్యాలి. ఎవ్వరికీ ఎట్టి హానిని తలపెట్టరాదు. ఇలా ప్రవర్తించినచో మనం మన నమ్మకాలు-విలువలు-మన్ననలకు ప్రతీకయైన ఈ మహత్త్వపూర్ణమైన పండుగ యొక్క మర్యాదను నిలబెట్టడములో సఫలురమవ్వగలము. లేకున్నచో భావితరాల వారు హోలీని ఎదుటివారిని నొప్పించే రీతిలో కోలాహలంతో చేసుకునే ఒకానొక పండుగకు చెందిన చేష్టగా మాత్రమే భావించి, దీని వెనుక గల అసలైన ఉద్దేశ్యమును మరచిపోయే ప్రమాదమున్నది కనుక తస్మాత్ జాగ్రత జాగ్రత!!

- *అఖండజ్యోతి,*

*అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*

**ముక్తుడు తిరిగి సంసార చక్రములోనికి రాడు**

అతీంద్రియ విజ్ఞానం-9

# భవిష్యదర్శనమూ - స్వప్నములూ

క్రీ.శ.1943లో రెండవ మహాప్రపంచయుద్ధము జరుగుతున్న సమయము. ఒకనాటి రాత్రి పసిఫిక్ మహాసముద్రములో 13వ బెటాలియన్ కమాండర్ జనరల్ ఎఫ్.ట్వీనింగ్ పయనిస్తున్న ఓడ యుద్ధ సమయములో తమ సమూహము నుండి దూరమైపోయింది. ఆయనతో పాటు ఆయన సహచరులు 14 మంది ఉన్నారు. అందరూ ఏకకాలములో తమ సమూహము నుండి దూరమైపోయారు. ఎంత వెదికినప్పటికీ ఆయన జాడ గానీ, ఆయన స్నేహితుల జాడ గానీ లభించలేదు.

ఆ సమయములో జనరల్ ట్వీనింగ్ భార్య అమెరికాలోని తన ఇంట్లో ఉంటున్నది. మంచి గాఢమైన నిద్రలో ఉండగా ఆమెకు హఠాత్తుగా భర్త తన వద్దకు వచ్చి నిలబడినట్లు, నిస్సహాయుడై తనను లేపుతున్నట్లు అనిపించింది. శ్రీమతి ట్వీనింగ్ తన భర్త ముఖమునూ, చేతులనూ స్పష్టముగా చూసింది. ఆయన చేతులను పట్టుకోవాలని ప్రయత్నించింది కానీ వెంటనే మెలకువ వచ్చేసింది. ఇంతకుముందు కూడా ఆమెకు కలలు వస్తూండేవి. కానీ ఇంత విచిత్రమైన కల ముందెన్నడూ రాలేదు. నిద్రలేచిన తరువాత కూడా ఆమె మెడ మీద వెంట్రుకలు నిక్కబొడుచుకునే ఉన్నాయి.

ఇక మళ్ళీ ఆమెకు నిద్ర రాలేదు. రాత్రంతా పూర్తిగా మేలుకునే గడిపింది. తెల్లవారింది. ఫోన్ గణగణా మ్రోగడంతో ఆమె ఫోన్ రిసీవర్ ఎత్తింది. ఫోన్ చేసిన వ్యక్తి ఆమె స్నేహితురాలు. ఆ స్నేహితురాలి భర్త కూడా పసిఫిక్ మహా సముద్రములో ఒక సైనికాధికారి. అందుచేత శ్రీమతి ట్వీనింగ్ హృదయములో రాత్రి వచ్చిన కల తాలూకూ రోమాంచిత సంఘటన మరొక్క సారి మెదిలి ఉద్విగ్నతకు లోనైంది. 'అంతా బాగున్నారా చెప్పు చెప్పు' అని ఆత్రుతగా అడిగింది. 'అంతా బాగానే ఉన్నారు. నాకెందుకో చాలాసేపటినుంచీ నిన్ను చూడాలని అనిపిస్తున్నది. పదేపదే గుర్తుకొస్తున్నావు. రెండు మూడు రోజులు నీ దగ్గరకు వస్తున్నాను. ఎక్కడకూ వెళ్ళవు కదా?'అని చెప్పిందా స్నేహితురాలు.

శ్రీమతి ట్వీనింగ్‌కు ఇంకా సందేహముగానే ఉన్నది. స్నేహితురాలు తనతో ఇంకా చెప్పవల్సినది ఉందనీ; ఆమె చెప్పకుండా దాచిపెడుతున్నదనీ అనిపించింది. ఇంతలో స్నేహితురాలు రానేవచ్చింది. రెండురోజులు ఈమెతో గడిపి తిరిగి స్వస్థలమునకు వెళ్లిపోయింది. శ్రీమతి ట్వీనింగ్‌కు ప్రభుత్వము తరపునుండి 'మీ భర్త తన సమూహము నుండి తప్పిపోయారనీ, ఆయన కోసమై గాలింపుచర్యలు జరుగు తున్నాయనీ వెదకటానికై ఒక అధికారి కూడా నియమించ బడినాడనీ' ఒక సమాచారము అందినది. ఆ సమాచారము వింటూనే ఆమె మరింత ఆందోళనకు గురైనది. కొంచెముసేపటి తర్వాత మరొక సమాచారము అందింది. 'ట్వీనింగ్ పయనిస్తున్న పడవ దొరికిందనీ, త్వరలోనే ఆయన ఇంటికొచ్చి ఆమెను కలుసుకొనగలరనీ' రెండవ సమాచారము అందినది.

భర్త ఇంటికి తిరిగి వచ్చిన పిదప శ్రీమతి ట్వీనింగ్ తనకు కల వచ్చిననాటి రాత్రి సరిగ్గా అదే సమయములో తన భర్త ఆపదలో చిక్కుకున్నట్లు భర్త మాటల ద్వారా తెలుసుకున్నది. మిష్టర్ ట్వీనింగ్ కూడా ఆ సమయములో తన భార్య పదే పదే గుర్తుకురావటము గురించి చెప్పాడు. ఈ పరస్పరాను భూతికి కారణమేమై ఉంటుంది? ఇంతేకాదు ఆయనను వెదకటానికై నియమించబడిన అధికారి కూడా ఆమె స్నేహితురాలి భర్తయే కావటము మరొక విశేషము. ఆమె స్నేహితురాలు శ్రీమతి ట్వీనింగ్ వద్దకు రావటానికి ప్రేరేపించబడిన శక్తి ఏమిటి అనేది కూడా ఒక రహస్యమే. జీవితములో కనిపించేది మాత్రమే సత్యము కాదు. సత్యమనే సాగరము అదృశ్యములో దాగి ఉంటుంది. అది చిత్రవిచిత్రమైన కలయికల మధ్య ప్రకటీకృతమవుతూంటుంది.

'ఇన్‌సెర్చ్ ఆఫ్ ద ట్రూత్' అనే పుస్తకములో పై సంఘటనను ఉదహరిస్తూ శ్రీమతిరూత్‌మౌంట్‌గుమరీ యుద్ధ సమయములో పాశవిక వృత్తులు ఒక్కసారిగా ఆత్మాభిముఖమౌతాయి. అప్పుడు ఎవరో కొంతమంది వ్యక్తులకు అతీంద్రియానుభూతులు స్పష్టముగా కలుగుతూంటాయి. యుద్ధభూమిలో పోరాడుతుండే సైనికులకూ, వారి సమీప బాంధవ్యము కలవారికీ మధ్య ప్రగాఢమైన భావనాత్మక సంబంధము స్థాపించబడుతుంటుంది. అదే ఈ అతిమానసికానుభూతులు సత్యము కావటానికి కారణమవుతుంది. తీవ్రమైన ధ్యానస్థితిలో భవిష్యత్తుకు

**కర్మయే పాపపుణ్యములకు కారణము**

సంబంధించిన సంఘటనలను ముందుగానే దర్శించటమనే ప్రక్రియకు కారణము కూడా ఇదే.

రెండవ ప్రపంచమహాయుద్ధమునకు సంబంధించిన మరొక సంఘటనను ఈ అధ్యాయములో శ్రీమతి రూత్ ఈ క్రింది విధముగా వర్ణించారు. జెకోస్లోవేకియా, థాయ్‌లాండ్ దేశాల మాజీ రాయబారియైన జాన్సన్ అప్పుడు 'ముకడేన్' నగరములో ఉన్నాడు. యుద్ధము వస్తుందేమోనన్న సందేహము ఉండటంతో పిల్లలను దూరంగా పంపించివేశారు. అతని శ్రీమతియైన పెట్రోసియా కాలిఫోర్నియాకు చెందిన లైగునాబీచ్‌లో ఒక నివాసము తీసుకుని ఉంటున్నది.

ఇలా ఉండగా శ్రీమతిజాన్సన్ జపానుదేశపు వార్తలు వినటానికి మధ్యమధ్యలో రేడియో మీటరు త్రిప్పినా అది జోడించబడలేదు. ఒకరోజు పొరుగింటి మహిళ తమ రేడియో జపాను దేశపు వార్తలను అద్భుతముగా పట్టుకుంటున్నదని చెప్పింది. అయినప్పటికీ మూడు నెలలపాటు శ్రీమతిజాన్సన్ రేడియో వైపే చూడలేదు. ఒకరోజు ఉన్నట్టుండి ఆమెకు రేడియో వినాలనే కోరిక కలిగింది. రేడియో మీట నొక్కగానే 'ఇప్పుడు ముకడేన్ రేడియోస్టేషన్ నుండి ప్రసారమయ్యే వార్తలను వినబోతున్నారు. ఇప్పుడు మీరు జాన్సన్ అనే అమెరికన్ అధికారి చెప్పబోయే విషయమును వినండి' అన్న మాట వినపడింది.

ఆశ్చర్యముతో తలమునకలౌతూ శ్రీమతిజాన్సన్ ఏకాగ్ర చిత్తముతో కూర్చుంది. మరుక్షణం రేడియోలో ఆమె భర్త గొంతు ఈ విధముగా పలికింది. 'నేను జాన్సన్‌ను... ముకడేన్ నుండీ మాట్లాడుతున్నాను. అమెరికాలోని కాలిఫోర్నియా–రాష్ట్రవాసు లెవరైనా నా యొక్క ఈ మాటలను వింటే దయచేసి 'నేను ఇక్కడ ఖైదీగా ఉన్నప్పటికీ క్షేమముగా, ఆరోగ్యముగా ఉన్నాననీ, చక్కని భోజనము చేస్తున్నాననీ, త్వరలోనే ఖైదీ బదలాయింపులో విడుదలై నావారిని చేరుకోగలననీ, పిల్లలకు నా దీవెనలతో' చెప్పవలసిందిగా ప్రార్థిస్తున్నాను.'

సరిగ్గా రెండు నెలల తరువాత ఖైదీ బదలాయింపులో విడుదలై జాన్సన్ బయటకు వచ్చాడు. శ్రీమతిపెట్రోసియా భర్తను కలవటానికి వెళ్ళగా ఒక్కక్షణకాలము మాత్రమే ఆయనను కలవటానికి అనుమతించారు అధికారులు. ఎందు కంటే వెంటనే ఆయనను విమానము ఎక్కించవల్సి ఉన్నది. చేసేది లేక పెట్రోసియా ఇంటికి వచ్చింది. స్నేహితురాళ్ళు ఆమెను సినిమా థియేటర్‌కు తీసుకెళ్ళారు. సినిమా హాల్లో కూర్చున్న కొద్ది సేపటికే పెట్రోసియా థియేటర్ నుండి బయటకు వచ్చి ఇంటికి ఫోన్ చేసింది. మిస్టర్ జాన్సన్ ఫోన్ తీసి 'తాను విమానము ఎక్కలేదనీ, ఇంటికి వచ్చాననీ' చెప్పాడు. సినిమా వదిలేసి పెట్రోసియా ఇంటికి చేరుకుంది.

మూడునెలల పాటు ఆమెకు రేడియో పెట్టాలని గానీ, వినాలని గానీ అనిపించలేదు. సరిగ్గా ఆమె భర్త సందేశమిస్తున్న క్షణములోనే ఆమె హృదయములో రేడియో వినాలనే తీవ్రమైన ప్రేరణ కలగటానికి వెనుకనున్న రహస్యము ఏమిటి? అదే విధముగా సినిమాథియేటర్‌లో కూర్చుని సినిమా చూస్తున్న మనిషికి అకస్మాత్తుగా ఇంటికి ఫోన్ చెయ్యాలనే ప్రేరణ కలిగించిన అదృశ్యశక్తి ఏమిటి? ఇలాంటి విషయములను గురించి ఆలోచించినపుడు 'మానవమాత్రులను భావనాత్మకమైన సంబంధాలతో బంధించి ఉంచి పెట్టే అదృశ్యశక్తి ఏదో ఒకటి తప్పకుండా ఉన్నది' అని అనిపించక మానదు. దానిని గురించి తెలుసుకొనలేకపోతే ఇక ఈ మానవశరీరము యొక్క సార్థకత ఏమున్నది? దూరాన ఉన్న స్వజనులకు సంబంధించిన సంఘటనలు గానీ, జరగబోయే సంఘటనల గురించిన సమాచారము ముందుగానే ప్రకటీకృతము కావటము వంటి అంశములూ విచిత్రమైన రీతిలో మన ముందుకొస్తుంటాయి. మనం వాటిని కాదని త్రిప్పికొట్టలేము. అలాగని వాటికి తగిన ఆధారములు కానీ, కారణములు గానీ అర్థము చేసుకొనలేము.

ఈ విషయమై అమెరికన్ మనస్తత్వ శాస్త్రజ్ఞుడైన డా॥ నెల్సన్ వాల్ట్ 'మానవుడి లోపల ఒక బలమైన ఆత్మచేతనత్వము ఉంటుంది. దానిని జిజీవిషా లేదా ప్రాణధాత్రీశక్తి అని చెప్పవచ్చు. ఇది మనిషికి రోగనిరోధకశక్తి, ఆత్మసంరక్షణ వంటి అస్తిత్వరక్షణకు సంబంధించిన మనకు తెలియని సాధనములను కూర్చిపెట్టడమే కాక; రాబోయే ఆపదలకు సంబంధించిన చేతనా జగత్తులో ఏర్పడే అనేక అలజడులను గురించి ముందు గానే తెలియజేస్తుంది. భవిష్యద్దర్శనము ఎక్కువగా మనకూ–మనకు సంబంధించినవారికీ రాబోయే విపత్తుల గురించే ఉంటుంది. సుఖ సౌకర్యములను గురించి కానీ, కలగబోయే శుభాల గురించిన సమాచారముగానీ ప్రత్యేకమైన ఎవరో కొంతమందికి మాత్రమే తెలుస్తుంది. *(సశేషం)*

*– అనువాదం: శ్రీమతి కృష్ణకుమారి*

**దుఃఖ కారణము అవివేకము మరియు అంతరాయములు**

మహాశివరాత్రి పర్వదిన ప్రత్యేకం

# అఘోర (శాంత)రూప శివసాధన

**ముక్తాపీతపయోదమౌక్తికజవావర్ణైర్ముఖైః పఞ్చభిః**
**త్ర్యక్షైరఞ్చితమీశమిన్దుముకటం పూర్ణేన్దుకోటిప్రభమ్ ॥**
**శూలంటఙ్కకృపాణవజ్రదహనాన్ నాగేన్ద్రఘణ్టాఙ్కుశాన్**
**పాశం భీతిహరందధానమమితాకల్పోజ్జ్వలం చిన్తయేత్ ॥**



అనగా ఊర్ధ్వముఖం-గజరాజు శిరస్సున ఉండే ముత్యము వలె లేత ఎఱుపు వర్ణము తోనూ, తూర్పుముఖము-బంగారు వర్ణము తోనూ, దక్షిణముఖం-నీటితో నిండిన మేఘమును పోలిన నీలి వర్ణముతోనూ, పశ్చిమ ముఖము-ముత్యమువలె కొద్దిపాటి బూడిద వర్ణముతోనూ, ఉత్తర ముఖము-జపా పుష్పము వలె రక్తవర్ణము తోను భగవానుడు శివుని పంచ ముఖములు వరుసగా శోభిస్తూవుంటాయి. అన్ని తలల పైన నీలివర్ణ కిరీటము కాంతులీను తూంటుంది. శివుడు త్రినేత్రుడు! శిరస్సున చంద్రుడు ప్రకాశిస్తూ ఉంటాడు. కోట్లాది పూర్ణ చంద్రుల కాంతులను వెదజల్లుతూండే ఆయన ముఖ మండలము చూపరులను ఆహ్లాదపరుస్తూంటుంది. భగవానుడు శివుడు వరుసగా త్రిశూలము, టంకము (పరశువు), కరవాలము, వజ్ర దండము, అగ్ని, నాగరాజు, ఘంటాపాత్ర, అంకుశము, పాశములను తన చేతుల యందు ధరించి అభయముద్రతో దర్శనమిస్తూ ఉంటాడు. పరమశివుడు అనంతమైన కల్ప వృక్షములతో సమానముగా మేలు చేకూర్చు వాడు, సర్వేశ్వరుడు. అట్టి శివభగవానుడిని ధ్యానించవలెను.

సర్వశక్తిమంతుడైన భగవానుడు శివుని యొక్క ఇట్టి పంచ ముఖ స్వరూపము పేరు 'అఘోర!' ఆయనను భూతనాథుడని, భూతేశ్వరుడని కూడా పిలుస్తుంటారు. అగ్ని-వాయు-జల-ఆకాశ-పృథ్వి అను పంచతత్త్వములే పంచభూతములు! పంచ తత్త్వములతోనే ఈ మానవ శరీరము నిర్మించబడినది. మానుష శరీరమున శివతత్త్వము ఆత్మస్వరూపముగా విరాజమానమై ఉంటుంది. ఈ పంచతత్త్వములతోనే మానవులతో పాటు సకల జీవరాశుల యొక్క నిర్మాణము, పాలన, పోషణ జరుగు తూంటుంది. పరాత్పర బ్రహ్మరూపమున ఏ పరమసత్తా అంతటా విరాజమానమైయున్నదో; అదే శరీరరూప పిండమున కూడా సూక్ష్మరూపములో విద్యమానమై యున్నది అని శాస్త్రములు, సద్గ్రంథములు వర్ణిస్తున్నాయి. ప్రతి ఒక్క పిండాండము ఆ బ్రహ్మాండము యొక్క సూక్ష్మ రూపమే! బ్రహ్మాండములో ఉన్న అన్ని తత్త్వములు పిండాండములో సంపూర్ణముగా ఉంటాయి.

భగవానుడు శివుడు-మాతపార్వతి విశ్వవ్యాప్తులు! 'శివ' శబ్దము నుండి ఒకవేళ 'ఇ'కారమును తొలగించినచో 'శవ' అను శబ్దమే మిగులుతుంది. 'శవ' శబ్దమునకు 'ఇ'కారమును జోడిస్తే అప్పుడది 'శివ' అవుతుంది. శివభగవానుని కొరకు చేసే అఘోరరూప సాధనామార్గములో చెప్పబడిన రహస్యమయ సాధనల యొక్క నిరంతర అభ్యాసము చేత ఈ 'శివ'తత్త్వమును జాగృతపరచుకొని శివస్వరూపమును పొందవచ్చు. ప్రతి మనిషీ తనలో సాత్వికతను వికసింప జేసుకొని శివస్వరూపునిగా మారిపోగలడు. తన లోలోపల నెలవై ఉన్న శక్తితత్త్వములను గురించిన జ్ఞానమును పొందుటతో పాటు; వాటిని జీవితమున ఉపయోగించుకొనుట అన్నదాని లోనే విషయమంతా దాగి ఉన్నది. ప్రతి మనిషిలోనూ షట్చక్రములు ఉంటాయి. ఐదు చక్రములు పంచతత్త్వముల ఉనికిని నిరూపిస్తాయి. పంచ తత్త్వములను భేదిస్తూ క్రమముగా ఆరవచక్రమును చేరుకున్నచో సాధకుడు అక్కడ శివునితో సహా ఆ పరమ తత్త్వమును పొంద గలడు. ఎందుకంటే పరమతత్త్వమే పాలకుడు, నియామకుడు, శిక్షకుడు! పరమానందస్వరూపుడు మరియు వరప్రదాత!

పృథ్వీతత్త్వము మూలాధారములో ఉంటుంది. స్వాధిష్ఠాన చక్రములో జలతత్త్వము ఉంటుంది. మణిపూరకచక్రములో అగ్నితత్త్వము మరియు అనాహతచక్రములో వాయుతత్త్వము ఉంటాయి. విశుద్ధిచక్రములో ఆకాశతత్త్వము ఉంటుంది. పంచ

**పూర్వ సంస్కారములచేత శ్రవణము చేత ఆత్మజ్ఞానము పొందినవాడు ఉత్తముడు**

తత్త్వములలోనూ మిగిలిన అన్ని తత్త్వములు ఏదో ఒక రూపములో ద్యోతకమౌతూనే ఉంటాయి. ఈ పంచతత్త్వములు ఒకదానికొకటి భిన్నమైనవైనప్పటికినీ అభిన్నరూపములో ఒకదానిలో మరొకటి సమాహితమైయుంటాయి. వీటన్నింటికీ పైన మహదాకాశము లేదా ఆజ్ఞాచక్రము ఉంటుంది. ఈ ఆజ్ఞాచక్రములో అమృతతత్త్వము ఉంటుంది.

ఈ కారణము చేతనే శివభగవానుని శిరస్సున చంద్రుడు అలరారుతూంటాడు అన్న కల్పన చేయబడినది. అఘోరేశ్వరుడైన (శాంతమూర్తి) శివుని యొక్క పంచమ ముఖము ఆకాశతత్త్వముగా భావించబడుతుంది. అఘోరము అనగా 'ఘోరము లేనటువంటిది!'–'భేదము లేనట్టిది!' కనుక ఇది అతి పవిత్రమైనదిగా చెప్పబడుతుంది. ఈ స్వరూపము సరళమైనది, సహజమైనది మరియు సుగమమైనట్టిది. అత్యంత నిర్మలమైనదేదైతే ఉన్నదో అది పరమపవిత్రము మరియు అతి పూజనీయముగా ఉంటుంది అన్నది సర్వవిదితమే కదా! సహస్రదళకమలము 'ధ్యానము లేదా చింతన' చేత పొంద బడునట్టిది. వెయ్యిరేకుల ఈ పద్మములోనే శివుడు శక్తితో పాటు గురుస్వరూపముగా కొలువైయుంటాడు. ఈ శివ స్వరూపమును పొందుటయే పరమోత్తమమైన ఉపలబ్ధి! పరమశివుడు–సద్గురువు అభేదులు!

శివుడు ముక్కంటి! ప్రతి ప్రాణికి సామాన్యముగా రెండు కళ్ళుంటాయి. వీటితో పాటు సమస్త ప్రాణికోటికీ మూడవకన్ను (తృతీయనేత్రం) సూక్ష్మరూపములో పొందుపరచబడి ఉంటుంది. సూర్యచంద్రాగ్నులు శివుని యొక్క మూడు కళ్ళుగా ఉంటాయి అని పురాణకథలలో వర్ణించబడినది. సూర్యుడు–అనగా పింగళానాడి లేక యమున! చంద్రుడు–అనగా ఇడానాడి లేక గంగ! అగ్ని–అనగా సుషుమ్న లేక సరస్వతి! ఈ మూడింటి మధ్యన లేదా త్రివేణీసంగమము వద్ద ఏ పవిత్ర సరోవరము ఉంటుందని కల్పన గావించ బడినదో అదే సహస్రారచక్రము లేదా సహస్రదళపద్మము! అఘోరసాధకుడు నిత్యము ఈ సరోవరములోనే స్నానమాచరించి శివతత్త్వమును సదా తన ధ్యానమున నిలుపుకొంటాడు.

మూలాధారచక్రమున నిద్రిస్తున్న సర్పమువలె కుండలినీ శక్తి అధోముఖ శిరస్సుతో ప్రతిష్ఠితమై ఉంటుంది. ఈ కుండలినీశక్తిని జాగృతపరచుటకు విధిపూర్వకమైన సాధన చేయవల్సి ఉంటుంది. ఈ కుండలినీశక్తి జాగరణ చెందకుండా షట్చక్రభేదనము మరియు త్రివేణీసంగమము అన్నది సాధ్యము కాదు. అధోముఖత్రికోణము లేక ఊర్ధ్వముఖత్రికోణముల కల్పనలో ఈ మూలభూతమైన సిద్ధాంతమే దాగియున్నది. అధోముఖత్రికోణము శక్తికి లేక జగత్తుకి ప్రతీక!

ఈ ప్రపంచములో జీవిస్తున్న సమస్తప్రాణికోటీ ఒకే జాతి (వంశమునకు)కి చెందినవి. ఊర్ధ్వముఖత్రికోణము అకులము లేక శివమునకు ప్రతీక! ఊర్ధ్వముఖముగా ఉండుట అనగా జగత్తు లేక ప్రపంచము నుండి నివృత్తిని పొందుట! అధో ముఖము లేక ఊర్ధ్వముఖములో షట్కోణయంత్రము ప్రతి మనిషిలోనూ నెలకొనియుంటుంది. ఊర్ధ్వముఖత్రికోణము లేక అధోముఖత్రికోణములో సుషుప్తావస్థలో ఉన్న శక్తిని జాగృతము కావించుకున్న మీదటనే సహస్రారకమలములో శక్తితో పాటు విరాజమానమై ఉండే శివుడిని చేరుకొనగలము. సర్వశక్తి సంపన్నుడైన శివుడే సద్గురువు! ఇందువల్లనే సహస్రార కమల ములో గురుచరణములను ధ్యానించటము జరుగుతుంది.

అఘోరసాధకుడు తన సాధనను ఆలంబనగా చేసుకుని శివ–సారూప్యమును పొందుతాడు. ఈ సాధనలో గురువు – శివునిగానూ; శివుడు –గురువుగానూ చెప్పబడతాడు. ఇందు చేతనే సాధకునకు గురువే సర్వస్వము! ప్రతి మనిషి (పిండం) లోనూ అమృతప్రాప్తికై నిరంతరము దేవాసుర సంగ్రామము జరుగుతూ ఉంటుంది. మనస్సు, ప్రాణము మరియు పంచ భూతముల యొక్క తలములలో ఈ సంఘర్షణ ఎల్లవేళలా సమానముగా సాగుతూంటుంది. సత్యమే–దేవతలు! అసురులే– మృత్యువు! దేవలోకం నుండి పంచభూతములు లేక క్రింది చక్రములలోకి మనస్సు దిగివచ్చినపుడు అది మలము లేదా విషముతో ఆవరించబడుతుంది. ఇందువల్లనే జీవన ధారణ చేయుటకు మనోశుద్ధి అత్యావశ్యకము. భగవానుడు శివునితో పాటు సహస్రారకమలములో విరాజిల్లుతూండే శక్తి యొక్క అనుగ్రహము చేతనే మనోనైర్మల్యము సిద్ధించబడుతుంది. శివ భగవానుని యొక్క భావనామయ శక్తి చేతనే ఈ సమస్త సృష్టి నిర్మాణము రచించబడినది. అందువలన ప్రతీ జీవి యొక్క నిర్మాణము దాని భావనల చేతనే జరిగినది. ఎందుకంటే ప్రతీమనిషి యొక్క జీవాత్మలోనూ శివాంశయే వ్యాపించి ఉన్నది. జన్మజన్మాంతర భావనల ద్వారానే జీవన సంరచన జరుగుతుంది.

**స్థిరముగా కూర్చొనని ఎడల చిత్తము ఏకాగ్రత చెందదు**

పంచతత్త్వములలో ఉన్న దుర్భావనలు చిన్మయమైన ఆత్మ ద్వారా మాత్రమే పవిత్రముగా మారుతాయి. ఐతే సమస్త విషయములలోనూ వ్యాపించియున్న విషమును పానము చేయుటయే నిజమైన పరాక్రమము లేక శివత్వము! దీనినే వాస్తవానికి మృత్యుంజయత్వము అని అంటారు. శివుడే మృత్యుంజయుడు! శివత్వము(మృత్యుంజయత్వము) లేనప్పుడే మృత్యువు తన ప్రభావమును చూపించి కబళించివేస్తుంది. అమృతమును ప్రాప్తించుకొని మృత్యుంజయునిగా మారాలంటే శివుడు విషపానము చెయ్యవల్సియుంటుంది.

అగాధమైన జలరాశిని మనస్సు నిరంతరము మథిస్తూ ఉంటుంది. పృథ్వీతత్త్వము కూర్మరూపములో అక్కడ కుదురుకొని ఉంటుంది. మనస్సు ద్వారా పంచతత్త్వములతో సంపర్కము సాధించి మంథనము గావించిన మీదట అమృతం మరియు విషం రెండూ వెలువడతాయి. ఎందుకంటే ఈ రెండూ ఒకదానికొకటి పూరకములు! ఒకటి లేకున్నచో రెండవదీ లేదు. ఒకవేళ శివభగవానుడు విషపానము చేయనిచో శేషము అనగా అమృతం-అవశేషముగా అనగా విషంగా మారిపోతుంది. సాధారణముగా ఇంద్రియములు బహిర్ముఖమై అసత్తును ఆశ్రయిస్తాయి. దేవలోక వైభవమును లేక దైవత్వమును పొందటానికిగానూ కచ్చితముగా ఇంద్రియములు అంతర్ముఖ మవ్వవల్సినదే. కుండలినీశక్తిని ఊర్ధ్వముఖముగా గొనిపోవు సాధన ద్వారా అంతర్ముఖమగుట వలన బహిర్ముఖ ప్రవృత్తులు శమించి అంతరంగములో దేవత్వము వికసిస్తుంది. ఐతే అనంత కాలం నుండి తీసుకున్న లెక్కలేనన్ని జీవితములలోని సంస్కారముల చేత లోపలున్న రోగము లేక విషము ఏకత్రితమై హాలాహలముగా మారిపోతుంది. అలాగే అనంతకాల జీవన యానములో ఏకత్రితమైన అమృతమయమైన సంస్కారములు సత్యముగా లేక దేవత్వముగా రూపుగడతాయి. సముద్ర మంథనము వలన రెండూ ప్రకటీకరించబడుట స్వాభావికమే!

శివుడు అమృతస్వరూపుడు! విషపానము చెయ్యగల అంతులేని సామర్థ్యము శివునికి మాత్రమే ఉన్నది. సముద్ర మంథనము తరువాత వెలువడిన విషమును శివుడే కనుక పానము చేసివుండివుండకపోతే దేవతాగణము అమృతమును పొందివుండేదికాదు, అంతేకాకుండా అసత్ స్వరూపమైన మృత్యువు పాలబడేది. కంఠస్థానము లేక విశుద్ధిచక్రము లేక ఆకాశతత్త్వం యొక్క సంపర్కములోనికి వచ్చిన పిమ్మట క్రింద నున్న నాలుగు చక్రములలోని విషము తొలగిపోతుంది. విశుద్ధి చక్రమును దాటి నెమ్మదిగా ఆజ్ఞాచక్రములోకి ప్రవేశించిన మీదట దివ్యప్రకాశ అనుభూతి కలుగుతుంది. సృష్టి గతిశీలమై ఉండుట తప్పనిసరి కదా!! కనుక ఈ విషములు శమించాలంటే భగవానుడు శివుడు ఆకాశతత్త్వముగా నిలచి ఉండాలి.

ఆకాశము విశాలముగానూ మరియు సమభావనతో అందరినీ ఆవరించి ఉంటుంది. ఇది ఎట్టి భేదభావమును చూపించదు. ఎందుకంటే శివుడే అఘోరేశ్వరుడు (శాంత మూర్తి)!! ఆయనకు అన్నిటా సమభావముంటుంది. శాంత మూర్తియైన శివుని కంఠమును మృత్యురూపమైన విషసర్పములు చుట్టుకొని ఉంటాయి. కానీ శివభగవానునిలో జ్ఞానతత్త్వము లేక అమృతతత్త్వము మెండుగా ఉన్న కారణము చేత బ్రహ్మ జ్ఞానము నిరంతరము కాంతులీనుతూంటుంది. ఆ అమృతత్వము విశుద్ధిచక్రములో అధికముగా ఉంచుట చేత మృత్యువుకు మారుపేరైన సర్పముల యొక్క విష ప్రభావము ఆయన మీద పడదు. శివోపాసకులు ఈ అమృతతత్త్వమును పొందిన కారణముగా సర్వదా శివతత్త్వముతో ఓతప్రోతమై ఉంటూ ఈ సమస్త సృష్టి యొక్క మేలు కొరకు అహరహము క్రియాన్వితులై ఉంటారు.

*– అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*

## మీరాబాయి

*మీరాబాయి సత్ప్రవృత్తుల సంవర్ధనం కోసం తన కావ్యప్రతిభను, సాధన యావత్తును ప్రయోగించసాగింది. రాజపుత్ర వంశ మర్యాదకు విరుద్ధంగా ప్రవర్తించటం వల్ల ఆమె భర్త ఆమెకు ఆభూషణాలలో సర్పాన్ని పెట్టి పంపాడు. త్రాగే పానీయంలో విషం పెట్టి పంపించాడు. కానీ మీరా వాటి ప్రభావానికి లోబడకుండా యోగులు, సిద్ధుల వలె తనను తాను రక్షించుకోగలిగింది. సమాజా రాధనే రాజపుత్ర మర్యాదకంటే అనేకరెట్లు శ్రేష్ఠమైనదని ఆమె భావించడం వల్లనే ఇటువంటి అనేక చమత్కారాలు ఆమె జీవితంలో జరుగుతూ ఉండేవి.*

*– ప్రజ్ఞాపురాణ కథల నుంచి*
*అనువాదం: శ్రీమతి నేమాని గౌరీసావిత్రి*

**సుఖాసనములో కూర్చుండి సాధన చేసిన మనస్సు నిశ్చలమగును**

పూజ్య గురుదేవుల అమృతవాణి

# సృజన సైనికులకు దిశానిర్దేశము - 2

*పరమపూజ్య గురుదేవులు తమ అద్వితీయ ప్రబోధములో గాయత్రీపరివార్‌లోనివారిని 'నైష్ఠిక పరిజనులు' అని సంబోధిస్తూ మన పరివార్ ఇతర సంఘముల కన్నా భిన్నమైన విధముగా తయారుచెయ్యబడినది అని చెప్పినట్లు గత సంచికలో మీరు చదివియున్నారు. ఇక్కడ శిక్షణ తీసుకొని కార్యోన్ముఖులవ్వటానికి బయలుదేరుతున్న కార్యకర్తలకు వారు అనుసరించవలసిన కార్యప్రణాళిక, జీవనశైలి - తీర్థయాత్రలు చేసే యాత్రికులు ఏవిధముగా జీవనము గడుపుతారో ఆవిధముగా ఉండాలని తెలియజేస్తున్నారు. కార్యకర్తలు పనిచేసే విధానములో పరావలంబన ఉండరాదు. అంతేకాక వారి ప్రవర్తన, వ్యక్తిత్వము, ఆలోచనల ద్వారా నిజమైన ఆధ్యాత్మికత యొక్క ప్రేరణను యావత్ సమాజానికి అందించే విధముగా ఉండాలి. ప్రస్తుతకాలములో ఆధ్యాత్మికత విషయమై అనేక భ్రాంతులు వ్యాపించియున్నాయి. ప్రజలంతా వ్యర్థమైన అద్భుతాలనే ఆధ్యాత్మికతగా భావిస్తున్నారు. ఫలితముగా సాధారణజనులను ఆత్మసంస్కారము గావించుకునే దిశగా ప్రేరేపించడము అసాధ్యమౌతుంది' అని కూడా వారు తెలియజేస్తున్నారు. రండి! వారి అమృతవాణిని మరింతగా హృదయంగమము చేసుకుందాము!*

## ఆలోచనాపరులైన వ్యక్తులు ముందుకు రండి

భారతదేశములో విలువైనటువంటి వ్యక్తులు నేటికీ ఉన్నారు. ఆలోచనాశీలత ఇప్పటికీ ఎక్కడో ఒకచోట ఉంటూనేవున్నది. లేకపోయినట్లయితే బుద్ధభగవానునికి కొన్ని లక్షలమంది అనుయాయులు; గురుగోవింద్‌సింహ్‌కు లక్షల సంఖ్యలో శిష్యులు లభించి ఉండేవారు కాదు.



ఆవిధమైన తెలివిగల్గిన, విలువైన వ్యక్తుల కోసము నేడు వెదుకవలసిన సమయమాసన్నమైనది. అందుకు తీర్థయాత్రా విధానమే అన్నివిధాలా అనుకూలమైనది. మీరు పదిమంది వ్యక్తులు ఒక జట్టుగా ఏర్పడి గ్రామగ్రామములకు వెళ్ళవలసివుంటుంది. ఐదు గ్రామములు దాటిన తరువాత వచ్చే ఆరవ గ్రామములో మీరు ప్రదక్షిణ చెయ్యవలసివుంటుంది. ప్రదక్షిణలు చేస్తూనే గోడల మీద మంచి మంచి వాక్యాలను వ్రాయండి. ప్రభాతభేరీ సమయములో పదిమంది చేతులలోనూ శంఖం గానీ లేదా ఈల గానీ ఉంచుకోండి. అప్పుడు శంఖం ఊదటం గానీ లేదా ఈల ఊదటం ద్వారా గానీ మీరు ప్రజలను మేల్కొలిపి వారిని ఒకచోట చేర్చి మన సంస్థ గురించీ, 'ఆధ్యాత్మిక, ధార్మికత' లను గురించీ వీలైనంత క్లుప్తముగా ఒక గంటసేపు ఉపన్యాసము చెప్పగలిగితే మంచిది. మీరు ఒక్కమాట చెప్పి 'అయిపోయింది, చెప్పేశాము' అనుకుంటే వాళ్ళు కూడా అంతవరకే విని వది లేస్తారు. అది తప్పు. మనము చెప్పినవి కొన్ని వాక్యాలైనా వాళ్ళు హృదయంగమము చేసుకునే రీతిలో ఉండాలి.

## ఆధ్యాత్మికత అంటే గారడీ కాదు

మాగురించి ప్రజలలో ఇదేవిధమైన అపోహ ఉంది. చాలామంది వ్యక్తులు మమ్మల్ని పెద్ద గారడీవానిగా భావించారు. గురుదేవా! తాము హిమాలయములకు వెళ్ళివచ్చారు గదా! అక్కడ ఏమేమి అద్భుతాలను చూశారు? చూడటమే కాదు, ఏవైనా అద్భుతాలను చెయ్యటము నేర్చుకున్నారా? అని కూడా అడుగుతుంటారు. ఇక్కడే అసలైన సత్యమును మనము గమనించవల్సి ఉన్నది. బాజీగర్‌కు, బాబాజీకి మధ్య ఎంతో అంతరమున్నది. దారి ప్రక్కన కూర్చుని మట్టిని నలిపి అందులోంచి పామును తయారుచేస్తాడు గారడీవాడు. కానీ సాధువులు, సత్పురుషులు, బాబాలు అలాంటి పనులు చెయ్యరు. బాబాజీలు అద్భుతాల నేమీ చెయ్యరు. వివేకానందుడు అలాంటి గారడీల నేమైనా చేశాడా? లేదుకదా? సాధారణజనులు లోభ

**చిత్తము ప్రసన్నత నొందినచో ఏ స్థలములోనైనా కూర్చొని ధ్యానము చేయవచ్చు**

మోహములనే బురదలో కూరుకుపోయి ఎన్నో యాతనలను అనుభవిస్తున్నారు.

**సాధువులు, సత్పురుషులు తమను తాము ఉద్ధరించు కొనటమేకాక; యాతనలను అనుభవిస్తున్న ఎంతోమంది సాధారణజనులను సైతము గట్టెక్కిస్తున్నారు. తాము పయనించే నావలో కూర్చోబెట్టుకొని ప్రజలను ఆవలిగట్టుకు చేరుస్తున్నారు.**

ఎక్కడబడితే అక్కడ చమత్కారములను చేసి చూపిస్తూ తమ స్వలాభము చూసుకునేవారి గురించి మేము చెప్పటము లేదు. ప్రజలు మమ్మల్ని కూడా ఆవిధముగానే భావిస్తే అది పొరపాటే అవుతుంది. మేము గారడీలను, అద్భుతాలను చెయ్యము. సిద్ధులు చూపిస్తూ జేబులో నుండి ఆశీర్వచనాలను తీసి మీ ఒడిలో గుమ్మరించము. మా అసలు స్వరూపమును మీరు గుర్తించటము లేదు. నిజముగా మీకేమీ తెలియదు.

## మా యొక్క అసలు స్వరూపమేమిటి?

**మానవునిలో మానవత్వాన్ని మేల్కొల్పటమే మా అసలైన స్వరూపము. మానవుడిలో దైవాన్ని, దేవత్వమును ఉదయింప జెయ్యాలని కోరుకుంటున్నాము. మిమ్మల్ని ఒక సాధు-సత్పురుషుని వలె, దేవతల వలె, ఋషి వలె తీర్చిదిద్దాలను కుంటున్నాము.** మన మిషన్ యొక్క సమగ్ర స్వరూపాన్ని సంపూర్ణమైన విషయములను మీరు ప్రజలకు తెలియ జెయ్యాలంటే ముందుగా మీరు మా ఆలోచనలను, కార్య విధానములను కొంచెము కొంచెముగా నైనా చెప్పవలసి ఉంది. సమగ్రమైన విషయమును క్లుప్తముగా చెప్పటములో మీరు సమర్థులు కాకపోతే? కాబట్టి ముందుగా మీ మెదడులో, మనస్సులో సంతులితమైన విధముగా ఉండేటటువంటి ఉపన్యాసమును తయారుచేసుంచుకోండి.

## గాయత్రీమంత్రములోని మూడు ప్రవాహములు

మీరు వాళ్ళకి గంగ-యమున-సరస్వతి అని చెప్పండి లేదా గాయత్రీమంత్రములోని మూడు ప్రవాహాలు అని చెప్పండి. ఏదైనాసరే ఇది 'త్రివేణి' అని చెప్పబడుతుంది. గాయత్రీమంత్రములోని మూడు చరణములను సమన్వయము చేస్తూ మీకు లభించిన స్వల్ప సమయములో అందరికీ అర్థమయ్యే విధముగా చెప్పండి. నిజానికి అసలైన ఆధ్యాత్మికత, మతము, భగవంతుని పట్ల భక్తి అన్నీ ఇందులోనే ఉన్నాయి. దీనినే మేము మన సంస్థ ద్వారా ప్రజల హృదయాలలోకి దించి తద్వారా వారి మనస్సులలోకి ప్రవేశించాలనుకుంటున్నాము. మీరు ఇదే విషయమును అక్కడ అనగా ప్రజల ముందు నివేదించండి.

మా గురుదేవులు ధర్మశాస్త్రములను అధ్యయనము చెయ్యటానికి అత్యధిక సమయమును నియోగించారనీ, అంతేకాదు వాటన్నింటినీ సామాన్యజనులకు అర్థమయ్యే రీతిలో అందుబాటులోకి తెచ్చారనీ మీరు వారికి చెప్పవల్సి ఉన్నది. అంతేకాదు. 'ఆ గ్రంథములనన్నింటినీ సంస్కృతము నుండి సరళమైన భాషలోకి తెచ్చారనీ మీరు వారికి చెప్పవల్సి ఉన్నది. అంతేకాదు. యావత్ ప్రపంచములోని అన్ని విశ్వ విద్యాలయ ముల్లోనూ, కళాశాలల్లోనూ కూడా ఈ పుస్తకాలు లభ్యమయ్యే విధముగా వారు కృషిచేస్తారు' అని కూడా మీరు తెలియ జెయ్యండి. తద్వారా ప్రజలకు అసలు హిందూ మతమంటే ఏమిటి? భారతీయ సంస్కృతి, సభ్యతలు ఏవిధముగా ఉంటాయి అన్నది అర్థమౌతుంది.

అతి తక్కువ సమయములోనే అన్ని విషయములను తెలుసుకొనటమే కాదు, అర్థము చేసుకోవాలనే ఆకాంక్ష ఉన్నవారికి 'మా గురుదేవులు మూడు సిద్ధాంతములను నిర్ధారించారు. వారు వ్రాసిన అన్ని గ్రంథములలో ఆ సిద్ధాంతముల సారాంశమే పొందుపరచబడి ఉన్నది. ఇక్కడ మేము మీకు కేవలము ఒక్క అర్ధగంట సమయములోనే ఆ మూడు సిద్ధాంతములనూ చెప్పటానికి వచ్చాము. దయచేసి మీరు శ్రద్ధగా వినండి. రామాయణం, భాగవతం, భగవద్గీత... ఈ మూడింటి యొక్క సారాంశముగా ఆ మూడు సిద్ధాంతములు తయారు చెయ్యబడినవి' అని తెలియజెయ్యండి. ఉదాహరణకి మిఠాయిదుకాణమునకు వెడతాము. అక్కడ జిలేబి, హల్వా, బాదుషా, లడ్డూ, మైసూర్‌పాక్... ఇలా అనేకరకాల పేర్లు కలిగిన మిఠాయిలను మనము చూస్తాము. కొంచెము సూక్ష్మంగా ఆలోచిస్తే ఈ మిఠాయిలన్నింటినీ ఎక్కువ శాతం కేవలం పాలు-పిండి-చక్కెర అనే మూడు పదార్థములతో చేస్తారు. కొన్నింటిలో పాలు, చక్కెర వాడబడితే; మరికొన్నింటిలో పిండి, చక్కెర వాడతారు. ఇవి కాకుండా మరి కొన్ని పదార్థములు అనగా నెయ్యి వంటివి వాడతారు. నెయ్యి కూడా పాల నుండి వచ్చే పదార్థమే కాబట్టి ముఖ్యంగా ఈ పదార్థములే ఉపయోగించబడతాయని మనము నిర్ధారించుకోవాలి. ముఖ్యమైన ఈ మూడు పదార్థములతోనే ఎన్నోరకములైన తీపిపదార్థములను మనము తయారుచేస్తుంటాము.

**ఆత్మ దేనిని సృష్టి చేయజాలదు**

## గురుదేవుల ఆలోచనల సారాంశము

సత్వ-రజ-స్తమో గుణముల కలయికగా ఈ ప్రకృతి ఏర్పడియున్నది. ప్రకృతిలోని సమస్తమైన నిర్మాణములు ఈ మూడింటితోనే చేయబడుతుంటాయి. అదేవిధముగా ఆస్తికత, భగవంతుని పట్ల నమ్మకము, కర్మఫలము-దానియందు విశ్వాసము అనే మూడు అంశముల ఆధారముగా ఆధ్యాత్మికత ఏర్పడి ఉన్నది. మతములన్నీ కూడా ఈ మూడింటి ప్రాతిపదికనే ఆవిర్భవించినాయి. భగవంతుని పట్ల నమ్మకము కలిగి ఉండటము అంటే దానినే భగవద్భక్తి అందాము. ఇది రెండు రకములుగా ఉంటుంది. ఇందులో పూజ-పారాయణ అనేది మొదటిది. ఇది శరీరము వంటిది. దీనికి లోపల ప్రాణము నిండి ఉంటుంది. అదే భగవంతుని పట్ల నమ్మకం అంటే! పూజ వేరు. నమ్మకము వేరు. ఒక వ్యక్తి ఆరు-ఏడు గంటల పాటు పూజ చేసినా అతని హృదయము శూన్యముగా ఉండవచ్చు. అంటే అతను భగవంతుని పట్ల విశ్వాసము లేనివాడు అని భావించవచ్చు.

## మొదటి సూత్రం : ఆస్తికత్వం - భగవంతుని పట్ల నమ్మకం

పూజ చేసే ఒక వ్యక్తి విషయమునకు వస్తే అతడు భగవద్భక్తుడనీ, అతడికి భగవంతుని ఎడ విశ్వాసముందనీ నిర్ధారణగా చెప్పలేము. పూజారి వేరు, భగవంతుని పట్ల విశ్వాసము కలవాడు అంటే ఆస్తికుడు వేరు. పూజారి అని ఎవరిని అంటాం? స్నానం చేసి విభూతి అలదుకుని, కుంకుమ పెట్టుకుని, మాల త్రిప్పుతూ జపం చేసే వ్యక్తిని పూజారి అంటాం. మరి ఆస్తికుడు అని ఎవరిని పిలుస్తాము? **'భగవంతునికి వెయ్యి కన్నులుంటాయి. ఆయన దృష్టిని దాటిపో గలిగిన ప్రదేశమేదీ లేదు. ఆయన న్యాయమూర్తి. ఆయనకు న్యాయ మంటే మక్కువ. కర్మఫలమునకు ప్రాముఖ్యత నిస్తాడు. భగవంతుడు మనం చేసే కర్మను బట్టి ఫలితమిస్తాడు కానీ మనం చేసే పూజను బట్టి కాదు' అని తెలుసుకున్న వాడెవడైతే ఉంటాడో అతడు ఆస్తికుడు.** కేవలం పూజ మాత్రమే చేసే ఏ వ్యక్తినీ భగవంతుడు ఈనాటివరకూ ప్రేమించలేదు, ఇక ముందు ప్రేమించబోడు.

మానవుడిని పరీక్షించటానికి భగవంతుడు రెండు మార్గము లను తయారుచేసి ఉంచాడు. అందులో మొదటిది-కర్మ! 'ఇతడి కర్మ ఎలాంటిది?' అని పరీక్షిస్తాడు. ఒక బంగారునాణెం మనకు దొరికిందనుకోండి. అది మంచిదా? కాదా? అని పరీక్షించ టానికి వ్రేలితో గట్టిగా మ్రోగించి చూస్తాము. మృదువైన సవ్వడివస్తే అది మంచిది (బంగారంది) బంగారంది కాదని లేక ఖట్‌ఖట్‌మని గట్టిగా ధ్వనిస్తే అది పిచ్చిది అని నిర్ధారించు కుంటాము. మంచిపనులు, మంచి ఆలోచనలు చేసేవారు స్వచ్ఛమైన బంగారునాణెం వంటివారు. వారిని భగవంతుడు హృదయమునకు హత్తుకుంటాడు, చేరదీస్తాడు. బోలుశబ్దం వచ్చే పిచ్చి నాణెములను మనం విసరిపారేసినట్లే దుష్కర్మలు, దురాలోచనలు చేసేవారిని భగవంతుడు వీలైనంత దూరంగా ఉంచుతాడు. మేం పూజలు చేస్తున్నాము కదా అని మీరు అనుకోవద్దు. పూజ గురించి ఇక్కడ మాట్లాడటం లేదు. పూజ చేసినా-చెయ్యకపోయినా పరవాలేదు. మన ఆలోచనలు ఏవిధముగా ఉన్నాయనేది ముఖ్యం.

భగవంతుని పట్ల విశ్వాసం కలిగిన వ్యక్తి ఆయనను ఎల్లెడలా చూస్తాడు. తద్వారా తాను చేసే పనిలోని ఔన్నత్యమును చూసుకుంటాడు. కర్మమీదనే మానవుడి ప్రాపంచిక అంటే భౌతికమైన, ఆధ్యాత్మికపరమైన ఉన్నతి ఆధారపడియున్నది. కాబట్టి కర్మననుసరించే మనకు భగవంతుని ప్రేమ కూడా లభిస్తుంది.

## ఆస్తికుడు అంటేనే కర్మయోగి

కర్మయే అన్నింటికన్నా గొప్ప యోగము. గీతలో శ్రీకృష్ణ భగవానుడు కర్మయోగము యొక్క ప్రాముఖ్యతను వివరించాడు. **భగవంతుని పట్ల నమ్మకము కలిగినవాడు అంటే ఆస్తికుడు తన కర్తవ్యములను భగవంతుని యొక్క ఆదేశముల వలె, నిర్దేశముల వలె భావించి వాటిని సక్రమముగా నిర్వహిస్తూ జీవనం సాగిస్తాడు. అంటే అతను చేసే పనులు గానీ, ఆలోచనలు గానీ ఎంతో ఉన్నతంగా ఉంటాయి. ఆస్తికుడిని గుర్తించే విధానమిదే.**

భగవంతుడిని నమ్మినవాడు నిర్భయముగా ఉంటాడు. అతడికి ఎవరిని గురించిన భయం ఉండదు. భగవంతునికి భయపడేవాడు ఇంకెవరికి భయపడాలి? భగవంతునికి భయపడనివానికి అడుగడుగునా భయమే. ఆకును చూసినా, కుక్కను చూసినా, మనిషిని చూసినా భయపడతాడు. ఆస్తికుడు భగవంతునికీ, ఆయన పెట్టిన నియమాలకు, న్యాయమునకు

**జీవాత్మకు తన కర్మననుసరించి తాననుభవించవలసిన సాధనలు లభిస్తాయి**

భయపడతాడు. కాబట్టి అతడు మరెవ్వరికీ భయపడవలసిన అవసరమే లేదు.

### నిర్భయుడైన వ్యక్తియే అందరికన్నా సుఖవంతుడు

'భయం లేనివాడు అందరికన్నా సుఖవంతుడు' అని రామాయణములో చెప్పబడింది. రామచరితమానస్‌లో గోస్వామి తులసీదాసు **'సకల కర్మ కరి థకెఉ గోసాయిు భయే న సుఖీ అభయకీనాయిా॥'** అని చెప్పారు. ప్రపంచములో అభయమును మించిన సుఖం లేదు. రాత్రివేళ గాఢంగా నిద్రపోయేవాడు, రేపటి భోజనం గురించి దిగులు లేనివాడూ ఇంక చింతించవల్సిన అవసరమేముంది? నిరాశచెంది, ఆందోళన పడవల్సిన పని ఏముంది? భగవంతుడు సమస్తమైన భారమును వహించేవాడు. 'ఆయన నాకు తోడుండగా భయమెందుకు?' అని అనుకుంటాడు ఆస్తికుడు.

**జాకో రాకో సాయియాఁ మార్‌సకేన కోయీ ।**
**బాల్ న బాంకా కరసకె జో జగబైరీహోయి ॥**

కష్టార్జితమైన మా సంపదలంటే మాకిష్టం. భగవంతుడంటే మాకెంతో ప్రేమ. మరి రాహుకేతువులు, శనికుజుల గురించి భయపడవలసిన అవసరమేముంది? శత్రువులు మిమ్మల్ని చంపటానికి వస్తే? వాడికి చావుమూడితేనే శత్రువు మిమ్మల్ని చంపటానికి వస్తాడు. ఏమైనాసరే వాళ్ళను ఎదుర్కొంటాము' అంటారు కవి. ఇంతటి ధైర్యమూ, సాహసము నిండి వున్న వ్యక్తినే ఆస్తికుడు అని పిలుస్తాము. **ప్రతి ఒక్క మనిషిలోనూ, ప్రాణిలోనూ భగవంతుని యొక్క ప్రకాశముతో కూడిన జ్యోతిని చూసేవాడు, అందరితోనూ సహృదయముతో మెలిగేవాడూ ఆస్తికుడు అని పిలువబడతాడు.** సహృదయముతో మెలగటం ద్వారా ఇతరులలోని లోపాలను కూడా సవరించగలము.

### ప్రతి ఒక్క మానవుని యొక్క మేలును గురించి ఆలోచించండి

మనిషి సాటి మనిషిని గౌరవించాలి. ఎవరైనా ఒక ఖైదీకి ఉరిశిక్ష అమలుజరుపబడేటప్పుడు పోలీస్‌సూపరింటెండ్, న్యాయమూర్తి, డి.యమ్ మొదలైనవారు నల్లకోటు ధరించి అచ్చటకు వచ్చి టోపీ తీసి నిలబడతారు. అంటే అది ఆ వ్యక్తికి ఇచ్చే గౌరవము, సన్మానము అన్నమాట. అందుచేత మనిషి సాటిమనిషిని గౌరవించాలి అని తెలుసుకోవాలి. ఈ భావన ప్రతి ఒక్కరి హృదయములోనూ ఉండాలి. ఇదే విషయమును తులసీదాసుమహాకవి శ్రీరామచరితమానస్‌లో

**'సీయరామమయ సబ జగ జానీ ।**
**కరఉఁ ప్రణామ జోరి జుగపానీ ॥** అని వివరించారు.

ప్రతి మనిషిలోనూ సీతారాములను దర్శించగలిగితే ఇక ఎవ్వరినైనా బాధపెట్టగలమా? మోసగించగలమా? వారికి దుఃఖమును కలిగించగలమా? అనగా అటువంటి మానసిక స్థితిని మనం అలవరచుకోవాలి అని అర్థం. అప్పుడు ప్రతి ఒక్కరితోనూ ప్రేమతో నిండిన, సానుభూతితో కూడిన, శ్రద్ధా పూరితమైన రీతిలో ప్రవర్తిస్తారు. తద్వారా అతడికి మేలును కలుగజేస్తాము. అతడికి మేలు చేకూరుతుంది అనుకుంటే అవస రమైతే అప్పుడప్పుడూ కొంత కఠినముగానూ వ్యవహరిస్తాము.

ప్రతి ఒక్కరితోనూ సహృదయముతో ప్రవర్తించమని చెప్పటములో దొంగలు, హంతకులు, దోపిడీదారులతో కూడా అలాంటి వ్యవహారమునే నెరపమని చెప్పినట్లుగా భావించవద్దు. అలాంటివారిని శిక్షిస్తేనే బాగుపడతారు. అయితే మన కర్తవ్యం ముడివడియున్న ప్రతి ఒక్క ప్రాణి పట్ల సేవ, సహృదయమూ, ఔన్నత్యముతో ప్రవర్తించటము మంచిది.

*– అఖండజ్యోతి, జులై 2015*
*అనువాదం: శ్రీమతి కృష్ణకుమారి*

### ఐన్‌స్టీన్

*విజ్ఞానం ఒకదాన్ని మించిన మరియొక లెక్కలేనన్ని సుఖసాధనాలను అందిస్తున్నా, ప్రపంచంలో ఈ దుఃఖాలు, కలహాలు ఎందుకు నిర్మూలించబడటం లేదని ఐన్‌స్టీన్‌ని కొందరు ప్రశ్నించారు. ఆయన ఆలోచించి గంభీరంగా "విజ్ఞానం ఎంత వృద్ధి చెందినా సుఖసాధనాలు ఎంతగా ఉత్పన్నం అవుతున్నా మానవుడు మహామానవుడుగా జీవించగలిగే ప్రణాళికను శాస్త్రవేత్తలు తయారు చేయలేక పోవటం వలన ఇవన్నీ తప్పటం లేదని, దేశం, సంప్రదాయం, భాష మొదలైన అన్నిటి గురించి బాగానే ఉంది గానీ, మంచి మనిషిగా జీవించే ప్రణాళికను అందించగలవారే ఎక్కడ కనిపించడం లేదని" ఐన్‌స్టీన్ బదులు పలికాడు.*

*ప్రజ్ఞాపురాణ కథల నుంచి*
*అనువాదం: శ్రీమతి నేమాని గౌరీసావిత్రి*

**జగత్తులోని విచిత్రతకు కర్మయే కారణము**

నావారితో నా మాట

# యుగావతారుని లీలా సహచరులు - సాధువులు, సంస్కర్తలు, అమరులు



### ప్రజ్ఞావతారుని పిలుపు

ఈ కొత్త సంవత్సరంలో వసంత ఋతువుతో పాటే నూతన చైతన్యం అంకురించింది. నిరాకార చైతన్యం చేపట్టిన కార్యకలాపాలన్నీ సాకార మవడానికి పూనుకున్నాయి. నిరాకారమైన ప్రజ్ఞావతార చైతన్యం మళ్ళీ రూపు దాల్చడానికి సుపాత్రులు, సత్పాత్రులు, సమర్థులైన వారిని వెతికే పనిని మొదలుపెట్టింది. శ్రీరాముడు తన ప్రఖర ప్రజ్ఞను సంరక్షించగల, వాహకంగా ఉండగల మహా వీరుడైన హనుమంతుడిని, సుస్థిరభావంతో దృఢంగా పాదం మోపగల అంగదుడిని, నిద్రాణమైన సామర్థ్యాన్ని తన మార్గదర్శనంతో మేల్కొల్పగల జాంబవతుడిని మళ్ళీ ఇప్పుడు వెతుకుతున్నాడు. విశాలమైన శక్తులన్నీ సూక్ష్మంగా, నిరాకారంగా ఉంటాయన్న విషయం తెలిసిందే. ప్రజ్ఞావతారపు పరిస్థితి కూడా ఇప్పుడిదే. యుగసమతుల్యాన్ని కాపాడడానికి, సరిచేయడానికి చాలా చోట్ల ఒకే సారి పెనుగులాడాలి. కాబట్టి దైవీతత్త్వాలతో పరిపూర్ణమైనటువంటి సమర్థులైన లీలా సహచరులు కావాలి.

సూక్ష్మజగత్తులో కొనసాగే ప్రక్రియ-ప్రతిక్రియ అందరికీ తెలిసిందే. గ్రీష్మ, శరద్, వర్ష ఋతువుల్లో వాతావరణం వేరు వేరుగా ఉంటుంది. దాన్ని బట్టే వస్తువులు, ప్రాణుల స్థితి కూడా మారుతూంటుంది. అన్ని ప్రాణులు, మొక్కలతో సహా అందరిని ఉల్లాసంలో ముంచెత్తేదేదో విచిత్ర ప్రవాహం వసంత ఋతువులో ఉంటుంది. మహమ్మారి దగ్గర నుండి యుద్ధోన్మాదం వరకు అన్ని పరిస్థితులు సూక్ష్మ జగత్తులో ఏర్పడతాయి. వాటి ప్రభావం స్థూల జగత్తులో ప్రత్యక్షమవుతుంది. లోకప్రవాహంలో విషపూరిత అవాంఛనీయత నిండి పోవడం వల్ల ప్రశుత్వం, క్రూరత్వంతో పాటు పతన, పరాభవాలు కూడా ఎదురవు తున్నాయి. వీటన్నిటినీ ప్రజ్ఞావతారుని దివ్య పరా చైతన్యం సూక్ష్మజగత్తులోనే ఎదుర్కోవాలి.

### వాతావరణం మార్చాలని సంకల్పించిన ప్రజ్ఞావతారం

ఈ మహావసంతం నుండే ప్రజ్ఞావతారుని పరాక్రమం మొత్తం వాతావరణాన్ని కుదిపేయాలని ప్రతిజ్ఞ పూనింది. దైవేచ్ఛను నెరవేర్చడానికి మొదటి వరసలో నిలబడి మహాకాలునికి చేదోడు వాదోడుగా ఉన్నట్టు కనిపించేందుకు ముందుకొచ్చే జాగృదాత్మల కోసం వేచి ఉన్నారు. అటువంటివారి సహకారం వల్ల ప్రజల మనస్సుల మీద ప్రభావ ముంటుంది. చాలాత్వరలో మార్పు రానున్నది. అవాంఛనీయత వేళ్ళతో సహా విరిచేయబడుతుంది. సరైన విషయాలను సమర్థించాలని అందరి మనసులు ఉవ్విళ్ళూరుతున్నాయి. రాబోతున్న కొత్త సృష్టి కోసం ఉత్పన్నమవుతున్న అనేకానేక సత్ప్రవృత్తుల రూపంలో యుగ ప్రత్యావర్తన ప్రత్యక్షంగా అన్ని వైపులా కనిపిస్తుంది.

ప్రజ్ఞావతార ప్రభావాన్ని శరీర రూపంలో దర్శించుకోవాలి అనుకునేవారు, ఇప్పటి శ్రేష్ఠ వ్యక్తుల సద్గుణాలలో దర్శించుకోవచ్చు. వారి వ్యక్తిత్వంలో, ప్రయత్నాలలో కనిపించే విశాల ఔదార్యం ప్రజ్ఞావతారపు చైతన్య ప్రభావమే. ఎప్పుడైతే యుగాంతరీయ చైతన్యంతో ప్రభావితమైన ఆదర్శవాదులు సృజనాత్మక ప్రయోజనాలకు ఎక్కువ తత్పరతను కనబరుస్తారో, అప్పుడు అది యుగావతారం అందించిన ప్రేరణ వల్లనే అని గుర్తించాలి. అవతార శక్తి సూక్ష్మరూపంతో చేస్తున్న సంధానం వల్లనే సామాన్యులు కూడా సాధువులు, సంస్కర్తలు, అమరులుగా మారడానికి ముందడుగు వేస్తారు.

### సాధువులు, సంస్కర్తలు, అమరులు - యుగావతారుని విభూతులు

సాధువులు, సంస్కర్తలు, అమరుల స్థాయి, సామాన్యుల స్థాయికన్నా ఉన్నతమైనది కాబట్టి వీరిని యుగావతారుని విభూతుల రూపంలో గుర్తించవచ్చు. సాధువులు తమ సజ్జనత్వంతో మానవ జీవన సదుపయోగాల ఆదర్శాన్ని సమాజానికి సమర్పిస్తారు. వారి ఆలోచనలు, కార్యకలాపాలు, విజయాలు అందరి మనసుల్లో ఆదర్శవాదం పట్ల శ్రద్ధ మరియు ఆచరించాలన్న ఉల్లాసం కలిగిస్తూంటాయి. సాధువులు తమ ఉపదేశాలతోనే కాక వారి నడవడిక ఆధారంగా కూడా

**చైతన్యవంతమైన ఆత్మవల్లనే అచేతనమైన శరీరము యొక్క పనులన్నీ జరుగుచున్నాయి**

సంస్కారవంతమైన జీవితాన్ని ఎలా గడపాలో తెలుపుతూంటారు. సాధారణంగా హేయమైన ఉదాహరణలే అంతటా కనిపిస్తూంటాయి. అందుకే చాలా మంది ఆదర్శవాదం అనేది పురాణాల్లో చెప్పుకోడానికే తప్ప దేనికీ పనికిరాదనుకుంటారు. ఆచరించలేము అనుకుంటారు. సాధువులు తమ స్వంత ఉదాహరణతో ఈ నిరాశను తరిమివేస్తారు. తమ ఉత్తమ మానసికస్థితిని ఉదహరించి, ఎలాంటి పరిస్థితులలోనైనా మానవ ఔన్నత్యాన్ని నిలిపి ఉంచచ్చు అనే ధైర్యాన్ని ప్రసాదిస్తారు. నిరాశ, అపనమ్మకాలను రూపుమాపడానికి సాధువుల జైనశైలి ఒక ప్రకాశస్తంభంగా, ప్రాణవంతమైన ఉదాహరణగా ఉంటుంది.

## పరాక్రమానికి ప్రతీకలు సంస్కర్తలు

అవతారుని విభూతులలో అంతకన్నా ఉన్నత స్థాయివారు సంస్కర్తలు. ఇదే పై స్థాయి. ఆత్మనిర్మాణం కోసం సాధువులు చేసే తపస్సు మాత్రమే సరిపోదు. దానికి మరో అడుగు ముందుకేయాలి. ప్రజలలో భ్రష్టు పట్టిన ఆలోచనలను, దుష్ట ఆచరణలను ఎదుర్కోవడానికి ఎంతో ధైర్యం కనబర్చాలి. ఎవరి ఆత్మనిర్మాణం వారి చేతిలో పని. కాబట్టి సాధువుల పని సరళమైనది, పరిమితమైనది. కానీ సంస్కర్తలు ఇతరులను మార్చాలి. అందుకు ఎక్కువ ప్రాణశక్తి అవసరం. గొప్ప వ్యక్తిత్వం, మరింత తీక్షణమైన ధైర్యసాహసాలు, ప్రబల పరిశ్రమ అవసరం. అప్పుడే ప్రజలలో నాటుకున్న అనాచారాలను వదిలించి, మంచి ఆశయాలను అవలంభించుకునేలా ఒప్పించాలి.

లోకప్రవాహంలో కలగలిసిపోయిన విషాన్ని ఎదుర్కోవడం మాత్రమే కాదు సంస్కర్తలు చేయాల్సిన పని. దాంతో పాటు కోరుకున్న మార్పును తీసుకువచ్చి, దానినే అలవాటుగా మార్చడానికి సృజనాత్మకంగా ఆలోచించాలి. వీళ్ళు రెండు వైపులను ఒకేసారి ఎదుర్కోవాలి. సాధువులు బ్రహ్మవేత్త అయి ఉండాలి. కాని సంస్కర్తల్లో బ్రహ్మతేజస్సు అవసరం. విస్తృతమైన మార్పు కోసం ఈ మాత్రం తీక్షణత తప్పదు. వీరిని దేవదూతలుగా పరిగణిస్తారు.

## సంపూర్ణ సమర్పణకు ప్రతీకలు అమరులు

అవతారుని విభూతులలో మూడవ రూపం అమరులు. అంటే అసలైన అర్థం–'స్వ'ని 'పర'కోసం సంపూర్ణంగా సమర్పించుకోవడం. ఆధ్యాత్మికభాషలో దీన్నే సమర్పణ మరియు శరణాగతి అన్నారు. స్వార్థాన్ని పరమార్థంలోకి అంకితం చేయడమంటే లోభమోహాలను, బంధనాలను తెంచి పారేయడం. నా శరీరం, నా కుటుంబం అని గిరి గీసుకోకుండా విశ్వపౌరునిగా మారడం. "వసుధైవ కుటుంబకం" అనే దర్శనాన్ని ఆలోచనల్లో, వ్యక్తిత్వంలోనూ అవిచ్ఛిన్నమైన ఒక అంగంగా మార్చుకోవడం.

ఈ స్థాయి వ్యక్తి గుంపులో కలిసిపోరు. ప్రత్యేకంగా జీవిస్తారు. ఒక విధంగా లౌకిక జీవనాన్ని వదలడం. బ్రతికున్నా చుట్టుపక్కల పరిస్థితులకు అతీతంగా ఉంటారు. వారి దృష్టికోణం, ప్రణాళికలు ఏవీ మరొకరి అభిప్రాయాల మీద ఆధారపడవు; వారి అంతఃకరణమే అన్నీ నిర్ణయిస్తుంది. 'నా' అని చెప్పుకునే బంధువులు, మిత్రులు, పరిచయస్తులు ఇస్తే అనవసరమైన సలహాలు వారిని అంగుళం కూడా కదపలేవు. వారి నీతిని వారే నిర్ధారించుకుంటారు. అటువంటి మహామానవులను ఆత్మబలిదానులైన అమరులు అంటారు.

సాధారణంగా, ఏదైన గొప్ప ప్రయోజనం కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని అమరులు అంటూంటారు. పరమార్థానికి ప్రాణాలర్పించిన వారి పాదాలకు శ్రద్ధాంజలి అర్పించితీరాలి. వారి జీవనగాథను వినడం వల్ల ఆదర్శాలు, ఆదర్శవాదులకు శిరస్సు వంచి నమస్కరించడం వల్ల అద్భుత ప్రేరణల వర్షాన్ని అనుభూతి చెందే అవకాశం లభిస్తుంది. కాబట్టి అమరులను ఎంత స్తుతించినా తక్కువే. అయితే ఒకటి గుర్తుంచుకోవాలి. అమరులందరూ మృత్యువును వరించాల్సిన అవసరం లేదు. ప్రతి అమరుడు ఉరివేయించుకోవడమో, బుల్లెట్టు తినడమో తప్పనిసరి కాదు. స్వార్థాన్ని అంతం చేసి, పరమార్థమునే తన మహత్వాకాంక్షకు కేంద్రం చేసుకుని, అదే ఆలోచనలో తన్మయులై ఉండేవారు మానసిక అమరులవుతారు.

ఇటువంటి భావదశ ఉన్నచోట ఆచరణ కూడా అలాగే ఉంటుంది. అంతఃకరణంలో భావానికి తగ్గట్టుగానే క్రియాకలాపాలను నిర్ధారించుకుంటాం. అవే కార్యాన్వితమవుతాయి. సమర్పణ ఒక గంభీరమైన సాధన. లోభ, మోహ, అహంకారాల బంధనాలను తెంచుకోవాల్సివస్తుంది. ఆదర్శాలకు అనుగుణంగా ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని పూర్తిగా నిర్మించుకోవలసి వస్తుంది. తమని తాము అటువంటి మూసలో ఇముడ్చుకునే వారిని ఆధ్యాత్మిక భాషలో ఋషులంటారు. అమరులు అన్న మాటకు ఇది ఆధ్యాత్మిక రూపాంతరణ.

**చైతన్యమైన ఆత్మ యొక్క ప్రేరణ చేతనే అచేతనమైన శరీరము క్రియాశీలమగుచున్నది**

## ప్రజాసేవకులకు సంపూర్ణ సమర్పణ అవసరం

సాధువులలో, సంస్కర్తలలో ఇంకా అహం మిగిలి ఉంటుంది. కానీ సమర్పణతో ఉన్న వ్యక్తి వాసనలు, కోరికల లోభమోహాలనే కాదు అహంకారాన్ని కూడా విసర్జించాలి. చాలా చోట్ల ప్రజాసేవ చేసేవారికి కీర్తి, గుర్తింపు కావాలనే వాసన తగ్గడానికి బదులుగా పెరగడం చూస్తూంటాం. అయితే దీన్ని పూర్తిగా వదలివేయాలి. సార్వజనిక జీవితంలో లోకేషణ అన్నిటికన్నా పెద్ద అడ్డంకి. ప్రజాసేవకులు చాలా వస్తువులు త్యాగం చేస్తారు, కాని కీర్తి, పరపతుల పట్ల లిప్సను వదులు కోలేరు. అందుకే చాలా సంస్థల్లో, సంగఠనల్లో గందర గోళాలు, కీచులాటలు కనిపిస్తాయి. సార్వజనిక సేవాకార్యాల్లో ప్రజల సహకారం అందకపోవడం వల్ల వచ్చే ఇబ్బందులకన్నా ప్రజా సేవకులు అని పిలవబడేవారి మహత్వాకాంక్షలు నిప్పురవ్వలై అందరికీ ఉపయోగపడే ప్రయత్నాలను నాశనం చేస్తూంటాయి.

యుగావతారుని విభూతులలో గొప్పవారందరికీ సాధువుల కుండే పవిత్రత, సంస్కర్తలకుండే ప్రఖరతతో పాటు ఋషుల తత్వదృష్టి ఉండాలి, అహంకారాన్ని పూర్తిగా విసర్జించాలి. తమ శ్రమ, సమయం, ఆలోచన, ప్రభావాలన్నీ పూర్తిగా పరమార్థం కొరకు అంకితం చేయాలి. ఇటువంటి వారి ప్రతిభ, సామర్థ్యం సామాన్యులతో పోలిస్తే చాలా ఎక్కువ. 'స్వ'ని పోషించుకోడానికే మనిషిలోని చాలా శక్తి హరించుకుపోతుంది. దాన్ని తప్పించుకుంటే అహంకారాన్ని పోషించడానికి వినియోగించే ఇచ్ఛాశక్తి, ఆలోచనా శక్తి, క్రియాశీలత అన్నీ చాలా మిగిలిపోతాయి. దాంతో సామాన్య మనిషి కూడా అసామాన్య స్థాయిలోని పనులు చేయగలుగుతాడు. ఇటువంటి ప్రతిభలు ఎక్కడ, ఎప్పుడు ఉంటే, అక్కడే వింతలు జరుగు తూంటాయి.

## అమరులన్నా ఋషులన్నా ఒక్కటే

ఋషుల కార్యాలన్నీ సాహసంతో కూడినవే ఉంటాయి. తమ వనరులన్నిటినీ పరమార్థంలో ఉపయోగించినప్పుడు వారికి వాజశ్రవుని సర్వమేధ యజ్ఞ దృశ్యాలు కనిపిస్తాయి. లక్ష్యం పట్ల వారి తన్మయత్వం ఎంత ఉంటుందుంటే, అర్జునుడు లక్ష్యాన్ని ఛేదించడం అనే సంఘటన అహర్నిశలూ కొనసాగు తున్నట్టు కనిపిస్తుంది. ప్రాణాల మీద ప్రీతిని వదులుకోవడంతో పాటు వారు తమ వైభవాన్ని, వ్యామోహాన్ని, అహంకారాన్ని వదులుకుని గొప్ప ఉదాహరణను సమర్పిస్తారు.

ఈ స్థాయి మనిషులే ప్రకాశస్తంభాలుగా దేదీప్యమానంగా ఉంటూ తమ కర్తవ్యగరిమతో ఎందరినో ప్రభావితం చేస్తూంటారు. అడుగడుగునా వారు చేసిన త్యాగం, బలిదానాల ఉనికి కనిపిస్తూనే ఉంటుంది. అమరులు చనిపోయాక ఆక్రోశాన్నీ, సంవేదనను రేకెత్తించగలరు. కాని ఋషుల సుష్మ ప్రతి క్షణం స్వర్గీయ శ్రద్ధ, సంవేదనలను ప్రతి ఒక్కరిలో ప్రసరింపజేస్తూనే ఉంటుంది.

## యుగావతారుని లీలా సహచరులు

ఈ ముగ్గురే అవతారుని లీలా సహచరులు – సాధువులు, సంస్కర్తలు, అమరులు. మరో విధంగా చెప్పాలంటే సజ్జనులు, సృజనకళాకారులు, ఋషులు అని కూడా అనవచ్చు. అవతార మూర్తిని ప్రత్యక్షంగా దర్శించుకోవాలనుకునే వారు, ఈ ముగ్గురి విస్తృత తేజస్సును చూసి తృప్తిపడవచ్చు. అవతారుని తీక్షణత ఎంత దేదీప్యమానంగా ఉంటుందో తెలుసుకోవచ్చు.

రాముని సహచరులైనా, శ్రీరామ్ సహచరులైనా, వారు ఏ స్థాయి ఆదర్శాన్ని అలవర్చుకున్నారో, దాన్ని చూస్తే, సూక్ష్మ జగత్తులో అవతారుడు ఎంత శక్తి, ఎంత వేగంతో పని చేస్తున్నాడో తెలుస్తుంది. కృష్ణుడి కాలమైనా, బుద్ధుడి కాలమైనా, స్వతంత్ర పోరాట కాలమైనా, ప్రతీ సారీ కాలం ఒక్కటే నిరూపించింది – అవతారుని చైతన్యం దివ్య ఆత్మలపై అవతరించి, యుగానికి అవసరమైనవన్నీ చేయించుకుంటుంది.

ప్రజ్ఞావతారుని యగచైతన్యం కూడా ఇంతే. మన పరిజనుల్లో ఉప్పొంగే ఉల్లాసం, అకుంఠిత శ్రద్ధను చూస్తే సునాయాసంగా అంచనా వేయవచ్చు. ఈ వర్గంలో ఎవరు తమని తాము సాధువులు, సంస్కర్తలు, అమరుల స్థాయిలో ఇముడ్చుకుంటారో, వారు ప్రజ్ఞావతారుని విభూతులుగా మారే సౌభాగ్యాన్ని పొందుతారు. ఇంత మంది ఆదర్శవాదులు, నిష్ఠావంతులు, పరాక్రమవంతులు, సృజనకళాకారులు, వసంత పర్వానికి పూనుకున్నవారు, అనుకరించ దగ్గ సత్ప్రవృత్తుల సంవర్ధన కలిగినవారు ఉండడం ఒకే విషయాన్ని నిరూపిస్తుంది. నిరాకార ప్రజ్ఞావతారం తనకి అనుకూలమైన ఆత్మలకు నియమిత దిశానిర్దేశాన్నిచ్చి తనకు అనుకూల వాతావరణం ఏర్పడడానికి తత్పరతను పెంచుతూనే ఉంది. ఈ పెరిగిన సక్రియత నవయుగ విహంగాన్ని నిర్ధారిస్తుంది.

*– అఖండజ్యోతి, ఫిబ్రవరి 2016*

*అనువాదం: యం.వి.ప్రసాద్*

**అవిద్య ఉన్నంతవరకు సంసారములోకి రాక తప్పదు**

ఆయుర్వేద వైద్యం-11

# ఆయుర్వేదగుణ పత్రాలు-5

*(గతసంచిక తరువాయి...)*

## శమీపత్రం

సంస్కృతంలో శమీ అంటే పట్టుగూడు లేక దగ్గరగా నేయబడినది అర్థం. కౌరవపాండవులకు మూలపురుషుడైన పురూరవుడు ఈ శమి మరియు రావి చెట్టు కొమ్మలను ఒకదానికొకటి రుద్ది మొట్టమెదట అగ్నిని సృష్టించాడని ఋగ్వేదంలో చెప్పబడింది.

శమీ వృక్షం మధ్యస్థంగా, పచ్చగా ఉండే చెట్టు. చింత ఆకులను పోలిన ఈ శమీవృక్షపు ఆకులు గుత్తులు గుత్తులుగా ఒకదానికొకటి ఎదురుగా ఉంటాయి.

**ఉపయుక్తభాగాలు:** ఆకులు, పూవులు, కాయలు, విత్తనాలు, బెరడు.

**ఔషధగుణాలు:** మూలవ్యాధితో బాధపడేవారు శమీపత్రం కషాయంచేసి వెడల్పాటి పాత్రలో వేసి అందులో కూర్చుంటే ఉపశమనం కలుగుతుంది.

ముఖంపైన ఉన్నటువంటి అనవసర రోమాలపై శమీకాయను గంధంలాగా తీసి రాస్తూ ఉంటే వాటిలో పెరుగుదల తగ్గి క్రమేణా రాలిపోతాయి.

విరేచనాలు, దగ్గు, తలతిరుగుట, చర్మరోగాలు, రక్తస్రావం, నులి పురుగులు - వీటన్నిటికీ ఈ చెట్టు బెరడుతో చేసిన కషాయం మంచి మందు.

## అశ్వత్థ పత్రం

అశ్వత్థ వృక్షం అత్యంత పవిత్రమని భావించబడటం చేత దీనిని కొట్టడానికి ఎవరూ ముందుకు రారు. ఇది హిందూ త్రికూటంతో పోల్చబడింది. దీని వేర్లు బ్రహ్మకు, కాండం విష్ణువుకు, ఆకులు దేవతల పీఠాలకు ప్రతీకలని నమ్మకం. విష్ణువు రావిచెట్టు మొదట్లో పుట్టాడని, ఆ చెట్టును కూడా విష్ణువనే భావిస్తారు.

కార్తీకమాసంలో మూడురోజులు, చైత్రమాసపు పదునాల్గవ రోజున ఈ చెట్టుకు నీళ్ళు పోస్తారు.

రావిచెట్టుకు, వేప లేక అరటిచెట్టుకు పెళ్ళిచేసే ఆచారం ఉంది. ఆ రెండు చెట్లు ఒకేసారి పెరిగితే వాటిని భార్యాభర్తలు అనడం వాడుక.

అమావాస్య, సోమవారం కలిస్తే ఆ చెట్టును పూజించి పెళ్ళి కూడా జరిపిస్తారు. పాప పరిహారం కోసం చెట్టుకు దారంకట్టి 108 ప్రదక్షిణలు కూడా చేస్తారు.

బౌద్ధులకు అశ్వత్థవృక్షం పరమ పవిత్రం. ఎందుకంటే సిద్ధార్థునికి జ్ఞానోదయమైంది ఆ చెట్టు క్రిందనే. తరువాతనే అతడు బుద్ధుడయ్యాడు. అందువలన దీనిని బోధివృక్షం (జ్ఞానవృక్షం) అని పిలుస్తారు.

అశ్వత్థ వృక్షం కింద నాగశిలలను స్థాపించి పూజిస్తారు. దీని సమిధలను హోమంలో ఉపయోగిస్తారు.

ఆయుర్వేదంలో ఉపయోగించే పంచవల్కల ఔషధాల అశ్వత్థం కూడా ఒకటి.

**ఔషధగుణాలు:** అశ్వత్థ పండ్లను తినటం వలన వీరవృద్ధి కలుగుతుంది. పండ్లను ఎండబెట్టి, పొడిచేసి, ప్రతి రాత్రి 5 గ్రాముల పొడిని ఒక గ్లాసుపాలతో చేర్చి తాగితే ఆరోగ్యకరమైన వీర్యాణువుల సంఖ్య పెరుగుతుంది.

కడుపునొప్పితో బాధపడేవారు నాలుగు లేత రావి ఆకులను మెత్తగా దంచి, దానికి తగినంత బెల్లం చేర్చి తింటే ఉపశమనం కలుగుతుంది.

రావి బెరడు కషాయం చేసి తాగితే ఎలాంటి జ్వరమైనా నయమవుతుంది. రావిచెట్టు బెరడును మెత్తగా దంచి, పొడిచేసి దానిని నువ్వుల నూనెలో కలిపి రాస్తే కాలిన గాయాలు త్వరగా మానిపోతాయి.

కీళ్ళనొప్పులు ఉన్నవారు ఈ బెరడు కషాయాన్ని తాగవచ్చు. అంతేకాక బెరడును పొడిచేసి తేనెతో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

వాంతులయ్యేవారు అశ్వత్థ వృక్షపు బెరడును కాల్చి, భస్మం చేసి నీటితో కలుపుకొని తాగాలి.

మూత్రకోశ వ్యాధులకు ఈ భస్మం మంచి మందు.

**ఆత్మ తన శరీరమును ఉపాధిగా చేసికొని కష్టసుఖములననుభవించును**

## అర్జున పత్రం

ఇది ఆకుపచ్చగా ఉంటుంది. దీని కాండం నీలం కలిసిన బూడిదరంగులో ఉండి మహావృక్షంలాగా పెరుగుతుంది. ఇది 20 నుండి 25 మీటర్లు ఎత్తుకు పెరుగుతుంది. చిన్న చిన్న కొమ్మలతో, ఎదురాకులతో మందపాటి ఆకులను కలిగి ఉంటుంది.

దీని పువ్వులు మంచి వాసన కలిగి ఉంటాయి.

**ఔషధగుణాలు:** హృద్రోగులు దీని బెరడుతో కషాయం చేసి తాగితే మంచిది. అర్జున, ఖదిర, అరగ్వధ ఔషధులతో కషాయం చేసి తాగాలి. ఆ చూర్ణంతో కొద్దిగా పసుపు చేర్చి ఒంటికి రాసుకోవాలి.

రక్తహీనత ఉన్నవారు ఈ బెరడుతో కషాయం చేసి దానికి కొద్దిగా తేనె కలిపి తాగితే రక్తవృద్ధి అవుతుంది.

ఎముకలు విరిగినప్పుడు బెరడు కషాయాన్ని తాగితే ఎముకలు త్వరగా కలపటానికి వీలవుతుంది.

అర్జున బెరడును పొడిచేసి, చిటికెడు పొడిని తేనెలో కలిపి తీసుకుంటే రక్తస్రావం తగ్గుతుంది. ఈ మిశ్రమం మొటిమలకు కూడా మంచి మందు.

మలవిసర్జనలో రక్తం పడుతున్నపుడు ఈ బెరడు పొడిని మేకపాలలో కలిపి తాగాలి.

## అర్కపత్రం

అర్క అంటే పూజింపతగినదని అర్థం. అర్కమణి వాజీకరణం (సంతాన సామర్థ్యవర్ధిని) లాగా పనిచేస్తుందని చెప్పబడింది. ఈ చెట్టు ఆకులు, పూలు తెంపితే తెల్లటి పాలు కార్చుతుంది. పువ్వులు తెల్లగా, గుత్తుగా ఉంటాయి. ఒకే తొడిమకు రెండు కాయలుంటాయి. విత్తనాలు పట్టుకుచ్చులాగా ఉండి, గాలితోపాటు ఎగిరి బీజవ్యాప్తికి తోడ్పడతాయి.

ఇందులో రెండు రకాలున్నాయి. 1) తెల్ల జిల్లేడు 2) లేత నేరేడుపండు రంగులో పూలు పూస్తుంది లేదా నల్ల జిల్లేడు అని కూడా అంటారు. కానీ రెండింటిలోనూ సమాన ఔషధగుణాలున్నాయి.

**ఉపయుక్తభాగాలు:** వేరు బెరడు, ఆకు పూలు, పాలు.

**ఔషధగుణాలు:** ఆ చెట్టులోని ఏ భాగాన్నైనా మందులో వాడాలంటే ముందు నీడలో ఆరబెట్టి, మెత్తగా పొడిచేసి ఆవు పాలలో నానబెట్టి మళ్ళీ ఆరబెట్టాలి. ఈ విధంగా ఏడుసార్లు చెయ్యాలి. అలాగే ఎనుము పాలలో కూడా ఏడుసార్లు నానబెట్టి ఆరబెట్టాలి.

ముఖంపై నల్లమచ్చలున్నవారు జిల్లేడు వేరును నిమ్మరసంలో అరగదీసి దానికి కొద్దిగా పునుగ చేర్చి మచ్చలపై మృదువుగా రాయాలి. కాలిలో గుచ్చుకున్న ముల్లు తీయగానే జిల్లేడుపాలు రాస్తే ముల్లు యొక్క విషానికి విరుగుడులా పనిచేస్తుంది.

మూలవ్యాధితో ఉన్నవారు ఈ పాలకు కొద్దిగా పసుపు కలిపి నొప్పి ఉన్నచోట రాస్తే ఉపశమనం కలుగుతుంది.

జిల్లేడు కాండమును పళ్ళుతోము పుల్లగా వాడవచ్చు అలా చేస్తే పంటి నొప్పి తగ్గుతుంది. గజ్జి, వాపు, మంట ఉన్నచోట. అంతేకాక క్రిమికీటకాలు కుట్టినచోట జిల్లేడు పాలను రాస్తే ఉపశమనం కలుగుతుంది.

కేవలం 21 ఆకులు, పూలచెట్ల ద్వారానే ఎంతో ఆయుర్వేద వైద్యవిజ్ఞానాన్ని మానవాళికి అందించిన ఆ మహాగణపతికి 'ప్రణమామ్యహం.'

సమాప్తం

## యుగనిర్మాణ - కార్యశీలురు

*యుగనిర్మాణ కార్యక్రమాల చేపట్టుటకై రానున్న రోజులలో మేము అనేక రచనాత్మక మరియు సంఘర్షణాత్మక ప్రక్రియలను ప్రారంభించవలసి ఉన్నది. వీనిలో భాగస్వాములగుటకై కర్మవీరులు, భావనాశాలురు ప్రతిభా శీలురైన ప్రబుద్ధ వ్యక్తుల అవసరం ఎంతగానో ఉంది! కావున తమ శేషజీవితాలను ఈ పుణ్య కార్యక్రమాల చేపట్టుటకై సమర్పించి, వారి సంపూర్ణ ఆలోచనలను ఆకాంక్షలను ఆయాలక్ష్యాలపై కేంద్రీకరించవలసి ఉన్నది! మీ యొక్క సంకీర్ణ స్వార్థచింతనల వీడి, విశ్వసౌభాగ్యం కొరకై పాటుపడుటలోగల ఆనందానుభూతులను, గర్వ కారణంగా భావించి, గౌరవమన్ననల అనుభవంలోనికి తెచ్చుకోండి! ఇట్టి ప్రబుద్ధ ఆత్మలకు భారతావనిలో కొదువ లేదు! వీరంతా తాము మేల్కొని, ఇతరుల మేల్కొల్పి, నిలబెట్టి లక్ష్యసాధన దిశగా కదలిపోతారు!*

*హిందీ మూలం : అఖండజ్యోతి డిసెంబరు 2015*
*తెనుగుసేత : ఎ. శారద*

**శరీరధారణకు కారణము కేవలము అహంకారమే.**

# స్ఫూర్తిదాయక గాయత్రీపరివార్ సభ్యులు - 22

## శ్రీ కాసం అశోక్‌గుప్త, జగిత్యాల



శ్రీ కాసం శివరాజ్ గుప్త, శ్రీమతి రాజేశ్వరి దంపతులకు 1958 జనవరి 26న జగిత్యాల, కరీంనగర్ జిల్లాలో శ్రీ అశోక్‌గుప్త జన్మించారు. వస్తుతః వీరిది వ్యాపార కుటుంబం. వీరి తల్లిదండ్రులు భగవద్భక్తులు. ఆనాడే గాయత్రీ మంత్ర విశిష్టతను తెలిసి ఉన్న వారైనందున వీరి తండ్రిగారు నిత్యం గాయత్రీ మంత్రోపాసన చేసెడివారు. తన చుట్టు ప్రక్కల ఉన్నవారికి కూడా గాయత్రీ మంత్రాన్ని విశిష్టతను తెలియజేస్తూ వారిద్వారా కూడా గాయత్రీ మంత్రాన్ని జపింప జేసెడివారు. జగిత్యాలలోనే శ్రీ అశోక్‌గుప్తగారు ఇంటర్ మీడియట్ వరకు చదివి, కులవృత్తియైన వ్యాపారములో ప్రవేశించారు.

1990వ దశకంలో జగిత్యాల పట్టణానికి మున్సిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్న శ్రీ బాదం ప్రకాష్‌గారితో వీరికి పరిచయం ఏర్పడింది. శ్రీ బాదం ప్రకాష్‌గారి ద్వారా గాయత్రీ మంత్ర విశిష్టత, తదుపరి పూజ్యగురుదేవుల సాహిత్య పరిచయం వీరికి కలిగింది.

అటుపిమ్మట గుంటూరు పట్టణంలో ఉంటూ గాయత్రీ ప్రచారాన్ని నిర్వహిస్తున్న శ్రీ తుమ్మూరి శివరామకృష్ణారెడ్డిగారితో పరిచయం కలిగి, మాసపత్రికకు చందాదారునిగా నమోదై ఆ పత్రికను క్రమం తప్పక చదువనారంభించారు. ఆనాడు అలవడిన స్వాధ్యాయము క్రమక్రమంగా వీరిలో బలంగా వేళ్ళూనుకొన్నది. దీనిలో భాగంగా రెండు పర్యాయాలు గాయత్రీ శక్తిపీఠము, నారాకోడూరు, గుంటూరు జిల్లాను సందర్శించుట జరిగింది. సాహిత్యాన్ని ఖరీదుచేసి స్వాధ్యాయం చేయుట ప్రారంభించారు. దీనితో శ్రీ గుప్త గారికి పూజ్య గురుదేవుల పట్ల ఆరాధ్యభావన పెరిగి, వారి సాహిత్యాన్ని, మాసపత్రికకు పదిమందికి చేర్చెడి బాధ్యతను స్వీకరించారు. చిట్‌ఫండ్ వ్యాపారాన్ని తనవృత్తిగా ఎంచుకొని, చిట్స్ నిర్వహిస్తూ తన నిత్య జీవితంలో అనేకానేక మందితో పరిచయాలు పెంచుకొన్నారు. ఈ పరిచయాలను ఆధారంగా చేసికొని, వీరికి పూజ్య గురుదేవుల ఆలోచనలను, వారి సాహిత్యం ద్వారా తన పరిచయస్థుల మనస్సులలో, హృదయాలలో నాటసాగారు. ఈ రీతిగా యుగశక్తిగాయత్రి మాసపత్రిక ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక చింతనలను వ్యాప్తిచేయుచున్నారు. ప్రతినెలా 60 పత్రికలను గాయత్రీ చేతనాకేంద్రము హైదరాబాద్ నుండి తెప్పించుకొని జగిత్యాల పట్టణములో ఇంటింటికి పంచుచున్నారు.

ఇదేరీతిలో పూజ్యగురుదేవుల సాహిత్యాన్ని కూడా మరికొందరికి అందజేసి, తద్వారా యుగశక్తి గాయత్రి పాఠకుల సంఖ్యను 108కి చేర్చాలనెడి ఒక సంకల్పాన్ని గైకొని, సంకల్పబద్ధంగా పనిచేయుచున్నారు.

ఇట్టివీరికి పరమపూజ్యగురుదేవులు, పరమవందనీయ మాతాజీల సూక్ష్మసంరక్షణ లభించాలని, వీరికి ఆయురారోగ్య, ఐశ్వర్యాలు సమకూరాలని కోరుతూ, యుగశక్తిగాయత్రి ఆ అఖండ గురుసత్తాను ప్రార్థించుచున్నది.

## శ్రీ గడ్డం బుచ్చిరెడ్డి, జగిత్యాల



శ్రీ గడ్డం రాజిరెడ్డి, శ్రీమతి ఎలువక్కల దంపతులకు 7 ఏప్రిల్ 1938లో రాంపురం గ్రా॥, మల్యాల మం॥, కరీంనగర్ జిల్లాలో జన్మించారు. హెచ్.ఎస్.సి. వరకు చదివి తదుపరి జగిత్యాల, కరీంనగర్‌లలో ఉపాధ్యాయ వృత్తికై శిక్షణ పొంది ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. ఈ వృత్తిలో కొనసాగుతూ 1996లో ఉద్యోగ విరమణ చేశారు.

సహచర ఉపాధ్యాయులైన శ్రీ ఆదెపు గంగారామ్‌గారి ద్వారా ప్రభావితులై గాయత్రీ పరివార్‌తో పరిచయం కలిగి నారాకోడూరు గ్రా॥, గుంటూరు జిల్లాలో వేంచేసియున్న గాయత్రీ శక్తిపీఠాన్ని సందర్శించారు. డా॥ తుమ్మూరి శివరామకృష్ణారెడ్డిగారి ప్రవచనాలకు మరింతగా ప్రభావితులై పూజ్య గురుదేవుల సాహిత్యాన్ని మాసపత్రికను పఠిస్తూ

**భోగాల పట్ల ఆకర్షితుడైన ఆత్మ, అహంకారాదులతో కూడి జీవుని కార్యములకై ప్రేరేపించును**

గాయత్రీ పరివార్ ఆలోచనలకు మరింత చేరువై, పూజ్య గురుదేవుల ఆలోచనా ప్రవంతిని తన జీవితంలో ఒక భాగంగా చేసికొని, సమర్పణాభావంతో గాయత్రీ పరివార్‌చే నిర్వహింప బడెడి యజ్ఞయాగాదులలో భాగస్వామియై చరించసాగారు. యాగనిర్వహణవేళలలో నిర్వాహకులకు తన చేతనైనంత సహాయాన్ని అందిస్తూ ఈ ముదిమివయస్సులో (77 సంవత్సరములు) కూడా అలుపెరుగని రీతిలో పనిచేయుట అత్యంత ముదావహం. యజ్ఞకుండీలు అమర్చుట దగ్గర నుండి తిరిగి యజ్ఞానంతరము యజ్ఞ సామన్లను భద్రపరచుట వరకు తన వంతు సహకారాన్ని అందించుట వీరి ప్రత్యేకత.

ఇదే స్ఫూర్తితో, ప్రేరణతో యుగశక్తి గాయత్రీ మాస పత్రికలను పాఠకుల ఇంటింటికి చేర్చుటలో శ్రీ అశోక్‌గుప్తా గారికి చేదోడు వాదోడుగా నిలిచి అత్యంత శ్రద్ధాసక్తులతో ఈ పనిని నిర్వహిస్తున్న శ్రీ బుచ్చిరెడ్డి అభినందనీయులు.

వీరికి సదా ఆ అఖండగురుసత్తా ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుచూ యుగశక్తి గాయత్రి ప్రార్థిస్తున్నది.

## మాయ

*ఒకనాడు నారదుడు 'మాయ అనగా ఏవిధంగా ఉంటుందని' ప్రశ్నించగా భగవానుడు చిరునవ్వుతో – 'ఏదో ఒకరోజు నీకు ప్రత్యక్షంగా చూపగలను' అని చెప్పాడు.*

*ఒకసారి అవకాశం కొద్ది భగవానుడు, నారదునితో కలసి మర్త్యలోకానికి రావటం జరిగింది. వారికి మార్గమధ్యంలో ఒక ఇసుక ఎడారి ఎదురైంది. పరమాత్మ నారదునితో 'నారదా! నాకు బాగా దాహమేస్తున్నది. ఎక్కడ నుంచైనా కాస్తంత జలాన్ని తీసుకురావలసింది' అని చెప్పాడు. నారదుడు కమండలంతో బయలుదేరాడు. కొద్దిదూరం పోయిన పిదప నిద్ర ముంచుకురాగా, ఒక ఖర్జూర పొదలో నిద్రపోయాడు. జలం తేవాలనే విషయమే మరచిపోయాడు.*

*నిద్రలో ఒక మంచి కల కన్నాడు. కలలో ఆయన ఒక వనవాసి ఇంటిముందుకు చేరి, తలుపు కొట్టగానే, ఒక సుందర యువతి తలుపు తెరిచింది. నారదునకు ఎంతో ఆనందమనిపించిలోనికి ప్రవేశించి, ఆమెతో మాటలు కలిపాడు. నారదుడు తనను పరిచయం చేసుకొని, అందగత్తె అయిన ఆ భిల్లు కన్యతో వివాహ ప్రస్తావన చేశాడు. ఆమె కుటుంబ పరివారమంతా దీనికొప్పుకొని వెంటనే అన్ని ఏర్పాట్లు కావించి వారిరువురికి వివాహం జరిపారు. నారదుడు అందమైన భార్యతో కలిసి ఎంతో ఆనందంగా రోజులు గడిపాడు. కొద్ది కాలంలోనే వారికి ముగ్గురు పుత్రులు కలిగారు.*

*ఒకరోజు భయంకర వర్షం కురవటంతో గుడిసెకు దగ్గరలోనే ఉన్న నదికి వరద వచ్చింది. నారదుడు తన కుటుంబంతో కలసి ప్రాణాలను రక్షించుకొనే నిమిత్తం పరుగులు తీసాడు. వీపు మీద, చంకల్లో బిగించి పట్టుకున్న ముగ్గురు పిల్లలు ఆ భయంకర వరదలో కొట్టుకుపోయారు. చేతితో పట్టుకొన్న భార్య కూడా చేయి జారడంతో అదే వరదలో పిల్లలతోపాటు కొట్టుకుపోయింది.*

*ఎలాగో తీరం చేరిన నారదుడు, తన కుటుంబమంతా పోగొట్టుకొని కుమిలి-కుమిలి ఏడ్వసాగాడు. నిద్రలోనే వచ్చిన కలతో ఒక గంట కాలం గడచిపోయింది. ఆయన ముఖం ద్వారా ఏడుపు రోదన కూడా రాసాగింది. ఆ పొదలో సగం నిద్రలో కునికిపాటుతో పడి ఉన్నాడు. భగవంతుడు అంతా తెలుసుకొని, నారదుణ్ణి వెదుకుతూ ఖర్జూర చెట్ల గుంపు వద్దకు చేరి నిద్రిస్తున్న నారదుణ్ణి మేలుకొల్పాడు. కళ్ళ నీరు తుడుచుకొని నారదుడి ఏడుపుని ఆపాడు. నారదుడు కంగారుగా లేచి కూర్చున్నాడు. భగవంతుడడిగాడు – "నా కొరకు జలం తీసుకురావటానికి వెళ్ళావు కదా. ఏమయ్యింది?" అందుకు నారదుడు జవాబిస్తూ "తనకు కలలో జరిగిన ఘటన వరదలో కుటుంబం కొట్టుకుపోయిన విషయాన్ని వివరిస్తూ క్షమాపణ కోరాడు." ఇప్పుడు 'మాయ' కు లోనగుట అనగా ఏమిటో తెలిసివచ్చిందా? నారదా! అన్నాడు భగవానుడు.*

*– అఖండజ్యోతి, ఫిబ్రవరి 1990*

*అనువాదం: జి. చెన్నకేశవరావు*

**జీవాత్మమే కర్త మరియు భోక్త - ఇది సత్యము**

# అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞముపై ఒక నివేదిక

అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞము, తమిళనాడు రాష్ట్రము లోని నాగర్‌కోయిల్ జిల్లాలోని కన్యాకుమారి, వివేకానందపురం వద్ద 2016 జనవరి 28వతేది నుండి 31వ తేది వరకు జరిగింది.

స్వామి వివేకానంద అమెరికా దేశంలోని చికాగో నగరంలో జరుగనున్న సర్వమత సమ్మేళనంలో పాల్గొనుటకై సాగించిన యాత్రలో భాగంగా కన్యాకుమారి గ్రామాన్ని (నేటి పంచాయతి, విహార కేంద్రము) సందర్శించుట జరిగింది. అచ్చట త్రిసంద్రములు (బంగాళాఖాతము, హిందూ మహా సముద్రము మరియు అరేబియా మహాసముద్రము) కలిసి భారతమాత పవిత్ర చరణాలను స్పృశిస్తూ ఉంటాయి. సూర్యుడు తూర్పున బంగాళాఖాతములో ఉదయించి పశ్చిమాన అరేబియా సముద్రంలో అస్తమించెడి దృశ్యములు అత్యంత నయనా నందకరంగా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. ఇంద్ర ధనుస్సు మార్గాన్ని తలపిస్తూ ఉంటుంది. ఇచ్చటి సూర్యుని గమనము- ఇంతటి సుందర దృశ్యాన్ని గాంచి పరవశించిన వివేకానందుడు సముద్రాన్ని ఈదుకుంటూ సముద్రంలో వెలసియున్న బండరాతి శిలపై ఒంటరిగా 3 రాత్రులు, 3 పగళ్ళు ధ్యానంలో లీనమైపోయారు. ఈ ధ్యాన సమయంలో తన జీవిత లక్ష్యాన్ని స్థిరపరచుకొని తదను గుణంగా తన భావి కార్యాచరణను రూపొందించుకొనుట జరిగింది. అదే శిలపై కొద్దిదూరంలో దేవీ కన్యాకుమారి ఒంటికాలిపై ఘోర తపస్సు గావించిన చోట పాదముద్రతో కూడిన తపోస్థలి కూడా ఉన్నది.



వివేకానందుడు దేవి పాదముద్రపై తన దృష్టి పడేలా ధ్యానం చేశాడు. ధ్యానానంతరం స్వామి తన విదేశీయానా నికి ఉద్యమించాడు. ఇదే రాతిశిలపై "ఏకనాథ్ రనడేగారి నిర్విరామకృషితో ఒక అత్యంత సుందరమైన స్మారక మందిరము సర్వజన ఆమోదంతో గ్రానైట్‌రాతితో నిర్మించబడింది. దీనికి అభిముఖంగా "దేవీ కన్యాకుమారి" పాదముద్రను పరిరక్షిస్తూ మరో గ్రానైట్ రాతితో సుందర మందిరము నిర్మింప బడింది. ఈ రీతిగా చారిత్రాత్మక శక్తి కలిగి 3000 సంవత్సరాల పైచిలుకు కాలము నుండి పూజలందుకొనుచున్న దేవి కన్యా కుమారి వేంచేసియున్న ఈ స్థలాన్ని 41వ అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞవేదికగా ఎంచుకొన్నది అఖిలవిశ్వగాయత్రీ పరివార్ నాయకత్వం.

ఇట్టి మహత్తు కలిగియున్న చారిత్రాత్మక క్షేత్రములో, తీర్థస్థలిలో జరుగుచున్న గాయత్రీ యజ్ఞాన్ని తిలకించి దానిలో పాలుపంచుకొనవలయుననెడి తీవ్రకాంక్షతో భారతదేశ నలుమూలల నుండి అనగా కాశ్మీరము నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్‌లోని ద్వారక నుండి అస్సాం వరకు గల మానవరూప దేవిదేవతాలంతా విచ్చేయుట జరిగింది. దాదాపు పదిహేనువేలమంది ఈ యజ్ఞ క్రతువులో పాల్గొన్నారు.

28వ తేది సాయంత్రము 5,111 కలశాలతో శోభాయాత్ర జరిగింది. ఈ యాత్రలో పాల్గొనిన గాయత్రీపరివార్ పరిజనులు వారివారి సంప్రదాయ దుస్తుల ధరించి మనో రంజకంగా కన్నులకింపుగా యాత్రలో పాల్గొన్నారు. దీనిలో ప్రత్యేకంగా చెప్పదగినది రష్యా, ఉక్రెయిన్ దేశాల నుండి 12 మంది స్త్రీలు భారతీయ సంప్ర దాయదుస్తులు ధరించి శోభయాత్రలో పాల్గొనుట మిగుల ఆనందదాయకం. ఒకే విశ్వం ఒకే భాషకు నాందీ ప్రస్తావన జరిగింది. నవయుగ నిర్మాణానికి సంకేతం. పరిజనులు శోభాయాత్ర ముగించుకొని యజ్ఞశాలలో ప్రవేశించ గానే ఒక్కసారిగా యావత్ యజ్ఞశాల పసిమి వర్ణము దాల్చింది. 120 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న వివేకానంద పురములో ఈ అశ్వమేధయజ్ఞాన్ని నిర్వహించారు.

సాగరతీరాన ఉదయించే సూర్యునికి అభిముఖంగా కూర్చొని

**పురుషార్థ కర్మల వలననే ప్రారబ్ధము తద్వారా పునర్జన్మ కలుగుచున్నది**

అరుణారుణ కాంతులీనుచున్న బాలభానుని సన్నిధిలో 29వ తేదిన మూడు శరీరాల ధ్యానం, పూజ్యులు ఆదరణీయ డా॥ ప్రణవ్‌పండ్యాగారి నేతృత్వంలో ప్రాతఃకాల ధ్యానాన్ని వేలమంది చేశారు. అదేరీతిలో 30వ తేదిన పంచకోశ సాధన ధ్యానం చేయుట జరిగింది.



29వ తేది సూర్యోదయస్థానము (సన్‌రైజ్ పాయింట్) వద్ద సముద్ర తీరాన, వేదికను ఏర్పాటు చేశారు. వేదికపై ఆదరణీయ డా॥ ప్రణవ్ పండ్యాగారు, శ్రద్ధేయ శైలబాలదీది గార్లు ఆసీనులైనారు. మూడు సంద్రాల కూడలి, ఉదయ సంధ్యా సమయం -సముద్ర తరంగాల సవ్వడి లయ బద్ధంగా సాగుచున్నది. పక్షులకిలకిలా రాగాలు వీనులవిందు చేస్తున్నాయి. సముద్రుని నుండి మలయమారుతం వీస్తున్నది. మేను పులకింపజేస్తున్నది. వేదికపై నుండి ధ్యానానికి ప్రేరణ మార్గదర్శనం ఇస్తున్నారు. “మనం ఒంటరిగానే ఈ లోకం లోనికి వచ్చాం. వెళ్ళేటప్పుడు ఒంటరిగానే వెళ్ళిపోతాం! ఈ మధ్యకాలంలో మనం పెంపొందించుకున్న మన వ్యక్తిత్వమే మనకు ఆనవాళ్ళుగా నిలిచిపోతుంది. కావున వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోండి.

భారతీయ సంస్కృతీ పతాకాన్ని చేబూని విదేశాలకు బయలుదేరుటకై ఇచ్చటనే సంకల్పంచేశారు. శ్రీ వివేకానందుడు ఇచ్చటి దేవీకన్యాకుమారి నుండి శక్తిని పొందారు. విశ్వంలో 75 శాతం నీటితో నిండి ఉంది. అట్లే మన శరీరంలో కూడా అత్యధిక శాతం నీటితో నిండి ఉంది. విశ్వానికి, మన శరీరానికి అత్యంత దగ్గర సంబంధమున్నది. మనల్ని గురించి మనం తెలిసికొనుటకై ధ్యానాన్ని మాధ్యమంగా ఎంచుకొనడ మైంది. విశ్వమంతా వ్యాపించి ఉన్న “ఓంకార స్వరాన్ని మనమున దాల్చండి. మరో ఆలోచనను మీలోనికి ప్రవేశించనీయకండి. గాయత్రీ మంత్రాన్ని జపించండి. మనశరీరంపై పేరుకొన్న మురికిని సబ్బు ఏవిధంగా శుభ్రపరుస్తోందో అదే రీతిలో ధ్యానం మన అంతఃకరణలో నిండియున్న మలినాన్ని శుభ్రపరుస్తుంది. జపం ద్వారా మన వ్యక్తిత్వాలను అనునిత్యము మెరుగు పరుచుకొందాం.

పూజ్యగురుదేవుల మూడు శరీరాల ధ్యానాన్ని స్ఫురణకు తెచ్చుకోండి. ఉదయించే ఆ సూర్యుని బంగారు కిరణాలు మీ అంతఃకరణాన్ని సువర్ణమయం, తేజోమయం చేస్తున్నాయి అని భావించండి. మనం ఎన్నింటిపైనో ధ్యానం చేస్తుంటాం! కాని చేయవలసిన దానిపై అనగా భగవంతుని గురించి ధ్యానించుట మరచాం. విధేయాత్మకతను మీ లోపలికి అవిధేయాత్మను మీ నుండి బయటికి పంపించండి. విశ్వానికి సూర్యుడు ఎట్టివాడో, శరీరానికి నాభి అట్టిది. సూర్యశక్తి అదే సవితాశక్తి నాభిద్వారా లోనికి ప్రవేశించిన, అంతర్‌జాగరణ జరుగుతుంది. విరాట్ స్వరూపం సముద్రం. దీనిలో నుండి సూర్యుడు, సవితాశక్తి ఉద్భవిస్తున్నది. అట్లే శరీరంలోని అంతఃకరణ నుండి నిష్ఠ, తేజస్సు, శ్రద్ధ ప్రకటితం కావాలి. గ్రహాలకు అధిపతి సూర్యుడు. ఇట్టి కోట్లాది సూర్యులకు అధిపతి పరమాత్మ ఓం! *భాస్కరాయ విద్మహే! దివాకరాయ ధీమహి తన్నో సూర్యాయ ప్రచోదయాత్.* ఈ రీతిగా ఆ రోజు మూడు శరీరాల ధ్యానం ముగిసింది.

28-01-2016 సాయంత్రము 6 గం॥లకు కలశ శోభ యాత్ర అనంతరం ఆదరణీయ డా॥ ప్రణవ్‌పండ్యాగారు పరివార్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. “సూర్యుని మాధ్యము, తేజస్సు ద్వారా మనమంతా తేజస్వులమవుతున్నాం”. మన నిత్య జీవితానికి, కురుక్షేత్రానికి మధ్య గల సారూప్యతల తెలుపుచూ ఇలా ప్రవచించారు. “శ్రీకృష్ణుడు, అర్జునుని రథాన్ని ఇరుసైన్యాల మధ్యకు తీసికొనివెళ్ళి నిలిపాడు. శత్రుపక్షాన నిలిచి ఉన్న తాత భీష్మాచార్యుని, గురువు ద్రోణాచార్యుని, గురుపుత్రుడు అశ్వత్థామను, కృపాచార్యుని తదితర బంధు మిత్రులను గాంచి, విషణ్ణవదనుడై యుద్ధముపట్ల నిరాసక్తుడై అర్జునుడు అస్త్రసన్యాసముగావించాడు. కర్తవ్యతా విముఖుడై

**ఆత్మ పురుషుడు ఇద్దరూ అనాదులే**

నాడు. దీనిని చూచిన శ్రీకృష్ణుడు, అర్జునునికి ధైర్యము చెప్పుచూ కర్తవ్యోన్ముఖునిగావించుటకై గీతాబోధ చేయనారంభించాడు. "అర్జునా! ఇది నీకు తగదు. క్షత్రియుడవై పుట్టి నీ ధర్మాన్ని నీవు మరచి, పిరికివానిలా ప్రవర్తించుట నీకు నీ వంశానికి శ్రేయస్కరం కాదు. యుద్ధనిర్ణయంలో నీవు కూడా భాగస్వామివే! నిర్ణయానంతరం, నీవు కర్తవ్యతావిముఖుడవగుట క్షమార్హం కాదు. ఇట్లైనచో స్వర్గం లోకం నీకు అందదు. ఇది శోభనివ్వదు. నీ క్షాత్రకులానికి సిగ్గుచేటు అని పరిపరివిధాలా హితబోధ చేశాడు. ఇదేవిధంగా మన నిత్యజీవితంలో అనేకానేక కష్ట నష్టాలు ఎదురవుతూ ఉంటాయి! మనం కూడా ధైర్యాన్ని చేబూని మన కర్తవ్యాన్ని తలదాల్చి అస్పష్ఠత, దారిద్ర్యం, దుర్బుద్ధి, దురాలోచనలపై యుద్ధం చెయ్యాలి! మీరంతా సైనికులే! శ్రమించి ముందుకు సాగండి! విశ్రమించుటకిది సమయం కాదు" అన్నారు.

సాక్ష్యాత్తు విశ్వగురువు అయిన శ్రీకృష్ణుని నుండి ఇంతటి ప్రేమను పొంది ఆయన తనకు యుద్ధభూమిలో రథసాధకునిగా ఉన్నప్పటికి అర్జునుడు కర్తవ్యవిముఖుడగుట మిగుల శోచనీయం. అట్లే మన నిత్యజీవితంలో కూడా సాక్షాత్ మహాకాలస్వరూపులైన పరమపూజ్య గురుదేవుల సాహిత్య అమృతసారాన్ని గ్రోలి, దిశా నిర్దేశాన్ని పొందిన తరువాత కూడా మనము కర్తవ్యో న్ముఖులు కాలేకపోవుట మిగుల శోచనీయం. ఇప్పటికైనా మేల్కొని పూజ్యగురుదేవుల అడుగుజాడల్లో పయనిద్దాం. కర్తవ్యాన్ని పోషించుటకై అర్జునుడు సంసిద్ధుడు కాగానే తన విరాట్ స్వరూపాన్ని అర్జునునికి, సంజయునికి మాత్రమే చూపించాడు. అట్లే మనము గురుదేవుల మార్గాన్ని అనుసరించుటకు సంసిద్ధంగా ఉన్నచో అట్టి వారందరికి పూజ్య గురుదేవుల శక్తి, మార్గదర్శనం అడుగడుగునా లభించుట తథ్యం. ఈ అశ్వమేధ యజ్ఞాల ద్వారా రాష్ట్రాన్ని సుసంఘటిత పరచుట లక్ష్యంగా ఎంచబడింది. ఇది 41వ అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞము. మనదేశం అఖండమయ్యేంతవరకు అశ్వమేధ యజ్ఞాలు జరుగుతూ ఉండవలసిందే. ఇదే మన ఆలోచన మరియు కార్యాచరణ కూడా. యజ్ఞం ద్వారా యజ్ఞం జరగాలి. దేవతాశక్తులకు యజ్ఞఆహుతులద్వారా ఆహారం లభిస్తుంది. వారు సంతృప్తి చెందుతారు. తద్వారా మనకు వరదానాలు, అనుదానాలు లభిస్తాయి! ప్రకృతి భగవానుని ప్రతిరూపం. ప్రకృతి ప్రకోపిస్తే అనేక అశాంతులు, అసంతులనలు చోటు చేసుకుంటాయి. వీని నివారణార్థమై రానున్న రోజులలో ప్రతి చోట యజ్ఞాలు జరుగుతాయి.

దేశంలోని నదులన్నింటిని శుభ్రం చేస్తుంది గాయత్రీ పరివార్. తద్వారా దేశం సుసంపన్నమవుతుంది. ఇట్టి మహత్కార్యంలో పాలుపంచుకొన్న క్రైస్తవులే నిజమైన క్రీస్తుసేవకులు. ఈ అశ్వమేధయజ్ఞశక్తి ద్వారా వీరంతా మనలో కలిసిపోతారు రానున్నరోజుల్లో. దక్షిణ భారతావని నుండే ఈ పిలుపు యావత్ విశ్వానికి చేరుతుంది. ఉదారశీలత, దయాశీలత, కరుణాశీలత పెంపొందిననాడు. ప్రజల్లో నూతన చైతన్యం వెల్లివిరుస్తుంది. ఇదే సనాతన ధర్మాన్ని పునర్జీవితం గావిస్తుంది.

ఈర్ష్య, దుర్బుద్ధి, మోహం. ఇవి రెండు మధుకైటభులనెడి రాక్షసులకు ప్రతిరూపాలు. మనలోనున్న దైవాన్ని నిద్రలేపి, మనలోనున్న మధుకైటభులను రూపమాపుదాం. ఇచ్చటనుండి బయలుదేరే ముందు, ఈ రాక్షసద్వయాన్ని నిద్రలేపి, ఇచ్చటనే వారిని సమాధి చేసివెళదాం. అట్లే మనలోని శుంభ-నిశుంభులను, మహిషాసురుని సంహరించి వెళ్ళాలి. స్వచ్ఛ భారత్‌తోపాటు, నిర్మలభారత్ కావాలి మన దేశం. దీనికై మనమంతా పూజ్యగురుదేవులశక్తితో పాటుపడదాం.

ఓం! శాంతిః శాంతిః శాంతిః

**30-01-2016 ఆదరణీయ డా॥ ప్రణవ్‌పండ్యాగారి పంచకోశ సాధన ధ్యానం-మార్గదర్శనం.**

సూర్యచంద్రులు ఏ రీతిగా విశ్వానికి జనసత్వాలనందించి దిశానిర్దేశనం చేస్తున్నారో అదే విధంగా పరమపూజ్య గురుదేవులు వందనీయ మాతాజీలు మనందరికి మార్గదర్శనం చేయుటకై విచ్చేశారు. ఈరోజు పరమపూజ్య గురుదేవులందించిన పంచకోశసాధనా ధ్యానాన్ని చేద్దాం!

ఇడ-పింగళనాడులద్వారా సుషుమ్నానాడిద్వారా ప్రాణశక్తి మనలో ప్రవేశించి మనల చైతన్య పరుస్తుంది. గురుదేవులు సూర్యసమానులు. సూర్యునిలోని ఒక కిరణాన్ని మనం పట్టుకోగల్గితే మనలో ప్రాణశక్తిధారగా ప్రవహిస్తుంది. అట్లే గురుదేవుల ఆలోచనాసరళిని పట్టుకొనగల్గినచో మనలో పరివర్తన కలుగుతుంది.

రావణసంహారం గావించుటకై, లంకను చేరవలసి ఉంది. దీనికై సముద్రుని దారి ఇమ్మని కోరాడు రాముడు. సముద్రుడు వినయంగా రామునితో "మీ పురుషార్థంతో తనను దాటి

**అవివేకమున్నంత వరకు జనన మరణములు తప్పవు**

పోవలసిందిగా" అర్థించాడు. అదేరీతిలో మనము కూడా మన పురుషార్థాలతో మనలోని పంచకోశాలను జాగృతం గావించుకోవాలి.

మొదటిది అన్నమయకోశం: ఆహార నియంత్రణ ద్వారా అన్నమయకోశాన్ని జాగృతం చేసుకోవాలి. దీనికి నాభికేంద్రము -సూర్యచక్రము. గురుదేవులు శరీరాన్ని విడిచిపెట్టే ముందు భోజనం మానివైచారు. దీనికి నేనే ప్రత్యక్ష సాక్షిని. దీనికితోడు నిత్యము 5 నుండి 6 గం॥లు పుస్తకాలను వ్రాసేవారు. "నేను డాక్టరుగా చెప్పుచున్న మీరు భోజనం చేయనిచో మీ శరీరం కృశించి రోగపీడితులవుతారు అన్నాను. ఆకాశము వంకచూపి, గురుదేవులు ఈ పంచభూతాల నుండి నేను శక్తిని పొందుతూ ఉంటాను అన్నారు. అన్నమయకోశాన్ని మనం పవిత్రం చేసికోవాలి. రెండవది ప్రాణమయకోశం-మణిపూరక చక్రం-ప్రాణశక్తి ఇచ్చటినుండి వ్యాప్తి జెందుతుంది.

వివేకానంద్ కేంద్రము వైస్ ప్రెసిడెంట్‌గారైన శ్రీ బాలకృష్ణ గారు ప్రవచిస్తూ కన్యాకుమారి స్థలవిశిష్టతను దీని కార్యకలాపాలను తెలియజేయుట జరిగింది. వివేకానంద కేంద్ర ప్రధాన కార్యదర్శి శ్రీహనుమంతరావుగారు కూడా వేదికనలంకరించారు. 18 డిసెంబరు 1852లో శ్రీ వివేకానందుడు కన్యాకుమారిని సందర్శించుట జరిగింది. స్వామి 3 దినాలు 3 రాత్రులు నిర్విరామంగా ధ్యానంలో లీనమైపోయారు. తన ధ్యానంలో భారతదేశంనేటి దుస్థితికి గల కారణాన్ని అన్వేషించగా ఆయనకు బోధపడింది. భారతజాతిలోని అనైక్యత అని స్పష్టమైంది. తమోగుణం ఈ జాతిని ఆవరించింది. తిరిగి ఈ జాతిని మేల్కొల్పి చైతన్యాన్ని నింపవలసియున్నది. ఇదే నా ప్రథమ కర్తవ్యం అని నిశ్చయించుకొని, సంకల్పాన్ని గైకొని వివేకానందుడు బయలుదేరాడు. తన భావిజీవితానికిగల లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఈ స్థలాన్ని విడిచిపెట్టాడు. మనిషి నిర్మాణం ద్వారా వ్యక్తిత్వ నిర్మాణం ద్వారా రాష్ట్ర నిర్మాణం జరగాలి. తద్వారా వ్యక్తిలోని ఈశ్వరీయశక్తిని జాగృతపరచాలి అని నిశ్చయించుకొన్నారు. ఇదే వివేకానంద కేంద్ర లక్ష్యమని విశదీకరించారు. దేశంలో 830 వివేకానంద కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

శ్రద్ధేయ శైలబాల దీది ప్రవచిస్తూ భావసంవేదాలను ప్రతి వారు వారిలో పెంపొందింపజేసికొని సమాజానికి ప్రేమను పంచాలి గాయత్రీమంత్ర విశిష్టతల తెలియజేస్తూ ఋషులు, మహాపురుషులు వెల్లడించిన అభిప్రాయాలను ఉటంకించారు.

అదేవిధంగా నారీశక్తిని గురించి వివరిస్తూ నారీమణులంతా దీక్షాకంకణబద్ధులై కుటుంబపరివార నిర్మాణంలో తగినంత శ్రద్ధను కనబరచాలి. తద్వారా రాష్ట్రనిర్మాణానికి తోడ్పాటునందించాలి అని ఉద్భోదించారు. ఆదరణీయ డా॥ ప్రణవ్‌పండ్యాగారు ప్రవచిస్తూ ఇలా అన్నారు. నన్ను ఆరాధించే కోట్లమందిలో ఒక్కరే నన్ను తెలిసికొనగలరు అన్నారు కృష్ణ భగవానుడు గీతలో. భగవంతుని తనకు చూపగలరా అని వివేకానందుడు తన గురువు శ్రీరామకృష్ణ పరమహంసను ప్రశ్నించాడు. దీనికి జవాబుగా, రామకృష్ణ, వివేకానందునిలో తనశక్తిని ప్రవేశపెట్టగా, వివేకానందుడు వివశుడై "నన్నేమి చేస్తున్నావు. నేను చిన్నవాడిని, నాకు తల్లిదండ్రులున్నారని... నన్నువిడచిపెట్టండి" అని రామకృష్ణ పరమహంసను ప్రార్థించాడు. దీనితో వివేకానందునికి జ్ఞానోదయం కలిగి, శ్రీరామకృష్ణ పరమహంసను తన గురువుగా స్వీకరించుట జరిగింది.

సోదరులారా! మన ఈ భారతజాతి ఒక విలక్షణమైనది. ఇచ్చట త్యాగపురుషులను ఆరాధిస్తారు, అనుసరిస్తారు. పాశ్చాత్యదేశంలో సంపదలను, సంపన్నులను ఆరాధిస్తారు, అనుకరిస్తారు. మనం వివేకానందుని, మహావీరుని, బుద్ధ భగవానుని గురించి చదివాం, తెలిసికొన్నాం. వీరంతా త్యాగ పురుషులే, వీరంతా భగవంతుని దర్శించారు. అనుభూతి చెందారు. తామునమ్మిన దైవీశక్తులకు తమను తాము సర్వ సమర్పణ గావించుకొన్నారు. ఇదే సమర్పణను మనం మన గురుదేవుల పట్ల పెంపొందించుకోవాలి. మనల్ని చైతన్య వంతులగావించి, మన వివేకాన్ని జాగృతపరచి, మనకు సరియైన దిశానిర్దేశాన్ని అందించగల్గేది మన గురువే! గురుదేవుల ఆలోచనాపరంపరలో ఒక్కదానిని పట్టుకోండి. అదే మిమ్ముల ప్రగతిమార్గంలో నడిపిస్తుంది.

మిత్రులారా! స్వామి వివేకానందులవారు ఇలా అన్నారు. మన ఆలోచనల్లో పరివర్తన మనదేశాన్ని ప్రపంచవిజేతగా నిలుపుతుంది. చిరుదీపం కొండంత చీకటిని పారద్రోలిన రీతిలో మన ఆలోచనలలో క్రాంతి, సమాజాన్ని ఆవరించిన పలు సంకటాలను నివృత్తి చేస్తుంది. పక్షులు తమ కిలకిలారావాలతో ప్రాంతఃకాల సూర్యోదయాన్ని సూచిస్తాయి. ఒక శతాబ్దిపాటు మనం దేవీదేవతల సేవించుట వాయిదా వేద్దాం. వీరి

**ఈశ్వరుడు తటస్థుడు - కర్మయే ఫలమునిస్తుంది**

స్థానంలో రాష్ట్రదేవతను కొలుద్దాం. ఈ దేశ సనాతన ధర్మం. గాయత్రీ పరివార్ ద్వారా వ్యాప్తికానున్నది. సూక్ష్మజగత్తులో మార్పు వస్తున్నది. ఇదే ఈ స్థూల జగత్తును మార్చుతుంది. ఇది కన్యాకుమారి నుండి క్రమక్రమంగా దేశమంతటా వ్యాప్తి జెందుతుంది. రానున్న పది సంవత్సరాలలో మార్పును చైతన్యాన్ని అందిపుచ్చుకున్నవారు, వచ్చే శతాబ్దికాలంపాటు పనిచేస్తారు. దీనికై అఖిల విశ్వగాయత్రీ పరివార్ మరియు వివేకానంద కేంద్రము కలిసిమెలిసి పనిచేయవలసి ఉంది. దీని సాధనకై ఇచ్చట వివేకానందకేంద్రంలో గాయత్రీశక్తిపీఠ నిర్మాణం జరుగుతుంది. ఇచ్చట కావలసిన కార్యనిర్వాహకు లను, సమయదానీ కార్యకర్తలను తయారుచేస్తారు. వీరికి తగిన శిక్షణ ఇచ్చుట జరుగుతుంది.

2018 సంవత్సరంలో తెలుగు రాష్ట్రాలలో ఒకచోట అశ్వమేధ గాయత్రీమహాయజ్ఞము 1008 కుండములతో జరుగుతుంది. ఇప్పటికీ మనమధ్య జయచంద్రుడు సజీవంగా ఉన్నాడు. (భారతజాతి పతనానికి, బ్రిటీషువారి విజయాలకు కారణభూతుడు). అశ్వమేధ గాయత్రీ యజ్ఞాల ద్వారా ఈ జయచంద్రులలో మార్పు తేవాలి. ఆలోచనల క్రాంతి వెల్లివిరియాలి. హింసకు ప్రతిహింస సమాధానం కాదు. సనాతనధర్మమే శాశ్వతమైనది. దీనిని మనమంతా కలిసి పునరుద్ధరించాలి. ఒకే రాష్ట్రం, ఒకే భాష, ఒకే న్యాయం, ఒకే వినిమయ సాధనలు వ్యాప్తిలోనికి రావాలి. రానున్న దశాబ్ద కాలంలో యుగపరివర్తన వేళ్ళూనుకొంటుంది. 2024 నాటికి స్థూలజగత్తులో ఈ పరివర్తన ప్రస్ఫుటమవుతుంది.

మిత్రులారా! మనలోని పవిత్రతను పెంపొందించుకొందాం. యజ్ఞంలో వినియోగించే నెయ్యి సంవేదనకు ప్రతిరూపం. మంచి భావ సంవేదనలు వ్యాప్తిజెందాలి.

"తమసోమా జ్యోతిర్గమయ" విశ్వమంతా వ్యాప్తి కావాలి.

ఈ దేశ జనాభా, ప్రపంచ జనాభా సమస్యను పరిష్కరించమని ఆ శంకరుని ప్రార్థిద్దాం. గాయత్రీ మంత్రాహుతులు, మృత్యుంజయ మంత్రాహుతుల ద్వారా, పూర్ణాహుతి ద్వారా మనలో జాగృతిని నింపి, పరులలో కూడా జాగృతిని నింపమని ఆ దైవీశక్తుల అర్థించుదాం."

యుగనిర్మాణ సత్సంకల్పాలు చదివి తమ ప్రవచనాన్ని పూర్తిచేశారు.

## ఆదరణీయ డా॥ ప్రణవ్ పండ్యా మరియు ఆదరణీయ శైలబాలదీదీల సందేశము



**డా॥ ప్రణవ్ పండ్యా (ఎం.డి.)**
**ఛాన్సలర్:** దేవసంస్కృతి విశ్వవిద్యాలయము
**ప్రధాన మార్గనిర్దేశకులు:** అఖిల విశ్వగాయత్రీ పరివార్
**డైరెక్టర్:** బ్రహ్మవర్చస్–శోధ్‌సంస్థాన్
**ప్రధాన సంపాదకులు:** అఖండజ్యోతి మాసపత్రిక



**శైలబాల పండ్యా**
**కుమార్తె:** మాతా భగవతీదేవిశర్మ & పండిత శ్రీరామశర్మ ఆచార్య

## యువత సంపూర్ణ మార్పుపై శుభాకాంక్షలు

మనుషులను, దైవీశక్తులతో అనుసంధానంగావించెడి అతి ప్రాచీన ప్రక్రియ యజ్ఞము. వైదిక విధివిధానంలో యజ్ఞము ఒక ప్రయోగాత్మకమైన శాస్త్రీయ మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి, విశ్వము రూపొందుటకు కారణభూతమైన పునాది సూత్రము. ఆధ్యాత్మిక ప్రగతికి సక్రియ సాంఘిక, సాంస్కృతిక ప్రగతికి, ఈ పురాతన శాస్త్రీయ యజ్ఞప్రక్రియ ప్రాధాన్యతను

**రోగికి మందు ఎంత అవసరమో మనస్సుకు పరమాత్మ స్మృతి అంత అవసరం**

నేటి సమాజం అంగీకరించి ఆచరించుట హర్షించదగ్గ మంచి పరిణామము. మన మానసిక మరియు భౌతిక ఆరోగ్యాల వృద్ధిపరచుటతోపాటుగా ప్రజలమధ్య సుహృద్భావాల పెంపుదలకు చక్కని విలువలతో కూడిన సంస్కృతి ప్రగతికి, యజ్ఞము తోడ్పడగలరు. వీనితో పాటుగా మానవనిర్మిత వాతావరణ మరియు ప్రకృతి అసంతులనాన్ని సవరించి, పరిష్కరించగలను. ఈ రీతిగా ప్రపంచం ఎదుర్కొనుచున్న ప్రకృతి వైపరీత్యాలకు తగిన పరిష్కారాన్ని అందించగలదు. కావున ఈ లక్ష్యసాధనకై అధిక సంఖ్యలో యజ్ఞాలను శాస్త్ర మరియు ఆధ్యాత్మిక ప్రయోగాలుగా నిర్వహిస్తూ వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తూ సూక్ష్మ మరియు భౌతిక జగత్తులలో మార్పులు తేవలసి ఉంది. ప్రధానంగా ఈ యజ్ఞ ప్రక్రియ వెనుక దాగి ఉన్న లక్ష్యము, యజ్ఞమాధ్యమంగా ప్రజలలో, సమాజంలో త్యాగనిరతిని, సేవానిరతిని అలవాటు చేసి, వీనిని ప్రజల జీవనంలో ఒక విడదీయరాని భాగంగా చేయుటయే.

శాస్త్రాలు, ఇంద్రదేవుని అశ్వంగా, సూర్యభాగవానుని అశ్వంగా, త్యాగనిరతితో కూడిన అగ్నిని కూడా అశ్వంగా పేర్కొన్నాయి. మనలోనున్న చంచలసంస్కృతికి, "అశ్వం" ప్రతీక. మేధస్సుతో ఈ దుష్ట సంస్కృతులను కూకటివేళ్ళతో సహా పెకలించవలసి ఉంది. కదలికకు "ప్రతీక" అశ్వం. అత్యుత్తమ వివేకానికి, మరియు తెలివితేటలకు ప్రతీక "మేధ". అశ్వమేధ" అనే పదానికి అంతరార్థము. "ధైర్యము, శక్తి మరియు తేజస్సుతో కూడిన విజ్ఞతల మేలు కలయిక". అశ్వ మనెడి భౌతికశక్తి, మేధ అనెడి మనోబలంతో మేళవించి ఒక ఉదాత్తమమైన లక్ష్యసాధనకై చేసెడిదే అశ్వమేధ యజ్ఞము.

ఈ ప్రాచీన ఆధ్యాత్మిక విధానమైన అశ్వమేధ యజ్ఞానికి ఒకే ఒక లక్ష్యం దేశ ఏకీకరణ, తద్వారా ప్రాచీన దేవ సంస్కృతిని సందేశాన్ని విశ్వమంతటవ్యాప్తిగావించి, తద్వారా విశ్వసంస్కృతిగా దీనిని స్థిరపరచుట. ఇట్టి ఉదాత్తకార్యాన్ని అఖిల విశ్వగాయత్రి పరివార్ చేపట్టింది.

దక్షిణ భారతావనిలో గతంలో తిరుపతి, మధురై మరియు బెంగుళూరు నగరాల్లో అశ్వమేధ యజ్ఞాలను దిగ్విజయంగా పూర్తిగావించిన స్ఫూర్తితో అఖిల విశ్వగాయత్రి పరివార్ నేటి ఈ అశ్వమేధ యజ్ఞాన్ని కన్యాకుమారి, తమిళనాడు రాష్ట్రంలో 28 నుండి 31 జనవరి 2016 తేదిలలో శాంతికుంజ్ వారి సారథ్యంలో నిర్వహించుట మిగుల సంతోషదాయకం. ఈ సందర్భంగా చారిత్రాత్మక 151 కుండీల అశ్వమేధ గాయత్రీ మహా యజ్ఞాన్ని, వైదిక సంస్కారాలను, వికాసపూరిత సత్సంగాల మధ్య, సాంస్కృతిక కార్యక్రమాలతో, పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయడమైనది

2016 సంవత్సరాన్ని యువత సంపూర్ణమార్పు సంవత్సరంగా అఖిల విశ్వగాయత్రి పరివార్ నిర్వహించు చున్నది. ఈ ప్రక్రియ ద్వారా దేశయువతను, చక్కని విద్యావంతులుగా, మేధాసంపన్నులనుగా, ఆరోగ్యవంతులను, స్వావలంబికులనుగా, ధైర్య సాహస వంతులనుగా మరియు చైతన్యవంతులుగావించుట దీని లక్ష్యము.

ఈ మహా క్రతువు ప్రారంభము నుండి మేమిరువురము దీనిలో భాగస్వాములం. ఆ పరమాత్మ మనందరికి సూక్ష్మ రూపమైన గాయత్రీమాతను దైవీభూత అఖండగురుసత్తా మనందరికి, సూక్ష్మరూపంలో ఆశీస్సులనందిస్తూ ఈ మహా క్రతువు దిగ్విజయంగా నిర్వహించుటలో తోడ్పాటు నందించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం. అట్లే మన ఈ సామూహిక ప్రయత్నాలు ఫలించి, సత్యయుగ పునరాగమనానికి తగిన తోడ్పాటు, శక్తిని ఆశీస్సులను అందించవలసిందిగా కోరుచున్నాం. శ్రీ వివేకానంద కేంద్రానికి మనం ఎంతోఋణ పడిఉన్నాం వారి సహాయ సహకారాలకు వారికి ధన్యవాదాలు.

**మీ సహోదరుడు** — **మీ సహోదరి**

**(డా॥ ప్రణవ్‌పండ్యా)** — **(శైలబాల పండ్యా)**

## పరోపకారార్థమిదం శరీరం

*స్వామి వివేకానందుడు ఇంగ్లడులో ఉన్న రోజులు. ఒకరోజున స్నేహితులతో కలిసి ఒక పల్లెటూరుకు వెళ్లాడు. బజారు వెంట నడుసున్నారు. ఇంతలో బలిష్టమైన ఆంబోతు ఒకటి పరుగెత్తుతూ వస్తున్నది. దానిని చూచి జనం కాకావికలై ఎటువారు అటు పరుగులుదీయటం మొదలుపెట్టారు" ఆ పరుగుల్లో ఒక చిన్నారి బాలిక క్రిందపడిపోయింది. ఆంబోతు ఆమెవైపునకే వస్తున్నది. అది చూచిన వివేకానంద చెంగున గంతువేసి బాలికకు, ఆంబోతుకు మధ్యన నిలబడ్డాడు. స్వామిని చూచిన ఆంబోతు కిమ్మనకుండ తోకముడిచి మరోదోవన వెళ్లిపోయింది.*

*- ప్రజ్ఞాపురాణం నుండి*

*అనువాదం : శ్రీమతి నేమాని గౌరీ సావిత్రి*

**ప్రతి శ్వాసలో శివుని ఎరుక ఉంటే అన్ని ఆపదలు తొలగిపోతాయి**

# అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞము-2018



కన్యాకుమారి తమిళనాడు రాష్ట్రములో జరిగిన అశ్వమేధ గాయత్రీ యజ్ఞం ముగింపునాడు వేదికపై నుండి ఆదరణీయ డాక్టర్ ప్రణవ్‌పండ్యాగారు, 2018లో అశ్వమేధ గాయత్రీ మహా యజ్ఞము ఉభయ తెలుగు భాషా రాష్ట్రాలలో ఎంపిక చేయబడిన ప్రదేశములో నిర్వహింపబడును అని సాధకుల హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు.

మిత్రులారా! అశ్వమేధ యజ్ఞము తిరిగి తెలుగునాట జరుపుకోవాలని ఎంతోకాలము నుండి ఎదురుచూస్తున్నాం. అది 2018లో ఫలప్రదం కానున్నది.

దీనికై మనము ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికను అమలు చేయవలసి ఉన్నది.

**అశ్వమేధ యజ్ఞ లక్ష్యము డాక్టర్ ప్రణవ్‌పండ్యా గారి మాటల్లో:** మనుషులను, దైవీశక్తులతో అనుసంధానంగావించెడి అతి ప్రాచీన ప్రక్రియ యజ్ఞము. వైదిక విధివిధానంలో యజ్ఞము ఒక ప్రయోగాత్మకమైన శాస్త్రీయ మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి, విశ్వము రూపొందుటకు కారణభూతమైన పునాది సూత్రము. ఆధ్యాత్మిక ప్రగతికి సక్రియ సాంఘిక, సాంస్కృతిక ప్రగతికి, ఈ పురాతన శాస్త్రీయ యజ్ఞప్రక్రియ ప్రాధాన్యతను నేటి సమాజం అంగీకరించి ఆచరించుట హర్షించదగ్గ మంచి పరిణామము. మన మానసిక మరియు భౌతిక ఆరోగ్యాల వృద్ధిపరచుటతోపాటుగా ప్రజలమధ్య సుహృద్భావాల పెంపుదలకు చక్కని విలువలతో కూడిన సంస్కృతి ప్రగతికి, యజ్ఞము తోడ్పడగలరు. వీనితో పాటుగా మానవనిర్మిత వాతావరణ మరియు ప్రకృతి అసంతులనాన్ని సవరించి, పరిష్కరించగలను. ఈ రీతిగా ప్రపంచం ఎదుర్కొను చున్న ప్రకృతి వైపరీత్యాలకు తగిన పరిష్కారాన్ని అందించ గలదు. కావున ఈ లక్ష్యసాధనకై అధిక సంఖ్యలో యజ్ఞాలను శాస్త్ర మరియు ఆధ్యాత్మిక ప్రయోగాలుగా నిర్వహిస్తూ వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తూ సూక్ష్మ మరియు భౌతిక జగత్తులలో మార్పులు తేవలసి ఉంది. ప్రధానంగా ఈ యజ్ఞ ప్రక్రియ వెనుక దాగి ఉన్న లక్ష్యము, యజ్ఞమాధ్యమంగా ప్రజలలో, సమాజంలో త్యాగనిరతిని, సేవానిరతిని అలవాటు చేసి, వీనిని ప్రజల జీవనంలో ఒక విడదీయరాని భాగంగా చేయుటయే.

శాస్త్రాలు, ఇంద్రదేవుని అశ్వంగా, సూర్యభాగవానుని అశ్వంగా, త్యాగనిరతితో కూడిన అగ్నిని కూడా అశ్వంగా పేర్కొన్నాయి. మనలోనున్న దుష్టసంస్కృతికి, "అశ్వం" ప్రతీక. మేధస్సుతో ఈ దుష్ట సంస్కృతులను కూకటివేళ్ళతో సహా పెకలించవలసి ఉంది. కదలికకు "ప్రతీక" అశ్వం. అత్యుత్తమ వివేకానికి, మరియు తెలివితేటలకు ప్రతీక "మేధ". అశ్వమేధ" అనే పదానికి అంతరార్థము. "ధైర్యము, శక్తి మరియు తేజస్సుతో కూడిన విజ్ఞతల వేంలం కలయిక". అశ్వమనెడి భౌతికశక్తి, మేధ అనెడి మనోబలంతో మేళవించి ఒక ఉదాత్తమమైన లక్ష్యసాధనకై చేసెడిదే అశ్వమేధ యజ్ఞము.

ఈ ప్రాచీన ఆధ్యాత్మిక విధానమైన అశ్వమేధ యజ్ఞానికి ఒకే ఒక లక్ష్యం దేశ ఏకీకరణ, తద్వారా ప్రాచీన దేవ సంస్కృతిని సందేశాన్ని విశ్వమంతటవ్యాప్తిగావించి, తద్వారా విశ్వసంస్కృతిగా దీనిని స్థిరపరచుట. ఇట్టి ఉదాత్తకార్యాన్ని అఖిల విశ్వగాయత్రి పరివార్ చేపట్టింది.

పై లక్ష్యానికితోడుగా ఈ క్రింది లక్ష్యాన్ని కూడా మనము సాకారం చేయవలసి ఉంది.

1) నీటివసతి కలిగియున్న 20-25 ఎకరాల భూమిని దాతల సహకారము, ప్రభుత్వ సహకారముతో సమాజ కళ్యాణ కార్యక్రమాలకై పొందుట

2) గురుకుల బోధనా పద్ధతిలో 1 నుండి 12వ తరగతి వరకు విద్యాబోధన జరిగెడి విధంగా విద్యాలయ నిర్మాణం.

3) ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసికొనెడి సమయానికి విద్యార్థి స్వావలంబనగా తీర్చిదిద్దబడాలి. తనకు ఇష్టమైన రంగంలో కావలసిన నైపుణ్యాలను సాధించుట, వృత్తివిద్యలతో ఉన్నతికి ఎదగాలి. సనాతన ధర్మాన్ని అనుసరించెడి భారతజాతి నిర్మాణం పునరుద్ధరింపబడాలి.

**4) వైద్యాలయము:** హోమియో ఆయుర్వేద ప్రకృతి వైద్య

**గౌరవం - అగౌరవం, జయాపజయాలలో మీ మనస్సును స్థిరంగా చేసికోండి**

విధానములో కావలసిన పూర్తివసతులతో వైద్యాలయాన్ని ప్రారంభించుట, ఆక్యుప్రెషర్ వైద్యవిధానాన్ని ప్రోత్సహించుట.

**5) దేవాలయము:** శాంతికుంజ్‌లో నిర్మాణమై ఉన్న రీతిలో అదే పరిమాణంలో గాయత్రీమాత మందిరాన్ని నిర్మించుట – యాగశాల – ప్రవచనశాల – దేవాత్మహిమాలయ ధ్యానమందిర నిర్మాణం – నవగ్రహ ప్రదక్షిణ వృక్షసముదాయం ఏర్పాటు.

**6) గోశాల నిర్మాణం:** పై ప్రణాళికను కార్యరూపములోనికి తెచ్చుటకు ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికను సూచించుట జరిగింది.

1. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కనీసం 70,000 మంది గృహాలలో దేవస్థాపన జరిపించాలి.

2. వీరంతా నిత్యము 120 దినములపాటు (అశ్వమేధ యజ్ఞ ప్రారంభ తేదికి) ఈ క్రింది వానిని సాధనాపరంగా కొంత సమయం వెచ్చించి చేయాలి. (ఉదయం సాయంత్రం కలిపి) నిత్యం మూడుమాలలు గాయత్రీ జపం చేయాలి. నిత్యం వారు భోజనం వండెడి బియ్యం నుండి రెండు గుప్పెళ్ళ బియ్యాన్ని అంశదానంగా తీసి ప్రక్కన నిల్వచేయాలి. నిత్యం రూ.10/– ల నగదు అంశదానాన్ని తీసి నిల్వచేయాలి. నిత్యం 15 నుండి 30 లైన్లు గాయత్రీ మంత్రలేఖనాన్ని వ్రాయాలి.

పై రీతిగా చేయుటకు దృఢసంకల్పం తీసికోగల్గిన వారిని మాత్రమే దీనికై ఎంపిక చేయాలి. వీరు అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞములో విశిష్ట పాత్ర పోషించెడి సాధకులుగా గుర్తించ బడెదరు. వీరు పరమపూజ్య గురుదేవులు వందనీయ మాతాజీల అంగ అవయవాలుగా గుర్తింపు పొంది వారి సూక్ష్మసంరక్షణలో ఉండెదరు. ఇది అక్షర సత్యము, అలనాడు రామకార్యము నిర్వహణలో వానర, భల్లూకజాతులు ఏ రీతిగా సమర్పణతో తమ ప్రాణాలొడ్డి పనిచేసి జీవపరిణామ క్రమంలో ఉన్నత జన్మల పొందాయో అదేరీతిలో నేటియుగ నిర్మాణ పవిత్ర కార్యములో పాలుపంచుకొనేవారు పూజ్యగురుదేవులు, వందనీయ మాతాజీల, సూక్షసంరక్షణలో మహామానవులుగా, దేవమానవులుగా ఎదుగుట తథ్యము. ఈ అవకాశం మరల మరల రాదు. ఇది చారిత్రాత్మక ఘట్టం కానున్నది, జారవిడువ కండి. పైనుదహరించిన ప్రణాళికను క్రమబద్ధీకరించి సాధకులకు తగిన దిశానిర్దేశాలను అందించుటకై కంకణ బద్ధులైన, మార్గ దర్శకులుగా నిలబెడి కార్యకర్తలు, పరివ్రాజకుల అవసరం ఉన్నది.

### కార్యకర్తలు/పరివ్రాజకుల బాధ్యతలు

- గ్రామగ్రామాన పట్టణాలలో, నగరాలలో, కాలనీలలో, జాతిమతకులభేదాలకతీతంగా జరుగనున్న ఈ మహా యజ్ఞములో తగిన బాధ్యతలను తీసికొని సాధకులను ఎంపికచేసి వీరి గృహాలలో దేవస్థాపనగావించవలయును.
- సాధకుల చిరునామా, ఫోన్ నంబర్లు నమోదు చేసి కనీసం 50 మంది సాధకులకు మార్గదర్శనం చేస్తూ ఉండాలి.
- వారు బాధ్యత వహించిన సాధకుల గృహాలలో తప్పనిసరిగా ఒక దీపయజ్ఞము చేయించాలి. తదుపరి సంఖ్యనుబట్టి 5, 9, 24 కుండముల హవన యజ్ఞాన్ని ఒక పర్యాయం అందరిని కలిపి నిర్వహించాలి. 20 మంది పరివ్రాజకులు కలిపి అశ్వమేధయజ్ఞానికి ముందు 108 కుండముల గాయత్రీయజ్ఞాన్ని నిర్వహించాలి.
- అశ్వమేధయజ్ఞ సాధకులు అంశదానముగా 120 రోజుల పాటు ప్రోదిచేసిన బియ్యాన్ని, నగదును గాయత్రీ చేతనా కేంద్రము, మూసాపేట, హైదరాబాద్ బ్రాంచి బ్యాంకు ఖాతాకు నగదును జమచేయుట మరియు అటుపిమ్మట బియ్యాన్ని చేతనా కేంద్రము సూచించిన రీతిలో, నిర్ణీత ప్రదేశంలో నిల్వ చెయ్యాలి. వీటన్నింటికి తగిన రికార్డులను ప్రారంభించి జమా ఖర్చులు నెలకొకమారు తెలియ జెప్పుచూ ఉండాలి.

### గాయత్రీ చేతనా కేంద్ర బాధ్యతలు

- యజ్ఞకమిటీ ఏర్పాటు
- పరివ్రాజకుల ఎంపిక, శిక్షణ
- మంత్రలేఖన పుస్తకాలు, జపమాలలు, దేవస్థాపన ఫోటోల సరఫరా, యుగశక్తి గాయత్రి మాస పత్రికను సాధకులకు అందించుట, 24 కుండముల మరియు 108 కుండముల యజ్ఞనిర్వహణ.
- అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞ నిర్వహణ
- పరమ పూజ్యగురుదేవుల సాహిత్య విక్రయం
- ప్రచార కార్యక్రమం
- స్ఫూర్తిదాయక ప్రేరణాగీతాల గాయకులను, సంగీత వాయిద్య కళాకారుల తయారు చేయుట
- దేవాలయం, వైద్యాలయం, గోశాల, విద్యాలయంలను అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం 2018 స్మృతిచిహ్నంగా

**పేదవాళ్ళ దగ్గర లేనిది ధనికుల వద్ద ఉన్నది డబ్బు ఒక్కటే**

ఏర్పాటు చేయుట - వానిని నిర్వహణ చేపట్టుట.

పైనుదహరించిన బృహత్తర ప్రణాళికను అమలుచేయుటకై గాయత్రీ పరివార్ సభ్యులను సానుభూతిపరులను, ఆధ్యాత్మిక చింతనాపరులను అన్ని వయస్సులవారిని, స్త్రీ పురుషులను, జాతి, మత, కుల భేదములతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులను, ప్రవేటు సంస్థల ఉద్యోగులను, విశ్రాంత ఉద్యోగులను అందరినీ ఈ బృహత్ కార్యక్రమంలో పాలుపంచు కొనవలసిందిగా ఆహ్వానించుచున్నాము.

మీ వ్యక్తిగత పనులను, అవసరాలను పూర్తి చేసికుంటూ, మీ మీ సమీప ప్రాంతాలలో మీ గృహాలను విడువకుండా సేవా సహకారాలను మీ తీరికవేళలలో అందించవచ్చును. దీనికై మీకు తగిన మార్గదర్శకాన్ని, సహాయ సహకారాల అందించగలవారము. ఇది ఒక అద్భుత భగవత్ ప్రసాదిత అవకాశము. దీనిని జారవిడచుకోకండి. - మీ మాధ్యమంగా అఖండ గురుసత్తా మీ చేత ఈ పనులను చేయిస్తుంది. శ్రమ అఖండ గురుసత్తాది - కీర్తి ప్రతిష్టలు మీవి.

మీ పూర్తి చిరునామా, విద్యార్హతలు, అనుభవం, వయస్సు తెలుపుచూ మాకు తెలియజేయ ప్రార్థన.


**మా చిరునామా:**

ప్రధాన సంచాలకులు, గాయత్రీ చేతనా కేంద్రము
హెచ్.పి.రోడ్, మూసాపేట, హైదరాబాద్ - 500018.
ఫోన్: 040-23700722 / 9949111175


## అంగులీమాలుడు

*ఆలోచనలు ఆచరణ మారితే విశ్వం మారుతుంది. భగవాన్ బుద్ధుడు ఒక పర్యాయం లుంబినీ వనం నుండి వెలుపలికి వచ్చాడు. దారిలో ఆయనకు అంగులీమాళుడనెడి బందిపోటు ఎదురయ్యాడు! అంగులీమాళుడు అనేకమంది నిర్దోషుల చేతిబోటన వ్రేళ్ళను ఖండించి తన గుచ్ఛిగ్రుచ్చి తన మెడలో హారంగా వేసికొనుట అతని వృత్తి! నేడు తనకు ఎదురుగా వచ్చి నిలబడిన సాధువును చూడగనే తన వ్రతము గుర్తుకు వచ్చింది. "నేడు నీవు నాకు మొదటి వేట ..... బలి కానున్నావు" అంటూ అంగులీమాళుడు బుద్ధునితో అంటూ, ఒరనుండి తన పదునైన చుర కత్తిని వెలికి తీశాడు. తధాగతాడు (బుద్ధుడు) చిరువవ్వుతూ "వత్సా! నీ మనోరధము పూర్తి అవుతుంది! నేను నీ నుండి పారిపోయెడి వాడనుకాను. రెండు క్షణాలు నా పలుకులు శ్రద్ధగా విను - అన్నాడు.*

*జవాబుగా అంగులీమాళుడు, "చెప్పు! ఏమి చెప్పదల్చుకున్నావో?" తధాగతుడు మాట్లాడుతూ "ఎదురుగానున్న చెట్టుకొమ్మ నొకదానిని ఖండించి నేలపై పెట్టు" అన్నాడు. బందిపోటు అదేవిధంగా చేశాడు! తిరిగి తధాగతుడు మాట్లాడుతూ "ఈ కొమ్మను తిరిగి ఆ చెట్టులో దాని యధా స్థానంలో జోడించు అన్నాడు- "ఇది ఎట్లు సంభవం?" నరుకుట సులభం - తిరిగి అతికించుట కుదరదు" అన్నాడు బందిపోటు. బుద్ధుడు గంభీర ముద్రదాల్చి "వత్సా! ఈ విశ్వంలో కొట్టుట, నరుకుట, త్రుంచుట, త్రెంపుట, ఉపద్రవాన్ని వినాశనాలు కల్గించుట చాలా సులభం. వీనిని ఏ తుచ్ఛుడైన చెయ్యగలడు. వీనిలో ఏమి విశిష్టతలను ఆలోచించావు. ఏవి నీకు ఇష్టము? నిర్మించుట గొప్ప విషయం కాని వినాశనం కాదు. నీవు వినాశకరం వంటి తుచ్ఛమైన పనులు వీడి నిర్మాణాత్మకమైన పనుల ఏల చేపట్టజాలకున్నావు?" అన్నాడు. తధాగాతుని పై మాటలు, బందిపోటు కర్కశ హృదయంలో వాడి బాణాల్లా బలంగా నాటుకున్నాయి! చేతిలోని పదునైన చుర కత్తి ప్రయత్నంగా జారిక్రింద పడింది. బాధా తప్తహృదయంతో అతడు తధాగతుని ఇలా అడిగాడు. "ఇంత కాలము ఘోర పాపాలు చేసిన నేను తిరిగి ధర్మాత్ముడును కాగలనా? జవాబుగా "వత్సా! మనిషి తన ఆలోచనలను ఆచరణను మార్చుకొన్నచో మరుక్షణం నుండి పుణ్యమార్గంలో పయనించగలడు! ధర్మమార్గం ఎవ్వరికి అవరోధం సృష్టించదు. నీవు నీ దృష్టికోణాన్ని మార్చుకున్నచో విశ్వమంతా మారుతుంది!" అన్నాడు. ఆలోచనలు మారినచో మనుష్యుడు మారగలడు! దీనితో అంగులీమాలుడు దుష్ట మార్గాన్ని వీడి పరివ్రాజకునిగా (ధర్మ ప్రబోధకునిగా) మారాడు! ఈ విధంగా అంగులీమాలుడు బుద్ధునికి ఒక అనుంగు శిష్యునిగా మారిపోయాడు.*

*- హిందీ మూలం: అఖండజ్యోతి*

*తెనుగు సేత: ఎ. శారద*

**ప్రాణం లేని కాగితాలు (డబ్బు) కోసం ప్రాణమున్న మనుషుల్ని చిన్నబుచ్చకు**

వార్తలు

# రాష్ట్రంలో జరిగిన వివిధ కార్యక్రమాలు

## పొన్నూరులో

అఖిల విశ్వగాయత్రీ పరివార్ భాగంగా గాయత్రీ పరివార్, పొన్నూరు, గుంటూరు జిల్లాశాఖ ఫిబ్రవరి 6,7 తేదిలలో 15వ వార్షిక 24 కుండముల గాయత్రీ యజ్ఞాన్ని జయప్రదంగా నిర్వహించారు. వేదికగా పొన్నూరులోని భావనా ఋషి దేవాలయ ప్రాంగణాన్ని ఎన్నుకొన్నారు.

విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ, వాతావరణ ప్రదూషణ, వాక్ప్రదూషణ, సమాజంలోని అశాంతి, అవినీతి, అక్రమాల నివారణార్థమై ప్రతి ఏటా నిర్వహించుచున్నారు. ఈ యజ్ఞ నిర్వహణ గత 15 సంవత్సరాల నుండి నిర్విఘ్నంగా నిర్వహించుటచేత పొన్నూరు పట్టణ ప్రజలలో క్రమక్రమంగా గాయత్రీ మంత్రజపం పట్ల విశ్వాసం పెంపొందుట జరుగుచున్నది. దీనితో అంశదానం, సమయదానం అందించుటకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చుట ముదావహం. ఒక దాత స్ఫూర్తిని పొంది తొమ్మిది సెంట్లస్థలాన్ని గాయత్రీ జ్ఞానమందిర నిర్మాణానికి దానమిచ్చుటకై ముందుకు వచ్చారు. ఒకప్పుడు లోటుబడ్జెట్తో నడిచెడి కార్యక్రమాలు నేడు మిగులు బడ్జెటులోనికి ప్రవేశించుట మిక్కిలి ఆనందదాయకం. 2017వ సంవత్సరము ఫిబ్రవరి నాటికి గాయత్రీ జ్ఞానమందిరం ట్రస్టు రిజిస్టరై తమ స్వంత స్థలములో కార్యక్రమాలను ప్రారంభించ గలదని ఆశిస్తూ సూక్ష్మసంరక్షణలో లభించుచున్న పరమపూజ్య గురుదేవులు, పరమ వందనీయ మాతాజీల శక్తి వీరికి పుష్కలంగా లభించుగాక. పొన్నూరుశాఖకు మూలస్తంభాలుగా నిలిచి యుగనిర్మాణ సందేశాలను వ్యాప్తిగావించుచున్న శ్రీనివాసరావు గారు (బిళ్ళలకొట్టు), శ్రీ.డి.వెంకటేశ్వరరావు గార్లకు మరియు తదితర గాయత్రీపరివార్ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంపదలతో వర్ధిల్లుతూ మరింత ప్రగతి మార్గంలో పయనించాలని యుగశక్తి గాయత్రి కోరుకొనుచున్నది. వీరి కృషిని మనసారా అభినందించుచున్నది.

యజ్ఞంలో రూ.5,000/- ల సాహిత్యం విక్రయించబడింది. దాదాపు 5 వేల నుండి 6 వేలమంది కార్యక్రమానికి హాజరైనారు.

శ్రీ డి.వి.ఆర్.మూర్తి, బాపయ్యల సారథ్యంలో చీరాల ప్రముఖ గాయత్రీ పరివార్ సభ్యుల యజ్ఞాన్ని నిర్వహించారు. శ్రీమతి అనసూయమ్మ తదితరులు ప్రేరణాగీతాలను ఆలపించారు. వసంతపంచమి సందర్భంగా శ్రీమతి వనజ శ్రీ రాము దంపతుల వివాహదిన సంస్కారం కూడా నిర్వహింపబడింది. యజ్ఞప్రసాదవితరణతో కార్యక్రమం ముగిసింది.

## హైదరాబాదులో

వసంతపంచమి 12, ఫిబ్రవరి 2016 శుక్రవారం గాయత్రీ చేతనా కేంద్రము, మూసాపేట, హైదరాబాద్ క్షేత్రములో సప్తకుండీ గాయత్రీ యజ్ఞము, అత్యంత ఆనందోత్సాహముల మధ్య నిర్వహింపబడింది. యజ్ఞముతో పాటు 11 అక్షరాభ్యాస సంస్కారములు కూడా నిర్వహింప బడ్డాయి. సంస్కారాన్ని నిర్వహిస్తూ పిల్లలకు విద్యపట్ల అభిరుచి, ఏకాగ్రత శ్రమశీలతలు పెంపొందేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించవలసిన బాధ్యత ఉన్నదని, ఈ సంస్కారము వెనుక దాగి ఉన్న ప్రధానలక్ష్యము ఇదియేనని వారికి తెలియజేయుటమైనది.

తదుపరి యజ్ఞోపవీత సంస్కారము కూడా నిర్వహింపబడింది.

యజ్ఞములో పాల్గొన్నవారిని ఉద్దేశించి దక్షిణభారత గాయత్రీ పరివార్ సంచాలకులైన శ్రీ అశ్విని సుబ్బారావుగారు వసంత పంచమి సందేశాన్ని అందించారు. పరమపూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట, పండిత శ్రీరామ శర్మ ఆచార్యవర్యుల ఆధ్యాత్మిక జన్మదిన ప్రాశస్త్యాన్ని పరివార్ సభ్యులకు వివరించుట జరిగింది. దీనితోపాటు 2018లో జరుగనున్న అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞ విశిష్టతను, ప్రత్యేకతను పరివార్ సభ్యుల కర్తవ్యాన్ని కూడా తెలియజేయుట జరిగింది.

కార్యక్రమములో 120 మంది పాల్గొన్నారు. నాలుగు వేల రూపాయల సాహిత్యము విక్రయించుట జరిగింది. ఒక కార్యకర్త రూ.5,600/-ల విలువగల యుగశక్తి గాయత్రి మాస పత్రికలను గ్రంథాలయాలకు పంపించమని కోరుచూ నగదును అందించారు. వారికి, వారి కుటుంబానికి అఖండగురుసత్తా సంపూర్ణ ఆశీస్సులు లభించాలని గురుసత్తాను ప్రార్థించుచున్నాము.

సాయంత్రం 6 గం॥ల నుండి 108 దీపాలతో దీపయజ్ఞాన్ని డివైన్ ఇండియా యూత్ అసోసియేషన్ కార్యకర్తలు 50 మంది చేతనా కేంద్రములో నిర్వహించారు. ఇంతటితో ఆరోజు కార్యక్రమాలు ముగిశాయి.

**విషయవాసనలకు మనస్సు దూరమైనప్పుడు మాత్రమే ఏకాగ్రత కుదురుతుంది**